RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com

# భారత శక్తి

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

VOICE OF INDIAN

సంపుటి: 20 సంచిక:39 హైదరాబాద్, బుధవారం, 23 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00

## నేటి భారతం..

కాకతీయుల కంచు గంట మ్రోగిన నాడు..
కరకు రాజులకు తత్తరాలు పుట్టే..
వీర రుద్రమదేవి విక్రమించిన నాడు..
తెలుగు జండాలు నర్తించే మింట..
కాపయ్య నాయకుడు రేపు సూపిన నాడు..
పర రాజులకు గుండె పట్టుకొనియే..
చాళుక్య పశ్చిమాశా పాలనంబున..
కళ్యాణ ఘంటలు గణ గణ మనే..

– ఆచార్య దాశరథి కృష్ణమాచార్య..

# అవినీతి మురికిలో కూరుకుపోయిన "గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్"

## (గ్రేటర్ అని చెప్పుకోవడం తప్ప.. అంత గొప్ప ఏమీ లేదన్నది నిర్వివాదాంశం..)

- టౌన్ ప్లానింగ్ విభాగాలలో పెచ్చుమీరిపోతున్న లెక్కలేనితనం..
- బహిరంగ మార్కెట్ లో నిస్సిగ్గుగా పర్మిషన్లు అమ్ముకుంటున్న దౌర్భాగ్యం..
- లంచాలు తీసుకుంటూ పట్టుబడినా పద్ధతి మార్చుకోని అధికార గణం..
- మహా అయితే సస్పెండ్ అవుతాం.. తిరిగి విధుల్లో చేరతాం అన్న అహంభావం..
- అవసరమైతే కోర్టుకు వెళతాం.. శిక్షనుంచి తప్పించుకుంటాం..
- చట్టాలు, విధి విధానాలు మాకు అవసరం లేదు..
- అక్రమంగా ఆర్జిస్తాం.. లెక్కలేని సంపదను కూడగట్టుకుంటాం..
- ప్రజలేమైతే మాకేంటి..? మాకు ఆమ్యామ్యాలే ముఖ్యం..
- జీ.హెచ్.ఎం.సి. అవినీతిపై ఏసీబీ దృష్టి పెట్టిందా..?
- ప్రక్షాళన మొదలవుతుందా..? అన్నది అనుమానాస్పదమే..
- లంచం తీసుకుంటూ పట్టుబడితే సస్పెండ్ చేయడం కాదు.. ఏకంగా విధుల నుండి తొలగించాలని

డిమాండ్ చేస్తున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "




గ్రేటర్ హైదరాబాద్ వాసులకు అత్యున్నతమైన, అత్యవసరమైన సేవలను అందించడానికి అకుంఠిత దీక్షతో పనిచేయాల్సిన జీ.హెచ్.ఎం.సి. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిపోయింది.. లంచాల మత్తులో జోగుతూ, కోట్లు వెనుకేసుకుంటున్న జీ.హెచ్.ఎం.సి. అధికారులు మాయని మచ్చగా మిగిలిపోతున్నారు.. రోజు రోజుకూ అవినీతి పెచ్చుమీరిపోతోంది.. ఈ క్రమంలో ఈ అవినీతికి అడ్డుకట్ట వేయాలనే దృక్పథంతో అవినీతి నిరోధక శాఖ ముందడుగు వేయనున్నట్లు తెలుస్తోంది.. ఇదే గనుక వాస్తవరూపం దాలిస్తే హైదరాబాద్ మహానగరంలో జీవనం సాగిస్తున్న ప్రజలకు కొంతమేర ఊరట లభించే అవకాశం ఖచ్చితంగా ఉంటుంది..

మిగతా 12లో

## విచారణకు గడువు కోరిన రానా

హైదరాబాద్: బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీనటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ను కోరారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రానాతోపాటు సినీనటులు ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులకు నోటీసులు జారీ చేసింది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ముందస్తు కార్యక్రమాల కారణంగా తనకు కొంత గడువు కావాలని ఆయన ఈడీని కోరారు. రానా మళ్లీ విచారణకు హాజరయ్యే తేదీపై స్పష్టత రావాల్సి ఉంది.

## కాంగ్రెస్‌కు షాక్.. రూ.199 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపునకు ట్రిబ్యునల్ నిరాకరణ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి ఆదాయం పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ లో చుక్కెదురైంది. 2018–19 ఆర్థిక సంవత్సరానికి రూ.199.15 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన అప్పీల్‌ను ఐటీఏటీ తోసిపుచ్చింది. ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను మినహాయింపు క్లెయిమ్ కోసం పార్టీ ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసిందని, కీలకమైన లీగల్ షరతులను పాటించడంలో విఫలమైందని ఐటీఏటీ పేర్కొంది. చట్ట ప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది.

మిగతా 12లో




## పట్టణీకరణతో ముంపు ముప్పు

### ప్రమాదం బారిన దేశంలోని మూడొంతుల జనాభా
### హైదరాబాద్, బెంగళూరులపైనా తీవ్ర ప్రభావం
### ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడి

హైదరాబాద్: జులై 22:పపంచవ్యాప్తంగా అనూహ్యంగా పెరిగిపోతున్న పట్టణీకరణ దేశానికి అనేక అనర్థాలు తెచ్చిపెట్టబోతోందని ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'గ్లోబల్ ఫెసిలిటీ ఫర్ డిజాస్టర్ రిడక్షన్ అండ్ రికవరీ' సంస్థ హెచ్చరించింది. దీని ప్రభావం మన దేశంపైనా తీవ్రంగా ఉ




## 51 లక్షల ఓటర్ల పేర్లు తొలగింపు




పాట్నా: జులై 22బిహార్ ఎన్నికల జాబితా నుంచి 51 లక్షల పేర్లు తొలగించినట్టు ఎన్నికల కమిషన్ ) మంగళవారంనాడు ప్రకటించింది. ఓటర్లు మరణించడం, వలస వెళ్లడం ఇందుకు కారణాలుగా తెలిపింది. ముసాయిదా ఎన్నికల జాబితాలో అర్హులైన ఓటర్లను చేరుస్తామని హామీ ఇచ్చింది. ఆగస్టు 1న జాబితాను పబ్లిష్ చేస్తామని ఒక ప్రకటనలో తెలిపింది.

'బిహార్ ఎస్ఐఆర్‌లో ఇంతవరకూ వెల్లడైన నిజాలు' అనే పేరుతో ఎన్నికల కమిషన్ ఒక నోట్ విడుదల చేసింది. ఇంతవరకూ నిర్వహించిన బిహార్ స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో 18 లక్షల మంది ఓటర్లు చనిపోయినట్టు తమ దృష్టికి రాగా, 26 లక్షల మంది వివిధ నియోజకవర్గాలకు షిఫ్ట్ అయ్యారని, రెండు చోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు 7 లక్షల మంది ఉన్నారని వివరించింది.

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజ్యాంగ బాధ్యతగా ఎస్ఐఆర్‌ను నిర్వహిస్తున్నామని ఈసీ తెలింది. ఎస్ఐఆర్‌పై ఈసీ తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం కోర్టు పరిశీలనలో ఉండగా, తాము చేపట్టిన ప్రక్రియ చట్టబద్ధమని, రాజ్యాంగంలోని 324వ నిబంధనకు లోబడి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎన్నికల కమిషన్ చెబుతోంది.

## ఉపరాష్ట్రపతి పదవి.. రేసులో నీతీశ్, థరూర్..!

న్యూఢిల్లీ: జులై 22 పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఆయన వైదొలగడంతో ఇప్పుడు తదుపరి ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈక్రమంలోనే తెర పైకి పలువురి పేర్లు వచ్చాయి. అందులో బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ పేరు కూడా ఉండటం గమనార్హం.

బిహార్ ఎన్నికల వేళ..

మరికొన్ని నెలల్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రానికి కొన్నేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న నీతీశ్ కుమార్ (%చీఱ్‌అంష్ట్ర ఖబఝితీ%) ఇకనైనా ఆ కుర్చీని వీడి కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని ఎన్డీయే కూటమిలో పలువురు భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జేడీయూ కూడా ఎన్డీయే కూటమితో కలిసే బరిలోకి దిగనుంది. దీంతో నీతీశ్‌ను తప్పించి మరో నాయకుడికి రాష్ట్ర పగ్గాలు అప్పగించాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే జగదీప్ ధన్‌ఖడ్ స్థానంలో బిహార్ ముఖ్యమంత్రికి ఉప రాష్ట్రపతి పదవి కల్పించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే జరిగితే.. బిహార్‌లో ముఖ్యమంత్రి పదవి భాజపాకు దక్కనున్నట్లు సమాచారం. జేడీయూకు ఉప ముఖ్యమంత్రి పదవిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. నీతీశ్ కుమార్ కుమారుడు నిషాంత్ డిప్యూటీ సీఎం అయ్యే అవకాశాలున్నాయి.

శశిథరూర్‌ను తీసుకొస్తారా..?

కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్‌కు క్రమంగా దూరమవుతున్నారు సీనియర్ ఎంపీ శశిథరూర్ (%వాష్ట్రుంష్ట్రఱ ఞష్ట్రుతీశీశీతీ%). త్వరలోనే ఆయన హస్తానికి గుడ్‌బై చెప్పి భాజపాలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం నియమించిన ఎంపీల కమిటీలో ఒకదానికి థరూర్ నేతృత్వం వహించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే తాజా రేసులో థరూర్ పేరు తెర పైకి వచ్చింది. ఆయనకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

లెఫ్టినెంట్ గవర్నర్లకూ ఛాన్స్..

నీతీశ్‌తో పాటు మరో ఇద్దరి పేర్లు కూడా ఉప రాష్ట్రపతి పదవి రేసులో వినిపిస్తోంది. దిల్లీ, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లలో ఒకరికి అవకాశం ఇవ్వనున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది.దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా గత మూడేళ్లుగా దిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ హయాంలో ఉన్న సమయంలో.. నియామకాల నుంచి వివాదాల

మిగతా 12లో

## హైదరాబాద్‌లో బోనాల పండుగ పూట విషాదం

హైదరాబాద్:జులై 22 వనస్థలిపురంలో బోనాల పండుగ పూట విషాదం నెలకొంది.. ఆషాఢ మాస చివరి ఆదివారం బోనాల పండుగకు తెచ్చుకున్న మాంసం తిని కుటుంబ సభ్యులు ఆస్పత్రి పాలయ్యారు. వనస్థలిపురం ఆర్టీసీ కాలనీలో ఎనిమిది మంది ఫుడ్ పాయిజన్‌కి గురయ్యారు. బోనాల పండుగ సమయంలో తెచ్చుకున్న మాంసం చికెన్, బోటిని ఫ్రిజ్‌లో పెట్టుకొని తిన్నారు కుటుంబ సభ్యులు.

మాంసం తిన్న తర్వాత వాంతులు, విరోచనాలతో ఆస్పత్రుల పాలయ్యారు కుటుంబ సభ్యులు. వెంటనే వీరిని చింతల కుంట హిమాలయ ఆస్పత్రికి తరలించారు. వీరిలో రజిత (38), జశ్విత (15), గౌరమ్మ (65), లహరి (17), సంతోష్ కుమార్ (39), రాధిక (38), బేబీ కృతంగా (7) ఉన్నారు. ఎనిమిది మందిలో ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడు. మిగతా ఏడుగురికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

భారత శక్తి

# అమెరికాకు గర్వభంగం

మూడేళ్ల క్రితం ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభించిన రష్యా.. ఆ దేశంతో కయ్యం పెంచుకుంటూ పోతూందే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఈ సందర్భంలో ప్రపంచ దేశాల మధ్య అన్ని యుద్ధాలను తానే ఆపాననే భ్రమలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్నీ ఆపుతానని బీరాలు పలికారు. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) సదస్సు సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఫోన్‌లైన్‌లో కోరారు.కానీ, రష్యా అధ్యక్షుడు ఎక్కడా ట్రంప్ మాట పట్టించుకున్నట్టు కనిపించలేదు. దీంతో చిరెత్తుకొచ్చిన ట్రంప్ రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరికలకు దిగారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కూడా పేర్కొన్నారు. ఈ హెచ్చరికలు పరోక్షంగా భారత్‌ను కూడా తాకాయి.ఇక్కడ విచిత్రమేమిటంటే.. ఎలాంటి అంతర్జాతీయ అధికారిక అర్హతలు లేని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై సుంకాలు విధిస్తామని బెదిరింపులకు పాల్పడటం చర్చనీయాంశమైంది. నాటో హెచ్చరికలపై భారత్ కూడా దీటుగానే స్పందించింది. భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజాప్రయోజన కోణంలోనే ఉంటాయని, సుస్థిరమైన ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని తాజాగా భారత విదేశాంగ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.మార్కెట్‌లో తక్కువ ధరకు చమురు లభించే దేశంలో కొనుగోలు చేయడం సర్వసాధారణమని, యుద్ధంతో వాణిజ్య అంశాన్ని ముడిపెట్టడం తగదని సూచించారు. వాణిజ్య సమస్యలను పరిష్కరించే అధికారం కేవలం వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో)కు మాత్రమే ఉందని, ఉత్తర అట్లాంటిక్ ఖండంలోని కొన్ని దేశాల సైనిక కూటమి నాటోకు వాణిజ్య ఒప్పందాల్లో ఎలాంటి ప్రమేయం, హక్కులు ఉండవని తేల్చి చెప్పారు.వేల సంవత్సరాల చరిత్రలో ఏ దేశం మీదా దండయాత్రకు దిగని దేశంగా భారత్‌కు గుర్తింపు వుంది. భారత్ ఎప్పుడూ శాంతిపూర్వక వాతావరణంలోనే సమస్యలను పరిష్కరించుకునేందుకు ఆసక్తి చూపుతుంది. అది వాస్తవం. భారత ప్రధాని మోదీ గతేడాది ఆగస్టులో నాటి అమెరికా అధ్యక్షుడు బైడన్‌తో ఫోన్‌లో సంభాషిస్తూ రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతినెలకొనేలా చొరవ తీసుకోవాలని కోరారు.ఉక్రెయిన్ రష్యా యుద్ధం విషయంలో నాటో వంటి సైనిక కూటమి నుంచి శాంతి సూచనలు వినాల్సిన అవసరం లేదని భారత విదేశాంగశాఖ పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. పునః వినియోగ ఇంధన వనరులతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి ఆత్మనిర్భర్ దిశగా వెళ్తున్న భారత్, రష్యా, అమెరికా మొదలు పశ్చిమాసియా, ఆఫ్రికా దాకా వేర్వేరు ఖండాల్లోని దేశాల నుంచి ముడిచమురు, సహజ వాయువులను దిగుమతి చేసుకుంటోంది.భారత ఇంధన భద్రత విషయంలో వేలుపెట్టే అధికారం ఏ దేశానికీ లేదు. అలాంటప్పుడు నాటోకు ఆ అధికారం ఎక్కడిదని పలుదేశాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవేళ భారత్ నాటో హెచ్చరికలను సీరియస్‌గా తీసుకుంటే, నాటో సభ్య దేశాలతో, ముఖ్యంగా అమెరికా దౌత్య బంధానికి స్వల్ప బీటలు పడే అవకాశముంది.చైనా, భారత్ సారథ్యంలో పటిష్టమవుతున్న 'బ్రిక్స్' కూటమి ఇప్పుడు అంతర్జాతీయ మారకమైన డాలర్ ఆధిపత్యానికి గండికొట్టి ప్రత్యామ్నాయ కరెన్సీని ముందుకు తీసుకొస్తుందనే భయం అమెరికాను వెంటాడుతున్నది. అందుకే అమెరికా కనుసన్నల్లో ఉండే నాటో లాంటి సైనిక కూటమితో పరోక్ష హెచ్చరికలు చేస్తోందని సంకేతాలున్నాయి.యుద్ధానికి వాణిజ్యంతో ముడిపెట్టడం సరికాదని, అంతర్జాతీయ వాణిజ్య విభేదాలను పరిష్కరించేందుకు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్(డబ్ల్యూటీవో) ఉండనే ఉంది. మరి డబ్ల్యూటీవో విధుల్లోకి నాటో ఎందుకు తలదూర్చుతోందన్న విమర్శలు అన్ని వైపుల నుంచి మొదలయ్యాయి. అమెరికా స్వప్రయోజనాలు కాపాడే డమ్మీ వాణిజ్య విభాగం స్థాయికి నాటో పడిపోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.క్స్ దేశాలపై అదనపు సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా తీవ్రంగా స్పందించారు. ప్రపంచానికి ఒక చక్రవర్తి అవసరం లేదని, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆయన స్పష్టం చేశారు. రియో డి జెనీరోలో సోమవారం ముగిసిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు అనంతరం లూలా మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కొత్త పద్ధతిలో తీర్చిదిద్దేందుకు బ్రిక్స్ దేశాలు ప్రయత్నిస్తున్నాయని, అందుకే కొందరికి ఇది ఇబ్బందికరంగా మారిందని ఆయన అన్నారు.అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు పూర్తిగా డాలర్‌పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు కనుగొనాల్సిన అవసరం ఉందని లూలా నొక్కిచెప్పారు. ఇది క్రమంగా జరగాల్సిన ప్రక్రియ అని, ఇందుకోసం సభ్య దేశాల సెంట్రల్ బ్యాంకులు కలిసి పనిచేయాలని సూచించారు. డాలర్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తే బ్రిక్స్ దేశాలపై 100% టారిఫ్‌లు తప్పవని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. తాజాగా ఆయన 14 దేశాలపై అధిక సుంకాలను విధించి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు.అయితే, బ్రిక్స్ దేశాలపై వెంటనే సుంకాలు విధించే ఆలోచన లేదని, కానీ అమెరికా వ్యతిరేక చర్యలకు పాల్పడితే మాత్రం కఠినంగా వ్యవహరిస్తామని యూఎస్ వర్గాలు తెలిపినట్లు రాయిటర్స్ పేర్కొంది. మరోవైపు, ట్రంప్ హెచ్చరికలపై ఇతర బ్రిక్స్ దేశాలైన చైనా, రష్యా, దక్షిణాఫ్రికా ఆచితూచి స్పందించాయి. తాము ఏ దేశానికి వ్యతిరేకం కాదని, బలవంతపు చర్యల కోసం సుంకాలను ఆయుధంగా వాడొద్దని చైనా హితవు పలికింది. ఈ విషయంపై భారత్ ఇంకా అధికారికంగా స్పందించలేదు.ఉక్రెయిన్‌కు అమెరికా అన్ని విధాలా అండగా నిలుస్తూ రష్యాకు తీవ్ర హెచ్చరికలు చేసింది. 50 రోజుల్లోగా యుద్ధాన్ని ముగించాలని హెచ్చరించింది. లేకుంటే తీవ్రస్థాయిలో సుంకాలు విధిస్తామని తేల్చిచెప్పింది.

# అన్యమతస్తుల గుర్తించేందుకు ఇంటింటి సర్వే

తిరుమల, జూలై 22,

తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను గుర్తించడానికి ఇంటింటి తనిఖీలు నిర్వహించాలని టీటీడీ భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ , హిందూ రిలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ చట్టం , టీటీడీ చట్టం ప్రకారం, టీటీడీలో హిందువులు మాత్రమే పనిచేయాలి. ఈ చట్టం దశాబ్దాలుగా ఉన్నప్పటికీ, కొంతమంది అన్య మతస్తులు టీటీడీలో ఉద్యోగాల్లో చేరారు. ఈ నేపథ్యంలో 2018లో టీటీడీ నిర్వహించిన విజిలెన్స్ విచారణలో దాదాపు 44 మంది అన్య మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నారని తేలింది. టీటీడీ యాజమాన్యం 44 మంది హిందూయేతరులకు నోటీసులు జారీ చేయడంతో, వారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయం ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉంది.అయితే టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ నూతన పాలకమండలి ఏర్పాటైంది. టీటీడీ కొత్త బోర్డు.. టీటీడీలోని హిందూయేతర ఉద్యోగులను గుర్తించి తొలగించాలని గత సంవత్సరం ఒక తీర్మానం చేసింది. అనంతరం విజిలెన్స్ విచారణ నిర్వహించగా, 29 మంది హిందూయేతరులు ఇంకా టీటీడీ పేరోల్స్‌లో ఉన్నారని, వారిలో 15 మంది గత ఆరు సంవత్సరాలలో పదవీ విరమణ చేశారని తేలింది. ఈ నేపథ్యంలో హిందూయేతర ఉద్యోగులకు టీటీడీ స్వచ్ఛంద పదవీ విరమణ ప్యాకేజీని అందించింది, అయితే వారు ఆ ఆఫర్‌ను అంగీకరించలేదు. తాము చట్టపరంగా కేసును కొనసాగిస్తామని యాజమాన్యానికి తెలియజేశారు.ఇటీవల, ఒక సహాయ కార్యనిర్వాహక అధికారి స్థాయి ఆఫీసర్ వేరే మత విశ్వాసాన్ని అనుసరిస్తున్నట్లు తేలడంతో టీటీడీ అతన్ని సస్పెండ్ చేసింది. ఆ తర్వాత మరొక కార్యనిర్వాహక ఇంజనీర్ స్థాయి అధికారి కూడా వేరే మతాన్ని అనుసరిస్తున్నట్లు గుర్తించడంతో అతన్ని కూడా సస్పెండ్ చేశారు.మరోవైపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇటీవల తిరుమల సందర్శించారు. ఈ సందర్భంగా టీటీడీలో 1,000 మంది అన్యమతస్తులు పనిచేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని టీటీడీ యాజమాన్యాన్ని కోరారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. టీటీడీలో పనిచేస్తున్న హిందూయేతరులందరినీ గుర్తించడానికి విచారణ జరుగుతోందని చెప్పారు. మరోవైపు విజిలెన్స్ విచారణలో భాగంగా ఇంటింటి తనిఖీలు నిర్వహించే ఆలోచనను టీటీడీ చేస్తోందని.. టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు జి భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు."హిందూ పేర్లు కలిగిన చాలా మంది ఉద్యోగులు ఇతర మతాలలోకి మారారని మా దృష్టికి వచ్చింది, ఇది టీటీడీ చట్టానికి , ఎండోమెంట్స్ చట్టానికి కూడా విరుద్ధం. వారి ఇళ్లను సందర్శించకుండా చేసే విజిలెన్స్ విచారణ అసంపూర్తిగా ఉంటుంది. అలాంటి వ్యక్తులు ఇతర విశ్వాసాలను ఆచరిస్తూ టీటీడీ నుంచి జీతాలు ఇతర ప్రయోజనాలను పొందడం దురదృష్టకరం" అని భానుప్రకాష్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరోవైపు జూలై 22న టీటీడీ పాలకమండలి సమావేశం జరగనుంది. ప్రతిపాదిత ఇంటింటి సర్వేపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఇంటర్ సిటీకి అదనపు బోగీలు

విజయవాడ జూలై 22,

రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ప్రయాణికుల సౌకర్యం, డిమాండ్ నేపథ్యంలో విజయవాడ - లింగంపల్లి- విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు బోగీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ రైళ్లకు శాశ్వత ప్రాతిపదికన అదనపు బోగీలు అమర్చనున్నట్లు విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయంలో ఓ ప్రకటనలో తెలిపింది. విజయవాడ లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక 3ంఅ ఎకానమీ కోచ్.. అలాగే లింగంపల్లి విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు మరో 3ంఅ ఎకానమీ కోచ్ ఏర్పాటు చేయనున్నారు. జూలై 26, 27 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది.రైలు ప్రయాణికులకు శుభవార్త. విజయవాడ - లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు బోగీలు ఏర్పాటు చేయనున్నారు ఈ విషయాన్ని విజయవాడ రైల్వే డివిజన్ కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికుల సౌకర్యం కోసం, అలాగే ప్రయాణికుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను అనుసరించి రైలు నంబర్ 12795/96 విజయవాడ - లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వతంగా అదనపు కోచ్‌లు పెంచినట్లు విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయం వెల్లడించింది. అదనపు బోగీలు ఏర్పాటు ద్వారా మరిన్ని సీట్లు, సౌకర్యవంతమైన, సుఖవంతమైన ప్రయాణానికి వీలు కలుగుతుందని తెలిపింది.12795 నంబర్ విజయవాడ - లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక 3ంఅ ఎకానమి కోచ్ అమర్చనున్నారు.12796 నంబర్ లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక 3ఏసీ ఎకానమీ




కోచ్ అమర్చనున్నారు. జూలై 26, జూలై 27వ తేదీల నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయం వెల్లడించింది. మరోవైపు విజయవాడ - లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ జంక్షన్ రైల్వేస్టేషన్ నుంచి తెలంగాణలోని లింగంపల్లి మధ్య ప్రతిరోజూ అందుబాటులో ఉంటాయి. 2018లో వీటిని ప్రవేశపెట్టారు. ఏపీ రాజధాని ప్రాంతం.. హైదరాబాద్ మధ్య ప్రయాణించే ప్రభుత్వ ఉద్యోగులకు ఈ రైళ్లు సౌకర్యంగా ఉంటాయి.విజయవాడ - లింగంపల్లి- విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 336 కిలోమీటర్ల దూరాన్ని సుమారు 5 గంటల 55 నిమిషాలలో చేరుకుంటాయి. లింగంపల్లి నుంచి ప్రతిరోజూ ఉదయం 4 గంటల 40 నిమిషాలకు లింగంపల్లి -విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (12796) రెలు బయల్దేరుతుంది. ఉదయం 10 గంటల 35 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది. థర్డ్ ఎకానమీ (3ఇ), చైర్ కార్ (అఅ), సెకండ్ సీటర్ (2ూ) కోచ్‌లు అందుబాటులో ఉన్నాయి. బేగంపేట్ , సికింద్రాబాద్ జంక్షన్, నల్గొండ, గుంటూరు జంక్షన్, మంగళగిరిలో ఈ రైలుకు స్టాపింగ్ ఉంది.

# వ్యవసాయానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

విజయవాడ జూలై 22,

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం దేశంలోనే ఒక చరిత్రాత్మక అడుగు ముందుకు వేస్తోంది. విత్తనాలు, ఎరువుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు.. పంట అమ్ముకోవడానికి పడే తిప్పలకు స్వస్తి పలికేలా ప్రభుత్వం కొత్త విధానం తీసుకొస్తోంది. విత్తనం నాటిన దగ్గర నుంచి.. పంట అమ్మే వరకూ ప్రతి సేవ ఇకపై రైతన్న సెల్‌ఫోన్‌లోనే అందుబాటులోకి రానుంది.ఒఖంఎటూ 2.0 తో వ్యవసాయ సేవలన్నీ డిజిటలైజ్ అవ్వనున్నాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ), ఉపగ్రహ చిత్రాలు వంటి అత్యాధునిక టెక్నాలజీతో పనిచేసే ఈ వ్యవస్థ, వ్యవసాయాన్ని సులభతరం చేయడమే కాకుండా, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడనుంది.అమెరికాకు చెందిన వాసర్ ల్యాబ్ వాసార్ ల్యాబ్ ఈ సాంకేతికతను రూపొందించింది. ఓమి ఇందుకు తోడ్పాటునిస్తోంది.రాష్ట్రంలో 60,02,607 మంది రైతుల్లో 37,65,463 మంది రైతుల గుర్తింపు కార్డులు ఇప్పటికే తయారయ్యాయి. 80లక్షల హెక్టార్ల పంట సాగు దీని పరిధిలోకి రానుంది. 18వేల గ్రామాల్లో ఈసేవలు అందుబాటులోకి వస్తాయి.

ఇంతకీ ఈ కొత్త విధానం వల్ల రైతుకు ఏం లాభం? వ్యవసాయ శాఖ చెబుతున్న దాని ప్రకారం ప్రయోజనాలు ఇలా ఉన్నాయి:

వ్యక్తిగత సలహాలు: ఇకపై రైతు తన పొలానికి ఏ పురుగు ఆశించనుంది, ఏ ఎరువు ఎప్పుడు వేయాలి, నీరు ఎప్పుడు పెట్టాలి వంటి కీలక సమాచారాన్ని తన సెల్‌ఫోన్‌లోనే తెలుసుకోవచ్చు. ప్రతి రైతు పొలానికి ప్రత్యేకంగా సలహాలు అందుతాయి.

అన్నీ ఒక్కచోటే: విత్తనాల బుకింగ్, ఎరువుల సబ్సిడీ, పంటల బీమా, ఈ-క్రాప్ బుకింగ్, మార్కెట్‌లో పంట అమ్ముకోవడం వరకు అన్ని సేవలు ఈ యాప్ ద్వారానే జరుగుతాయి. దీనివల్ల సమయం, శ్రమ ఆదా అవుతాయి.

పారదర్శకత: సేవలు పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉండటం వల్ల అవినీతికి, జాప్యానికి ఆస్కారం ఉండదు. రైతులకు అందాల్సిన ప్రయోజనాలు నేరుగా, వేగంగా అందుతాయి.

నష్ట నివారణ: తుపానులు, తెగుళ్ల వంటి వాటి గురించి ముందుగానే హెచ్చరికలు అందడం వల్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చు.

ఈ మార్పుపై వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ, "ఖరీఫ్ 2025 నుంచి ఆఫ్‌లైన్ సేవలు అనేవే ఉండవు. ప్రతిదీ ఒఖంఎటూ 2.0 వేదిక ద్వారానే జరుగుతుంది. ఇది పారదర్శకతను పెంచి, రైతులకు వేగంగా సేవలు అందిస్తుంది," అని స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా ఇప్పటికే ఫలితాలు వస్తున్నాయి. ఎజీబజీతీ ల్యాబ్ సూచనలు పాటించడం వల్ల ఎరువుల వినియోగం 7.5శాతం తగ్గింది. అంతే కాదు..వేరు శనగ పంట కాలాన్ని జూన్ నుంచి జూలై 15కు మార్చడం వల్ల చీడపీడల సమస్య తగ్గి దిగుబడి పెరుగుతోంది.

ఏపీ మోడల్‌కు అంతర్జాతీయ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఈ డిజిటల్ నమూనా కేవలం రాష్ట్రానికే పరిమితం కాలేదు. దీనిపై అధ్యయనం చేసేందుకు ఇటీవల ఇథియోపియా ప్రతినిధుల బృందం రాష్ట్రాన్ని సందర్శించింది. ఇక్కడి విధానాలను చూసి అబ్బురపడిన వారు, తమ దేశంలో కూడా ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రశంసించారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా సుమారు 45 దేశాలు ఏపీ మోడల్‌పై ఆసక్తి చూపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ ప్రాజెక్టును ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ "ఛాంపియన్" అవార్డుకు నామినేట్ చేసింది.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 187.58 కోట్లు స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్‌ను సిఫార్సు చేసింది

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి

మండలంలోని మూలసాల గ్రామంలో 59 లక్షల రూపాయ ల నిధులతో పలు సీసీ రోడ్లు, డ్రైనేజీల నూతన నిర్మాణాల కు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింత



కుంట విజయరామణారావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. గత పాలకులు పేద ప్రజలందరి నడ్డి విరిచి వారు మాత్రం లాభాల్లో ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఈర్ల స్వరూప, కద్రాల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మీడిదొడ్డి వెంకటేష్,అరె సంతోష్, సంద్వేనేని రాజేందర్, కలవనా మహేందర్,ముత్యాలు నరేష్, శెంకర్, కొమురయ్య, అశోక్, భారత్, రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడమాసం గోరింటాకు, గాజుల సంబరాలు

పెద్దపల్లి

పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డు పరిదిలో కటికనపల్లి స్వరూప రవి కుమార్ ఆద్వర్యంలో ఆషాఢ మాసం గోరింటాకు, గాజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథితులుగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్



పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ సందనవేణ సునీత హాజరయ్యారు. మహిళలు గోరింటాకు వేడుకలకు ముందు గాజుల వేసుకున్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా గోరింటాకు, గాజుల పండుగ వేడుకలు జరిపినట్లు రవి కుమార్ తెలిపారు. ఉత్సాహంగా మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాదె మాధవి, మాజీ సర్పంచులు పూదరి మహేందర్, కొండి కనుకయ్యతోపాటు తమ్మడబోయిన ఓదెల యాదవ్, అమిరిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# హర్యానాలో భూకంపం..

చండీఘడ్

హర్యానాలోని ఫరీదాబాద్లో మంగళవారం ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 3.2గా నమోదైంది. జూలై 22న ఉదయం 6:08 గంటలకు 5 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు ఉత్పన్నమయ్యాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంపం కారణంగా నిద్రలోంచి పూర్తిగా మేల్కొక ముందే అక్కడి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# రేవంత్ పై మంత్రుల ఫిర్యాదు?

## పదేళ్లు నేనే సీఎం అనే కామెంట్లపై పార్టీలో తీవ్ర ప్రకంపనలు.

!హైదరాబాద్ మీనాక్షిని కలిసి ఆవేదన వెళ్లగక్కిన ఐదుగురు మంత్రులుపదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటే మేము భజన చెయ్యాలా?

10 ఏళ్ళు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర ప్రకంపనలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియాలో కోమటిరెడ్డి సోదరుడు రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఇదే వ్యవహారంపై రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా జాతీయ పార్టీల్లో వ్యక్తిగత ఎజెండాలు ఉండవు. ఎమ్మెల్యే అభ్యర్థిని నిలబెట్టాలన్నా, ముఖ్యమంత్రిని నియమించాలన్నా, తొలిగించాలన్నా అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఈ సంస్కృతి ఎప్పటి నుండో ఉంది, అలాంటిది రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మాత్రం రాబోయే పదేండ్లు తానే సీఎంను అని పదే పదే చెబుతున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారంపై అసలు కాంగ్రెస్ నేతలు రుస రుసలాడుతున్నారు. ఇలా ఏకపక్షంగా ప్రకటించుకోవడం వెనుక కారణం, ఎవరిని చూసుకొని ఆ ధైర్యం అని ఆరా తీస్తున్నారు. వివరాల్లోకి వెళితే, రేవంత్ కామెంట్లు పార్టీలో మంత్రులను ఉక్కిరి బిక్కిరి చేసింది. ముఖ్యంగా కోమటిరెడ్డి, పొంగులేటి, భట్టి లాంటి వారు వచ్చే సారి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తామే సీఎం పీఠాన్ని చేజిక్కించుకోవచ్చు అనే ఆలోచనలో ఉన్నారు. ఉన్నపళంగా రేవంత్ రెడ్డి వచ్చి నేనే 10 ఏళ్ళు సీఎం అంటూ హడావుడి చెయ్యడంతో వారికి మింగుడు పడట్లేదు. అందుకే రేవంత్ కేబినెట్ మంత్రులు దాదాపు ఐదుగురు రేవంత్ రెడ్డిపై ఫిర్యాదులు చేశారు. పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటే మేము భజన చెయ్యాలా? రాహుల్ అపాయింట్ మెంటే లేదు.. రేవంత్ మళ్ళీ సీఎం ఎలా అవుతాడు? సొంత ఇమేజ్ కోసం కాంగ్రెస్ పార్టీని బలి పెడితే ఊరుకోమని మంత్రులు స్పష్టం చేశారట.

# 26నకిలీ మొక్కజొన్న విత్తనాలతో రైతు కుదేలు

తిరుపతి జూలై 22,

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామానికి చెందిన రైతు నాయిని వెంకన్న సంతులాల్ పోడు తండా గ్రామంలో ఏడుఏకరాలు మొక్కజొన్న వేసిన 20 రోజులు తర్వాత మొక్కజొన్న చనిపోతుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

మధిర ట్రేడర్స్ షాప్ దగ్గర 14 ప్యాకెట్లు జొన్నలు ఇచ్చారు ఏడు ప్యాకెట్లు పయనీరు ప్యాకెట్లు మిగిలిన ఏడు ప్యాకెట్లు వేరే కంపెనీ ఇచ్చి పంట దిగుబడి అధికంగా వస్తుందని ,ఎకరానికి 40 క్వింటాలు పండుతాయి అని నమ్మబలికారు. , మొక్కజొన్న మొత్తం ఎర్రబాడి చచ్చిపోతుందని షాపు ఓనర్ కి దగ్గరకి వెళ్లి ఎన్నిసార్లు చెప్పినా కంపెనీ వాళ్లని పంపిస్తానని అంటున్నాడు. కానీ రావడం లేదు.. కానీ మొక్కజొన్న ఎండిపోతుంటే ఏమి చేయాలో తోచని స్థితిలో ఉన్నాము, మరలా తిరిగి వేద్దామనుకున్నా తెచ్చిన అప్పు కట్టలేదు, మరల తేలేక ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని అన్నారు.

మాకు న్యాయం చేయకపోతే మా భార్య భర్తలు ఇద్దరం ఇదే పంయుట చేన్లోమందు తాగి చనిపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నకిలీ విత్తనాల అమ్మిన షాప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఒక పేద రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

# వాహనాలకు నిప్పంటించిన తాగుబోతు

కుత్బుల్లాపూర్.... జూలై 22,

జీడిమెట్ల పియస్ పరిధిలోని మార్కండేయ నగర్ లో ఓ తాగుబోతు వీరంగం సృష్టించారు. మద్యం మత్తులో అంజన్ గౌడ్(42) అర్ధరాత్రి పార్క్ చేసిన వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. రెండు కార్లు, ఓ ఆటో, మూడు బైక్ లు దగ్ధం అయ్యాయి. బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# భూవివాదంలో మహిళా రైతుకు బెదిరింపులు

పరిగి జూలై 22,

వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 97 లో కొందరు రీయాల్టర్లు పరిగి కి చెందిన జాహెదా బేగం అనే మహిళ రైతు భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నించారు.వీళ్లు గత 60 సంవత్సరాల నుంచి కబ్జాలో ఉన్నట్లు భూమికి సంబంధించి అన్ని రిజిస్ట్రేషన్ పేపర్లు పాస్ బుక్ లు ఉన్నాయన్నారు. రీయాల్టర్లు కొన్న సర్వే నంబర్ 94 అయితే, వీల్లు కబ్జా చేసేందుకు ప్రయత్నించిన భూమి సర్వే నంబర్ 97లో తమ భుమి చుట్టు ఫెన్సింగ్ కోసం కడీలు పాతుకున్నారు.పాతిన కడీలను జెసిబితో రీయాల్టర్లు తొలగించారు .ఈ భూమి మేము కొన్నామని భుకాయిస్తు స్వంత భూమి రైతును బెదిరింపులకు పాల్పడుతున్నరని వాపోతున్నారు. వచ్చినప్పుడల్లా 40-50 మందిని తీసుకుని వచ్చి బెదిరిస్తున్నట్లు భూమి యజమాని బాదిత మహిళా రైతు తెలిపింది.తమ పిల్లలను ఏమైనా చేస్తారేమోనని భయపడుతుంది. ఈ విషయంపై పోలీస్టేషన్ లో పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.గొడవలు పెట్టుకోవద్దని భూమి వివాదం సివిల్ మ్యాటర్ ఇరువురు కోర్టును ఆశ్రయించాలని చెప్పి పంపించారు.

# స్థలాలపై కన్నేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్ జూలై 22,

కూకట్ పల్లి నియోజకవర్గానికి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు నెలకు 4 కోట్ల రూపాయలు రావాల్సి ఉన్న 80 లక్షలు ఇచ్చి అభివృద్ధి చేయమంటే ఎలా జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. గడిచిన 18 నెలల్లో అభివృద్ధి చేయడం మరచి బ్యానర్లు పెట్టి డబ్బులు వృధా చేశారు తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. తనని నియోజకవర్గంలోని హౌసింగ్ బోర్డు స్థలాలను ఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు పైగా అమ్మేశారని, మరో 5000 కోట్ల రూపాయల విలువ చేసే స్థలాల పైన రేవంత్ రెడ్డి కన్నువేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఖరికి కేపి. హెచ్.బి కాలనీ లో 18 గజాలు, 36 గజాలను సైతం వదలడం లేదని అన్నారు. రోడ్డు నెంబర్ 2 లో గుడికి ఆనుకొని ఉన్న స్థలాన్ని సైతం అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి వాటిని ఉపేక్షించేది లేదని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు, మంచినీటి పైప్లైన్ తో పాటు నూతన డ్రైనేజీ నిర్మాణాలు సైతం చేపట్టామని ఇప్పుడు వీరు మాత్రం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వంద ఫీట్ల రోడ్డు చూపెట్టి హౌసింగ్ బోర్డ్ అధికారులు ప్రజలను మోసం చేస్తూ వేలం వేస్తున్నారని స్థలాన్ని చూసేసరికి 40 ఫీట్ల రోడ్డు చూపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన బుద్ధిని మార్చుకోకపోతే కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.

# గోదావరి జిల్లాల కల -కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్

రాజమండ్రి, జూలై 22,



గోదావరి జిల్లాల ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్ నిర్మాణం ఎంతకూ మొదలు కావడం లేదు. పుష్కరాలకు పుష్కరాలు గడిచిపోతున్నా ఈ రైల్వే లైన్ మాత్రం అలా వెనకబడిపోతూనే ఉంది. కొవ్వూరు నుంచి భద్రాచలం వైపు రైల్వే లైన్ నిర్మాణం వేగవంతం చేయాలని కోరుతూ రాజమండ్రి ఎంపీ మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురంధ్రీశ్వరి ఇటీవల సికింద్రాబాద్ లో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ ను కలిశారు." ఈ రైల్వే లైన్ శాంక్షనై చాలా ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం ముందుకు సాగడం లేదనీ దీనిపై దృష్టి పెట్టాలని ఆమె దక్షిణ మధ్య రైల్వే జీఎంని కోరారు. సర్వే కూడా పూర్తి అయిపోయిన ఈ ప్రాజెక్ట్ నిర్మాణం మొదలు కావడం లేదని " ఆమె శ్రీ వాత్సవ కు తెలిపారు. గత 40 ఏళ్ళుగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టు టూరిజం, సరుకు రవాణా, ప్రజల సౌకర్యాలపరం గా చాలా ముఖ్యమైన రైల్వే లైన్" గా ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టు కే అయ్యే ఖర్చులో రాష్ట్ర వాటాగా 50 శాతం భరించాల్సి ఉంది. అలాగే కొంత భూసేకరణ కూడా జరగాలి. ఇదే విషయాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ వివరంగా ఎంపీ దగ్గుబాటి పురంధ్రీశ్వరికి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తన వాటా ఇచ్చేసింది అనీ భద్రాచలం నుండి సత్తుపల్లి వరకూ లైన్ పూర్తి అయిపోయిందని ఏపీ ప్రభుత్వం ఇంకా తన వంతు వాటా ఇవ్వలేదని ఆ ప్రక్రియ పూర్తయితే కొవ్వూరు వైపు నుంచి కూడా పనులు ప్రారంభిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం తెలిపినట్టు ఎంపీ కార్యాలయం ప్రకటించింది. మరి దీనిపై ఏపీ ప్రభుత్వం ఎప్పటికి ముందుకు వస్తుందో చూడాలి.40 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ గోదావరి జిల్లాల ప్రజలకు ఎప్పటినుంచో ఒక కలగా ఉండిపోయింది. ప్రస్తుతం రాజమండ్రి నుంచి భద్రాచలం వెళ్లాలంటే రంపచోడవరం మారేడుమిల్లి మీదుగా ఘాట్ రోడ్, లేదు గోపాలపురం, అశ్వరావుపేట, జంగారెడ్డి గూడెం మీదుగా మరో హైవే రూట్ ఉన్నాయి. ఇది కాకుండా గోదావరి మీదుగా లాంచీల్లో వెళ్లే అవకాశం ఉన్నా అది బాగా టైం తీసుకుంటుంది. పైగా మధ్యలో రెండు లాంచీలు మారాలి. అదే కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ వచ్చేస్తే ప్రజలకు ఖర్చు,టైం రెండూ కలిసి వస్తాయి. పైగా ఇంతవరకూ రైల్వే లైన్ లేని చాలా ప్రాంతాలకు ట్రైన్ వెళ్లే అవకాశం అందుబాటులోకి వస్తుంది. అవన్నీ అద్భుతమైన సీనిక్ బ్యూటీ ఉన్న ప్రాంతాలు కావడంతో టూరిజం పరంగానూ ఈ రైల్వే లైన్ లాభసాటిగా ఉంటుంది. పైపెచ్చు గిరిజన ప్రాంత రైతులకు తమ ఉత్పత్తులను ఈజీగా రవాణా చేసుకునే ఛాన్స్ దొరుకుతుంది.ఈ రూట్ పూర్తయితే వైజాగ్ -సికింద్రాబాద్, కాకినాడ -సింగరేణి మధ్య మరో రూట్ అందుబాటులోకి వచ్చినట్టు అవుతుంది. బొగ్గు, స్టీల్ లతో పాటు పారిశ్రామిక ఉత్పత్తులను ఈ రూట్లో ఈజీగా ట్రాన్స్పోర్ట్ చేయొచ్చు. అందుకే ఆ ప్రాంత ప్రజలు కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ ఎప్పుడు పూర్తవుతుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతానికి సమాచారం మేరకు కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్ దేవరపల్లి,గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, దమ్మపేట, అశ్వరావుపేట, జీలుగుమిల్లి, సత్తుపల్లి లాంటి ఊళ్ళ గుండా సాగుతుంది. 2012-13 లో 119 కిమీ దూరం కవర్ చేసేలా 1445 కోట్లు వ్యయం తో శాంక్షన్ అయ్యింది. తరువాత దూరం 151 కిమీ లకు సవరించగా ప్రస్తుత వ్యయం ప్రకారం దాని ఖర్చు 2155కోట్లు కు చేరుకుంది. ఇందులో కేంద్రం 50%, ఆంధ్ర -తెలంగాణ కలిపి చెరో 50% పెట్టుకోవాలి.తెలంగాణ తన వాటా ఇచ్చేయడంతో భద్రాచలం రోడ్ నుండి సత్తుపల్లి వరకూ (56కిమీ ) ఆల్రెడీ లైన్ పూర్తయింది. మిగిలిన రైల్వే లైన్ పూర్తి కావాలంటే ఆంధ్రప్రదేశ్ తన వాటా చెల్లించాలని రైల్వే అధికారులు చెబుతున్నారు. అలాగే ఈ రైల్వేలైన్ నిర్మాణానికి 2030ని ప్రస్తుత టార్గెట్ గా పెట్టుకున్నారు.మొత్తం మీద, ఈ డిజిటల్ పరివర్తన ద్వారా వ్యవసాయాన్ని మరింత పారదర్శకంగా, లాభసాటిగా, సుస్థిరంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నాలజీని రైతన్నకు చేరువ చేసి, వారి కష్టాలను తగ్గించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం.

# ఆగస్టు15న సీఆర్డీఏ సొంత భవనం ప్రారంభం

విజయవాడ జూలై 22,

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆగష్టు 15న సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో ఈ భవనం నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఇది నగర పాలనకు మరింత సులువుగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మాకు అప్పగించనున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలి శాశ్వత భవనం పనులు ముగింపు దశకు వచ్చాయి. తొలి భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.. ఈ మేరకు ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. అమరావతిలో సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని ఆగష్టు 15 నాటికి సిద్ధం చేయాలని ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం శాశ్వత భవనం ఆగష్టు 15న ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సీఆర్డీఏ శాశ్వత భవనం నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు తొలి శాశ్వత భవనం ప్రారంభోత్సవానికి ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే రాజధాని నగర పాలన మరింత సులువు అవుతుందని భావిస్తున్నారు.ఈ సీఆర్డీఏ శాశ్వత భవనం పనులు అనుకున్న సమయానికి పూర్తిచేసే పనిలో ఉన్నారు. ఈ మేరకు మున్సిపల్శాఖ మంత్రి నారాయణ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గతేడాది అక్టోబరు 19న ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పునర్నిర్మాణ పనులను ఇక్కడి నుంచే ప్రారంభించిన సంగతి తెలిసిందే. అప్పుడు చంద్రబాబు చేతుల మీదుగా ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆ పనులు ముగింపు దశకు వచ్చాయంటున్నారు.. ఆగస్టు 15కు ప్రారంభించాలని భావిస్తుండటంతో ఆ పనుల్ని మరింత వేగవంతం చేశారు అధికారులు.ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయం కోసం ఈ భవనాన్ని దాదాపు 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యాలయం బిల్టప్ ఏరియా ఏకంగా 2.42 లక్షల చదరపు అడుగులు. ఈ భవనం గ్రౌండ్ ఫ్లోర్లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు.. దీని ద్వారా అమరావతి నగరంలోని ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్యం, వరదలు వంటి వాటిని రివ్యూ చేయొచ్చు. ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయ భవనం అందుబాటులోకి వస్తే.. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ)కు అప్పగించాలని నిర్ణయించారు. మొత్తం మీద అమరావతిలో తొలి శాశ్వత భవనం ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి.

# సుపరిపాలన కార్యక్రమంలో కొత్త అడుగులు

అనంతపురం జూలై 22,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. ప్రతి ఇంటికి వెళ్లాల్సిన ఎమ్మెల్యేలు, మంత్రులు ఏం చేస్తున్నారన్న దానిపై ఆయన ఆరా తీస్తున్నారు. కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ కార్యక్రమానికి దూరంగా ఉంటున్నట్లు గ్రహించారు. ఏదో రెండు, మూడు గడపలు తొక్కి నామ్ కే వాస్తేగా పాల్గొని, ఫొటోలు, వీడియోలను పోస్టు చేసి తిరిగి క్యాంప్ కార్యాలయానికి వెళుతున్నారని గుర్తించారని తెలిసింది. అటువంటి మంత్రులు, ఎమ్మెల్యేలకు త్వరలోనే నేరుగా వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. వ్యక్తిగతంగా పనులను పక్కనపెట్టాలని చెప్పినా కొందరు వినిపించుకోవడం లేదు.. అందుకే నియోజకవర్గంలో ఎన్ని గడపలు ఎమ్మెల్యేలు టచ్ చేసింది లెక్కలు తెప్పించుకుని మరీ వారికి మెసేజ్ ల ద్వారా అలెర్ట్ చేస్తున్నారు. ఈ నెల 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమం ప్రారంభమయింది. నేటికి 20 రోజులు పూర్తయ్యాయి. ఈ ఇరవై రోజుల్లో యాభై ఐదు లక్షలకు పైగానే గడపలు దర్శించినట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులోనూ కొన్ని తప్పులున్నాయని చంద్రబాబు భావిస్తున్నారు. సాంకేతికతతో లెక్కలు తీద్దామనుకుంటుంటే దానికి తగ్గట్లుగా ప్రజాప్రతినిధులు కూడా వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవడం లేదని తెలిసింది. దీంతో చంద్రబాబు నాయుడు త్వరలోనే సమావేశం పెట్టి సీరియస్ గా వార్నింగ్ ఇచ్చే అవకాశాలున్నాయని తెలిసింది... మరొకవైపు కొందరు ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి. ముఖ్యంగా విద్యుత్తు ఛార్జీలపైనే ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల ఎదుటే ఈ కార్యక్రమంలో ఫిర్యాదులు చేస్తున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చింది. విద్యుత్తు బిల్లులు భారంగా మారడంతో పాటు స్మార్ట్ మీటర్ల ను పెడితే తాము అంగీకరించబోమని కూడా కొందరు ఎమ్మెల్యేల ముందే తెగేసి చెబుతుండటం కూడా పార్టీ నాయకత్వం దృష్టికి వచ్చింది. దీంతో పాటు సంక్షేమ పథకాలు కూడా అర్హులైన కొందరికి అందడం లేదన్న ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఆ ఫిర్యాదులను సేకరించి నిజంగా అర్హత కలిగి ఉంటే వారికి వెల్ ఫేర్ స్కీమ్ లు అందించాలని అధికారులను ఆదేశించనున్నారుముఖ్యంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు ఇటీవల విడుదల చేసిన తల్లికి వందనం పథకంపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నట్లు ఈ కార్యక్రమం ద్వారా తెలిసి వస్తుంది. గత ప్రభుత్వం తమకు పథకాలను అందించిందని, అయితే ఇప్పుడు ఏవేవో కారణాలు చూపుతూ తమను అనర్హులుగా చేయడమేంటని కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో ఎక్కువగా విద్యుత్తు ఛార్జీలు, తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లపైనే ఎక్కువగా వచ్చినట్లు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీటిపై మరొకసారి విచారించాలని అధికారులను కోరనున్నారు. అలాగే రైతులు కూడా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయకపోవడంపై అసంతృప్తిని కూడా వెళ్లగక్కుతుండటంతో కేంద్రంతో పాటు తాము కూడా ఈ పథకాన్ని అమలు చేస్తామని చెప్పాలని ప్రజాప్రతినిధులకు చెప్పినా వారు సరిగా ప్రజలకు చేరవేయడం లేదని భావించిన చంద్రబాబు తానే ప్రతి సమావేశంలో చెబుతున్నారట.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపాటు

హైదరాబాద్

మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడు మరోసారి తన అసలు నిజ స్వరూపాన్ని బయటపెట్టాడు . బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9 వ షెడ్యూల్ లో చేర్చడం అసాధ్యం అంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడు లో జరిగింది. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి ..ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తాం..లేదా దీనిని సాధించిపెట్టింది. సుప్రీంకోర్టు లో ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పారని అన్నారు.

రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే ఎంపెరికల్ డేటా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం శాసన సభ ఆమోదం , గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశం. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది బరబర్ రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేస్తాం. అనాడు మండల్ కమిషన్ తీసుకొస్తే కమండల్ అన్నది మీరే. మళ్ళీ మీ యొక్క వక్ర బుద్ధిని బీసీ ల పట్ల కుట్రను బయటపెట్టారు. తెలంగాణ లోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించి రినర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరుతున్న. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిందే . గతంలో జనహిత అభియాన్ కేసులో ఈడబ్ల్యుఎస్ సందర్భంగా స్పష్టంగా చెప్పింది. ప్రామాణిక నివేదిక ప్రకారం సమాచారం సుప్రీంకోర్టు లో ఉంది. మభ్యపెడుతుంది మీరు.. ముఖ్యమంత్రి బీసీ అన్నది మీరు సిఎల్పీ నాయకుడు బీసీ ఇవ్వంది మీరు పార్టీ అధ్యక్షు పదవి కూడా బీసీ లకు ఇవ్వని మీరు.. మండల వ్యతిరేకించిన మీరు బీసీ లకు వ్యతిరేకంగా ఫ్యూడల్ పార్టీ లో ఉన్నారని అన్నారు.

సామాజిక న్యాయంతో కాంగ్రెస్ తోనే సాధ్యం..సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ. మా ముఖ్యమంత్రి రెడ్డి అయితే ఎస్సీ ఉప ముఖ్యమంత్రి మా పీసీసీ అధ్యక్షుడు బీసీ ఉన్నారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నానని అన్నారు.

# రోజా అరెస్టుకు రంగం సిద్ధం

## రోజాపై శాప్ ఛైర్మన్ రవినాయుడు సంచలన వ్యాఖ్యలు

తిరుపతి

మాజీ మంత్రి ఆర్కే రోజాపై శాప్ ఛైర్మన్ రవినాయుడు సంచలన వ్యాఖ్యలు చేసారు. క్రీడా శాఖ మంత్రిగా రోజా చేసిన అవినీతి బయటపడుతోంది. రోజా అవినీతిపై విచారణ జరుగుతోంది. ఆడుదాం - ఆంధ్రా పేరుతో కోట్ల రూపాయలు తినేసిన రోజా జైలుకెళ్ళడం ఖాయం. ఆగష్టు 10వతేదీలోగా రోజా జైలుకెళ్ళడం ఖాయం. రోజా అరెస్ట్



కు వారెంట్ సిద్ధమవుతోంది. రోజులు లెక్కబెట్టుకో రోజా అని హెచ్చరించారు. క్రీడా శాఖ మంత్రిగా ఒక్క స్టేడియం అయినా రోజా నిర్మించారా..? రోజా నగరికి టూరిస్ట్. నిత్యం తమిళనాడులోనే ఉంటున్నారు. ఎమ్మెల్యే గాలిభానుప్రకాష్ పై రోజా వ్యాఖ్యలు క్షమించరానిది. రోజమ్మా నీకు దమ్ముంటే గాలిభాను సవాల్ ను స్వీకరించాలి. రోజా వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి. చంద్రబాబును ఏకవచనంతో రోజా మాట్లాడడం కరెక్ట్ కాదు. ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాం. పరిశ్రమలు వస్తున్నాయి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడాన్ని వైసిపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు . గత మూడునెలలుగా జగన్ వికృత చేష్టలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. వైసిపి నేతలు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

# ఆ ఇద్దరే... నేతలంతా సైలెంట్...

హైదరాబాద్, జూలై 22

తెలంగాణలో అపోజిషన్ బీఆర్ఎస్..అధికార కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటోంది. పార్టీ మీద, అతినేత మీద వస్తున్న విమర్శలు, ఆరోపణలను ఎదుర్కోవడంలో అయినా..ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రశ్నించడంలో అయినా..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు ముందుంటున్నారు. అయితే పదేళ్ల పవర్‌లో ఉన్నప్పుడు అధికారం అనుభవించిన చాలా మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలెవరు తమంతట తాముగా ఏ కార్యక్రమం చేయడం లేదట.పార్టీ నేతలకు, క్యాడర్‌కు ఏ ఇబ్బందులు వచ్చినా, అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వేధింపులు ఎదురైనా కేటీఆర్, హరీశ్‌రావు తప్ప మిగతా ముఖ్య నేతలు పెద్దగా స్పందించడం లేదట. తమ తమ జిల్లాల్లో జరుగుతున్న సంఘటనలపై కూడా పైనుంచి ఆదేశాలు వచ్చే వరకు మనకెందుకులే అన్న ధోరణితో ఉంటున్నారట బీఆర్ఎస్ కీలక లీడర్లు.మల్కాజ్‌గిరిలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వివాదం చెలరేగింది. బోనాల పండగ చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రగడ కాస్త ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌పై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు దాడి చేశారని అంటున్నారు. తమ పార్టీ నేతపై దాడి జరిగిందన్న విషయం తెలుకున్న వెంటనే ఖమ్మం పర్యటనలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా మల్కాజ్‌గిరిలోని కార్పొరేటల్ సునీత ఇంటికి వెళ్లి ఆమె భర్త రాము యాదవ్‌ను పరామర్శించారు.పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే తమ పార్టీ నేతపై కాంగ్రెస్ లీడర్లు దాడి చేశారన్న విషయం తెలిసినా హైదరాబాద్‌లోని పార్టీ ముఖ్యనేతలు మందు సైలెంల్‌గా ఉండిపోయారట. కనీసం ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం కూడా చెయ్యలేదట. కానీ కేటీఆర్ వెళ్లి వాళ్లను పరామర్శించి వచ్చాక అప్పుడు హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు మేల్కొన్నారట. అది కూడా కేటీఆర్ చెబితే కానీ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు కదలలేదని తెలుస్తోంది. మన పార్టీ నేతలపై దాడి జరిగితే ఎందుకు స్పందించలేదని కేటీఆర్ వారిని ప్రశ్నించినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్.అందులోనూ బీసీ వర్గం నేతపై దాడి జరిగితే కనీసం పార్టీలోని ఆ సామాజికవర్గం నేతలు కూడా స్పందించరా అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేటీఆర్ చెప్పిన తర్వాత మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ తదితరులు అప్పుడు మల్కాజ్‌గిరికి వెళ్లి దాడిలో గాయపడ్డ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌ను పరామర్శించారని తెలుస్తోంది. ఇదే పని ముందు చేసి ఉంటే బాగుండేదన్న చర్చ పార్టీలో జరుగుతోంది.ఈ ఒక్క ఇష్యూలోనే కాదు చాలా అంశాల్లో, చాలా సందర్భాల్లో కేటీఆర్, హరీశ్‌రావులు మినహా మిగతా ముఖ్యనేతలంతా తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న చర్చ బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై వేధింపులు ఎక్కువయ్యాయని వాపోతోంది క్యాడర్. పార్టీ నేతలపై దాడులు, అక్రమ కేసులు పెట్టినా మిగతా నేతలు పెద్దగా స్పందించడం లేదని అంటున్నారు. అప్పుడు కూడా కేటీఆర్ లేదంటే హరీశ్‌రావులు చెబితే తప్ప ముఖ్య నేతలెవ్వరు రెస్పాండ్ కావడం లేదని చెబుతున్నారు.ఇలా ప్రతిసారి పైనుంచి ఆదేశాలు వస్తేనో.. అధిష్టానం చెబితేనో తప్ప మిగతా సందర్భాల్లో తమకెందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటున్నారట బీఆర్ఎస్ నేతలు. అధికార కాంగ్రెస్, బీజేపీ నుంచి పార్టీ అధినేత కేసీఆర్ లేదంటే మిగతా వారిపై విమర్శలు, ఆరోపణలు చేసిన సందర్భాల్లోను పైనుంచి చెబితే ముఖ్యనేతలు రియాక్ట్ కావడం లేదని లేదని తెలుస్తోంది. ఇలా అన్నీ కేటీఆర్, హరీశ్‌రావులే చూసుకోవాలంటే కష్టమేనని, అన్నింటికీ వాళ్లే స్పందించాలంటే అయ్యే పని కాదని పార్టీ ముఖ్య నేతల్లో మార్పు రావాలన్న టాక్ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అభ్యర్థులు కరువు

చొప్పదండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని చొప్పదండి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భరోసానిచ్చారు.బుధవారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయిన్ పల్లి మండలంలో బోయినిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య అధ్యక్షతన, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆయన ఆకాంక్షించారు.భారత దేశ చరిత్రలో అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని, ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మరో సారి మోసం చెయ్యడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది అని, ఆయన తెలిపారు.రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నారు. ఇప్పటి వరకు చొప్పదండి నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో పూర్తిగా రుణమాఫీ జరుగలేదు..

# రాజ్యసభపై జనసేన గురి...

గుంటూరు, జూలై 22

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీని విస్తరించుకోవాలని చూస్తున్నారు. 21 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలున్నారు. అయితే ఆయన రాజ్యసభ పదవిలో మాత్రం ఎవరూ లేరు. త్వరలో భర్తీ అయ్యే రాజ్యసభ పోస్టుల్లో జనసేనకు ఒక పోస్టును కేటాయించాలని ఇప్పటికే చంద్రబాబు నాయుడు ముందు తన ప్రతిపాదన ఉంచినట్లు తెలిసింది. తద్వారా రాష్ట్ర, కేంద్ర ఉభయ సభల్లోనూ జనసేనకు ప్రాతినిధ్యం లభిస్తుందని భావిస్తున్నారు. త్వరలో కొన్ని రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి వచ్చే ఏడాది నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో వైసీపీకి చెందిన పరిమళ నత్వాని, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, టీడీపీకి చెందిన సానా సతీష్ బాబులు 2026 జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అంటే మరో ఏడాదిలో నాలుగు రాజ్యసభ సభ్యుల పదవులు ఖాళీ కానున్నాయి. ఇందులో టీడీపీకి చెందిన సానా సతీష్ బాబుకు తిరిగి రాజ్యసభ పదవి దక్కే అవకాశముంది. వైసీపీకి ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి ఒక్క పోస్టు కూడా రాదు. దీంతో మిగిలిన మూడింటిలో బీజేపీ, టీడీపీ, జనసేన మూడు పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నా అందులో టీడీపీది ఒకటి ఉండటంతో దానిని వదిలేయగా మిగిలిన మూడింటిలో ఒకటి తమకు ఇవ్వాలని ఇటీవల చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంలో అమిత్ షా చెప్పినట్లు సమాచారం. ఆ సమావేశం తర్వాతనే పవన్ కల్యాణ్ కూడా తమ పార్టీకి ఒకటి కేటాయించాలని కోరడంతో మొత్తం ఖాళీ అయ్యే నాలుగు స్థానాల్లో రెండింటిలో టీడీపీ, బీజేపీ, జనసేన చెరి ఒకటి స్థానాలను తీసుకోవాలన్న ఒప్పందం దాదాపు ఖరారయినట్లు తెలిసింది. అయితే మొన్నటి వరకూ జనసేన నుంచి లింగమనేని రమేష్ అనే ప్రచారం నడిచింది. అయితే లింగమనేని రమేష్ కు టీడీపీ నుంచి ఇవ్వాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది. సుపరిపాలన కార్యక్రమంలో కొత్త అడుగులు మరొక వ్యక్తికి... తమ పార్టీ నుంచి మరొకరిని రాజ్యసభకు పంపుతామని పవన్ కల్యాణ్ చెప్పినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ పేరును జనసేన నుంచి పంపినా జనాలు మాత్రం అతనిని తెలుగుదేశం అభ్యర్థిగానే భావిస్తారని, అందుకే తమ పార్టీకి చెందిన వారికే ఇవ్వాలని పవన్ కల్యాణ్ అనుకుంటున్నట్లు సమాచారం. తూర్పు గోదావరి జిల్లా నుంచి బలమైన నేతను రాజ్యసభకు ఎంపిక చేయాలని కూడా పవన్ కల్యాణ్ ప్రాథమికంగా నిర్ణయించారని తెలిసింది. అయితే మరొక ఆలోచన కూడా చేస్తున్నారట. నాగబాబును రాజ్యసభకు పంపి, ఎమ్మెల్సీ స్థానాన్ని మరొకరికి అప్పగించే యోచనలో కూడా జనసేనాని ఉన్నారని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది.

# అటో.. ఇటో... వైసీపీ దారెటు...

విశాఖపట్టణం, జూలై 22,


వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ముఖ్యంగా మద్యం కుంభకోణం కేసులో కీలక నేతలంతా అరెస్టయ్యారు. జగన్ చుట్టూ ఉన్న కీలక నేతలు ఒక్కొక్కరు జైలు పాలు అవుతున్నారు. ఇటువంటి సమయంలో జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీల నుంచి సహకారం లేదు. జాతీయ స్థాయిలో సైతం మద్దతు ఇచ్చే పార్టీలు కరువయ్యాయి. దీంతో ఆయన ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇటువంటి క్లిష్ట సమయంలో అండగా నిలిచే రాజకీయ పార్టీలు లేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు. ఏపీలో కూడా ఏ పార్టీ కూడా వైసిపి వైపు లేదు. మరోవైపు జాతీయ స్థాయిలో ఏ కూటమిలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లేదు. దాని ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది.ఏపీలో అధికార పార్టీగా టిడిపి కూటమి ఉంది. ప్రధాన విపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొనసాగుతోంది. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. ప్రస్తుతం మద్యం కుంభకోణం కేసుల్లో వైసీపీ కీలక నేతలు అరెస్ట్ అయ్యారు. త్వరలో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అవుతారని కూడా ప్రచారం నడుస్తోంది. కానీ ఒక్కరంటే ఒక్క వామపక్ష నేత.. కాంగ్రెస్ పార్టీ నేత మద్యం కుంభకోణం కేసులో అక్రమ అరెస్టులు అని ఆరోపించడం లేదు. పైగా వైసీపీ హయాంలో ఖచ్చితంగా మద్యం కుంభకోణం జరిగి ఉంటుందని ఎక్కువ మంది అనుమానిస్తూ మాట్లాడుతున్నారు. దీంతో జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీల సహకారం లేదని తేలిపోయింది. భవిష్యత్తులో కూడా అవి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు వస్తాయని భావించడం లేదు.జాతీయస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ కూటమిలో ఉందో తెలియడం లేదు. కనీసం జాతీయస్థాయిలో ఇతర పార్టీలతో స్నేహం కూడా ఆశించిన స్థాయిలో లేదు. జాతీయ వ్యవహారాలను చక్కబెట్టే వారు విజయసాయిరెడ్డి. జగన్మోహన్ రెడ్డి కంటే విజయసాయిరెడ్డి ఎక్కువగా జాతీయ పార్టీ నేతలతో టచ్ లో ఉండేవారు. ఇప్పుడు అదే విజయసాయిరెడ్డి పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థిగా మారిపోయారు. ఇటువంటి సంక్లిష్ట సమయంలో జగన్మోహన్ రెడ్డికి జాతీయ స్థాయిలో అండగా నిలిచేవారు లేకుండా పోయారు. పైగా కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేశారన్న కోపం ఆ పార్టీ హై కమాండ్ లో ఉంది. అందుకే మద్యం కుంభకోణం కేసులో జగన్మోహన్ రెడ్డి పాత్ర ఉందని సంచలన ఆరోపణలు చేశారు ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణికం ఠాగూర్. కేసులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అయితే అంతిమంగా వైసీపీ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తారన్నది హై కమాండ్ అభిప్రాయం.ప్రస్తుతం తెలుగుదేశం ఎన్డీఏలో కీలక భాగస్వామ్య పక్షంగా ఉంది. చంద్రబాబు పట్ల జాతీయస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలకు సానుకూలత ఉంది. ఎందుకంటే చంద్రబాబు గతంలో జాతీయస్థాయిలో చాలా రాజకీయ పార్టీలతో కలిసి పని చేశారు. అందుకే ఆయన బిజెపితో చేతులు కలిపిన జాతీయస్థాయిలో బిజెపి వ్యతిరేక పార్టీలు మాత్రం చంద్రబాబు విషయంలో ఎటువంటి విమర్శలు చేయవు. కానీ జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు స్థాయిలో జాతీయ పార్టీలతో చెలిమి లేదు. ఇటు ఏపీలో తోటి పార్టీలతో సఖ్యత లేదు. ఇది ఒక రకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డికి సంక్లిష్ట పరిస్థితే.

# భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్

## -నేడు అయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్.. అజాద్ ఈ పేరు వింటే చాలు తెల్లదొరలు గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. ఎక్కడ ఏ విధ్వంసానికి పథకం రచించి, తమపై దాడి చేస్తాడోనని ప్రాణాలు అరచేతబెట్టుకునేవారు. బ్రిటిషర్ల దాస్య శృంఖలాల నుంచి



భరతమాతకు విముక్తి కలిగించడం కోసం ఎందరో మహాత్ములు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. మరెందరో వీరులు ఉరికంబమెక్కారు. అలాంటి వారిలో ముఖ్యులు భగత్ సింగ్, చంద్రశేఖర్ అజాద్. అత్యంత పిన్నవయసులోనే దేశం కోసం తమ జీవితాన్నే అర్పించిన మహాపురుషులు. దేశం గర్వించదగ్గ ఆ మహాపురుషుల్లో చంద్రశేఖర్ అజాద్ కూడా ఒకరు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా మరియు అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైల్లు పరిగెత్తించిన చంద్రశేఖర్ ఆజాద్ మనదేశం గర్వించదగ్గ అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఈయన పండిత్‌జీగా కూడా పిలువబడ్డారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బాబ్రా (భాబ్ గా) గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత గ్రామంలోనే పూర్తి చేసిన ఈయన వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించారు.1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలతచెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మాగాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికిగానూ ఈయన తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారు.విచారణ సందర్భంగా కోర్టులో “నీ పేరేంటి?” అని మెజిస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు ఆయన పెద్ద శబ్దంతో “ఆజాద్” అని అరచి చెప్పారు. దాంతో ఆయనకు మెజిస్ట్రేట్ 15 కొరడా దెబ్బలు శిక్షగా విధించాడు. అయితే ప్రతి కొరడా దెబ్బకు ఆయన భారత్ మాతాకీ జై (వందేమాతరం) అంటూ గొంతెత్తి నినదించారు. ఇక అప్పటినుంచి చంద్రశేఖర్ ఆజాద్‌గా ఆయన పేరు స్థిరపడిపోయింది.సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారతదేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందేనని ఆయన బలంగా నిశ్చయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గనిర్దేశకుడిగా మారారు.1928వ సంవత్సరంలో పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి కన్నుమూసిన ‘పంజాబ్ కేసరీ లాలాలజపతిరాయ్ మృతికి ప్రతికారంగా రాజ్ గురు, భగత్ సింగ్, బ్రిటీష్ పోలీస్ అధికారి సాండర్స్ ను కాల్చి చంపగా, సాండర్స్ వెంట వచ్చిన హెడ్ కానిస్టేబుల్ రాండ్ ను అజాద్ కాల్చి చంపాడు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ ప్రభుత్వాలు ఆజాద్ ను సజీవంగా పట్టుకునే ప్రయత్నం చేశాయి. అతనిని ప్రాణాలతో తీసుకువచ్చినా లేక చంపి తెచ్చినా 30 వేల రూపాయలు బహుమతిగా ప్రకటించారు. అ రోజు 1931, ఫిబ్రవరి 27, శుక్రవారం అలహాబాదులోనిల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టుముట్టారు. ఆజాద్‌ను లొంగిపోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు లొంగకుండా, ఒక్కడే పోరాడుతూ ముగ్గురు పోలీసులను హతమార్చారు. అలసిపోయేదాకా పోరాడిన ఆయన చివరి క్షణంలో తన వద్ద మిగిలిన ఒకే ఒక్క బుల్లెట్‌తో తనను తానే కాల్చుకుని అశువులు బాసారు. అజాద్ పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువత ముందు నిలిచిన ఒక మహోజ్వల ఉదాహరణ.

# హెచ్ సీఏలో ఏం జరుగుతోంది దారి మళ్లుతున్న నిధులు

## జిల్లాల్లోనూ వాళ్లే సభ్యులు.. వాళ్లే ఆటగాళ్లు..

హైదరాబాద్, జూలై 22,

కొన్ని రోజులుగా హైదరా బాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారం ప్రధానంగా చర్చల్లో నిలుస్తోంది. హెచ్‌సీఏ అవినీతి, అక్రమాలపై ఇప్పటికే సీఐడీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో హెచ్‌సీఏ అక్రమాలు తవ్వుతున్న కొద్దీ ఒక్కొక్క టిగా బయటపడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి లక్ష్యాన్ని నిర్వీర్యం చేస్తూ జిల్లాల్లో, గ్రామీణ క్రికెట్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారుల భవిష్యత్‌ను హెచ్‌సీఏ ఫణంగా పెట్టింది.తద్వారా కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడింది. ఎన్నో ఏళ్లుగా జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురవుతున్నప్పటికీ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్‌మోహన్‌రావు ఎన్నికైన తర్వాత ఇది మరింత దిగజారిపోయింది. అధికారిక లెక్కల్లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ నిధుల విని యోగం మాత్రం మచ్చుకు కూడా కనిపించడంలేదు.హెచ్‌సీఏ జిల్లాల్లోని క్లబ్‌లకు పేరుకే నిధులను ప్రకటించి చేతు లు దులుపుకుంటోంది. ప్రతిభ ఉన్న క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా చేయాల్సిన హెచ్‌సీఏ తన బాధ్యతను విస్మరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి ఉన్న పిల్లల్లో క్రికెట్‌లో నైపుణ్యం పెంపొందించకుండా అవినీతి, అక్రమాలకు కేంద్రంగా నిలిచింది. ప్రతీ సంవత్సరం జిల్లా క్లబ్‌లు నిర్వహించే సమ్మర్ క్యాంపులకు హెచ్‌సీఏ నిధులు కేటాయిస్తుంది. 2024 ఏప్రిల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంపుల కోసం గానూ ఒక్కో జిల్లా క్లబ్‌కు రూ.15లక్షలు మంజూరు చేసింది. ఆయా జిల్లాల్లోని 28 సెంటర్లలో 30 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తారు.వరంగల్ జిల్లాలో 6, మహబూబ్‌నగర్‌లో 4, మెదక్‌లో 3, నిజామాబాద్‌లో 3, కరీంనగర్‌లో 3, ఖమ్మంలో 3, ఆదిలాబాద్‌లో 3, హైదరాబాద్‌లో 5 సెంటర్లలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఒక్కో లూ క్యాంపులో 80 నుంచి 100 మంది పిల్లలకు శిక్షణ ఇస్తారు. దీనిలో బాలలకు సంబంధించి అండర్ అండర్ అండర్? బాలికలకు సంబంధించి అండర్ అండర్ శిక్షణ నిర్వహిస్తారు. అయితే ప్రణాళికాపరంగా అంతా బాగానే ఉన్నా..దీన్ని ఆచరించడంలో మాత్రం హెచ్‌సీఏ తీవ్ర నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోంది.కేవలం పేరుకే జిల్లాల్లో నిర్వహించే సమ్మర్ క్యాంపుల కోసం నిధులు కేటాయిస్తుంది. కానీ ఖర్చు చేసి పిల్లలకు శిక్షణ మాత్రం ఇవ్వదు. సమ్మర్ క్యాంపుల పేరుతో తూతూమంత్రంలా శిక్షణను నిర్వహించి చేతులు దులుపుకుంటోంది. జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి చేయకపోగా సమ్మర్ క్యాంపులు, టోర్నమెంట్ల పేరిట ప్రతి ఏటా కోట్లాది రూపాయల అవినీతికి హెచ్‌సీఏ పాల్పడుతున్నదని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపిస్తున్నది. వాస్తవానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేవలం హైదరాబాద్ జిల్లాకే పరిమితం కావాలి. కానీ తెలంగాణలోని అన్ని జిల్లాల క్లబ్‌లు హెచ్‌సీఏ ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నాయి. అయితే హెచ్‌సీఏ పరిధిలో మొత్తం 216 క్లబ్‌లు ఉన్నాయి. వాటిలో కేవలం 8 మాత్రమే జిల్లాల క్లబ్‌లు పనిచేస్తున్నాయి.ఈ గణాంకాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధిపై హెచ్‌సీఏ నిర్లక్ష్యం, అన్ని జిల్లాల క్లబ్బులపై ఆధిపత్య ధోరణి స్పష్టమవుతున్నది. దీనికి తోడు మొత్తం 216 క్లబ్బుల్లో 57 క్లబ్బులు సస్పెండ్ అయ్యాయి. సస్పెండ్ అయిన క్లబ్బులను కొనసాగించడం, ఫేక్ క్లబ్‌ల నిర్వహణలో హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు కీలకంగా వ్యవహరించారని ఆరోపణలున్నాయి.ఇదిలా ఉంటే ఆయా జిల్లాలకు ఉన్న ఒక్క క్లబ్బుల నిర్వహణలోనూ అవినీతి, అక్రమాలకు హెచ్‌సీఏ తెర లేపింది. పేరుకే జిల్లాల క్లబ్బులు, వాటిలో ఉండే సభ్యులందరూ హైదరాబాద్‌కు చెందిన వారే కావడం గమనార్హం. జిల్లా క్లబ్బుల్లో స్థానికులకు చోటు లేకుండా హెచ్‌సీఏకు సంబంధించిన వ్యక్తులు కొనసాగుతున్నారని టీసీఏ ఆరోపిస్తుంది. దీంతో జిల్లాల క్లబ్బులకు కేటాయించిన నిధులు దుర్వినియోగం కావడానికి మరింత అవకాశం ఉంది.సభ్యులకే కాదు జిల్లా క్లబ్‌ల్లోని ఆటగాళ్లు కూడా హైదరాబాద్‌కు చెందిన వారే ఉంటున్నారనే ఆరోపణ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. హెచ్‌సీఏ పరిధిలోని ఆటగాళ్లనే జిల్లా క్రికెట్ క్లబ్ తరఫున బరిలో దింపుతున్నారు. ఈక్రమంలో జిల్లా క్లబ్‌ల్లో ఆడేందుకు క్రీడాకారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని టీసీఏ ప్రధానంగా ఆరోపిస్తోంది.దీంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులకు అవకాశాలు లేకపోవడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి కుంటుపడుతోంది. ఇప్పటికైనా హెచ్‌సీఏ ఆధిపత్యాన్ని తగ్గించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని క్లబ్‌లను ఏర్పాటు చేసి ఆసక్తి గల అభ్యర్థులకు సరైన శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి.

# మొక్కలు నాటుదాం... పర్యావరణ రక్షిద్దాం.. ఎంఈఓ విజయ్ కుమార్.

కమాన్ పూర్ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించామని కమాన్ పూర్ విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కమాన్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో డెల్టా క్యాబ్స్ సి ఈ ఓ సంతోష్ గుప్తా ఆదేశాల మేరకు దీపం గ్లోబల్ ఫౌండర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ నేడు అడవులు అంతరించిపోతున్నాయని అలాగే గ్రామాల్లో చెట్లు లేక కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు. అలాగే అడవుల్లో పండ్లు ఫలాలు లేక గ్రామాల్లోకి కోతుల బెడద తీవ్రమైందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గసిగంటి రమేష్, రాజేశ్వరరావు, రేణుక, రజిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సోత్కర్షపై చర్చోపచర్చలు

మహబూబ్ నగర్, జూలై 22,

నాయకుడు ఎప్పుడూ కళ్లు నెత్తిమీద పెట్టుకోవద్దు.. ఎప్పుడూ కాళ్లు నేల మీద ఉండాలి. తాము ఎక్కడి నుంచి వచ్చాము.. ఎలా ఎదిగామన్నది మరవకూడదు. అసలు మూలాలు మరిచిపోవద్దు. అలా మరిచిపోతే మనం మంచి నేతగా నిలబడలేం. వైఎస్ఆర్ ఈ విషయంలో ఆదర్శుడు. ఆయన తన మూలాలు మరిచిపోకుండా సీఎం అయినా కూడా గతంలో తనకు సాయం చేసిన వారిని గుర్తు పెట్టుకున్నాడు. వారికి అండగా నిలిచాడు..కానీ తెలంగాణ సీఎం అయ్యాక రేవంత్ రెడ్డిలో వచ్చిన ఈ మార్పు విమర్శలకు దారితీస్తోంది. అవును.. ఏదోలా డక్కా మొక్కీలు తిని రేవంత్ సీఎం అయ్యాడు. టీడీపీ నుంచి కాంగ్రెస్ లోకి.. తర్వాత కేసీఆర్ ను ఎదురించి జైలు పాలు కావడం.. సానుభూతి రావడం.. ఇలా ఒక్కో మెట్టు ఎక్కాడు.అయితే సీఎం అయ్యాక తన వర్గానికే పదవులు



ఇచ్చుకుంటున్నారని.. తాను చెప్పిన వారినే అందలమెక్కిస్తున్నాడన్న విమర్శలు ఉన్నాయి. సరే వ్యతిరేకత రాకుండా ఏ నేత అయినా ఇలానే చేస్తాడు.. అందులో తప్పు పట్టడానికి ఏం లేదు..కానీ తాను నియామకం చేసిన నేతల విషయంలోనే రేవంత్ రెడ్డి తీరు వివాదాస్పదమవుతోంది. అదే అందరికీ రేవంత్ పై నెగెటివిటీని వ్యాపింపచేస్తోంది. రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారికీ పదవులు ఇచ్చాడు మెచ్చుకోవాల్సిందే.. కానీ ఆ పదవులు ఇచ్చి వారిని నేనే ఇలా చేశానని.. వారి కులగోత్రాలను అందరి ముందు చెప్పడం మాత్రం ఏమాత్రం మంచి పద్ధతి కాదు..చేసిన సాయం మరొకరికి తెలియకుండా నడవాలంటారు. సాయం చేసిన మనం చెప్పొద్దు.. అందుకున్న వారు చెబితేనే దానికి విలువ.. తాజాగా రేవంత్ రెడ్డి ఇద్దరిని మంత్రులుగా చేశాడు. ఓ బీసీ సభలో అది తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ క్రెడిట్ నాదేనంటూ మాట్లాడిన మాటలు బూమరాంగ్ అయ్యాయి. వారిని తిట్టాడా? లేక పొగిడాడా? అన్న కోణంలో వైరల్ అయ్యాయి.. “బట్టలు ఉతికే జాతికి చెందిన వీర్లపల్లి శంకర్‌ని ఎమ్మెల్యే చేశాను.. చేపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని ఇవాళ మంత్రిని చేశాను” అన్న డైలాగులు విమర్శల పాలయ్యాయి..ఎంత చేసినా ఆ క్రెడిట్ ను చెప్పుకోవడానికి ఆ నేతలను అవమానించేలా మాట్లాడడంపైనే విమర్శలు వస్తున్నాయి. చేసింది చెప్పుకోవడం గొప్ప కాదు.. పదిమంది చెప్పుకునేలా చేయడం గొప్ప. ఆ విషయాన్ని రేవంత్ గ్రహిస్తే మేలు అని విశ్లేషఖులు అభిప్రాయపడుతున్నారు.

బట్టలు ఉతికే జాతికి చెందిన వీర్లపల్లి శంకర్‌ని ఎమ్మెల్యే చేశానుచేపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని ఇవాళ మంత్రిని చేశాను ? సీఎం రేవంత్ రెడ్డి

# మరిన్ని ప్రజాహిత కార్యక్రమాల ను చేపడతాం. కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి

కమాన్ పూర్,

సామాజిక సేవయే పరమావధిగా ఏర్పాటైనదే కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అని ఆ.. ఆశయం.. ఆకాంక్షల సాధనలో ముందుకు సాగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామ పంచాయతీకి 100, నాగారం గ్రామ పంచాయతీకి 50, సిద్దిపల్లె గ్రామ పంచాయతీకి 50 చొప్పున ఎల్. ఈ. డి వీధి లైట్లను ఈ వీధి దీపాలకు లయన్, కాంట్రాక్టర్ గుమ్మడి అంజయ్య ఆర్థిక సహకారంతో ఆయా గ్రామ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలోని కమాన్ పూర్, జూలపల్లి, గుండారం, పెంచికల్ పేట్ గ్రామాలకు ఇప్పటికే వీధి లైట్లు పంపిణి చేశామన్నారు. అలాగే ఈ రోజు మరో మూడు గ్రామ పంచాయతీలకు అందజేశామని, ఇక మిగిలిన మరో రెండు గ్రామ పంచాయతీలకు కూడా వీధి లైట్లను అందించడం జరుగుతుందన్నారు. తాము అందించిన వీధి లైట్లను ఆయా గ్రామాల్లో వీధి లైట్లు వెలగని చోట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సద్వినియోగం చేయాలని కోరారు. అలాగే ఆగస్టు 4 వ తేదిన రొంపికుంట గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో “ఉచిత కంటి వైద్య శిబిరం “ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ సభ్యులు అనవేన లక్ష్మిరాజం, బండ సాయి శంకర్, మాటేటి కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, కార్యదర్శులు తిరుపతి, రామ్మోహన్, అమల, కారోబార్లు రమేష్, అగ్గిమల్ల సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు

# స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని గర్జించిన ధీరుడు బాలగంగాధర తిలక్ -నేడు అయిన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని స్వాతంత్ర పోరాటంలో గర్జించిన ధీరుడు లోకమాన్య బాలగంగాధరతిలక్. దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని భారతజాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో బాలగంగాధర తిలక్ సఫలీకృతుడయ్యారు. అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడు గా భావిస్తారు.అతను జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించడం తో ఆయనను భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు.ఇతనికి లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది.మహాత్మా గాంధీ అతన్ని “ఆధునిక భారతదేశపు మేకర్” అని పిలిచారు. బాలగంగాధరతిలక్ 1856 జులై 23వ తేదీన మహారాష్ట్ర లోని రత్నగిరిలో జన్మించాడు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు. తల్లి పార్వతీ బాయి ఆధ్యాత్మిక సంపన్నురాలు, బాల్యం లో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణితశాస్త్రంలో ఆయన విశేష ప్రతిభ కనబరచేవాడు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయనకు సహజం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకడు. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు ఆయన తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకువచ్చింది. పుణె ఆంగ్లోవెర్నాకులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించాడు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే ఆయన తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు.మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక దక్కన్ కళాశాలలో చేరాడు. 1877లో తిలక్ గణితశాస్త్రంలో ప్రథమశ్రేణిలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత తనచదువును కొనసాగించి ఎల్.ఎల్.బి. పట్టా కూడా పొందాడు తిలక్. 1890లో కాంగ్రెస్ లో సభ్యుడుగా చేరాడు. కానీ త్వరలోనే తిలక్ కు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని నమ్మాడు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరివారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను “ప్రార్థించు, వినతి, నిరసన” చెయ్యడానికే పరిమితమైంది. తిలక్ దాని గురించి చాలా ఘాటైన విమర్శలు చేశాడు. “మీరు సంవత్సరానికొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు.” అని, “అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్స్టిట్యూషన్)” అన్నాడు. కాంగ్రెస్ సమావేశాలను 3-డే తమాషాగా అభివర్ణించాడు. “స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను.’’ అని గర్జించాడు.’’’’1907లో మహారాష్ట్రలోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టుకున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్ మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటయారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్యవిద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిచాడు - అది భారతీయ సాంస్కృతికవారసత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చేవిధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం బాలగంగాధరతిలక్ ది. భారతీయులకు భారతీయ సంస్కృతి గురించి, భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన




ఆశయం. అందుకే అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని స్థాపించాడు. ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా(ఆంగ్ల పత్రిక), కేసరి(మరాఠీ పత్రిక) లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు. బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించాడు. జాతీయస్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం తిలక్ మొదలుపెట్టాడు. పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో తిలక్ కు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదలయ్యాక స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే గీతారహస్యం అనే పుస్తకం రాశాడు, చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని అభిప్రాయం. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్ను స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్యభారతదేశంలో గ్రామగ్రామానా తిరిగాడు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్నివ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించాడు. బాధ్యతాయుత ప్రభుత్వమంటే ఎవరికి బాధ్యత వహించే ప్రభుత్వమో, అధిక ప్రాధాన్యమంటే ఎంత ప్రాధాన్యమో, అసలు అది ఎప్పుడిస్తారో ఏదీ స్పష్టంగా లేదు. కానీ బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేసి ప్రభుత్వానికి తన మద్దతు ప్రకటించింది. అలా ఇద్దరు నాయకులదీ చెరొకదారీ కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడిపోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. 1920 ఆగస్టు 1వ తేదీన బొంబాయిలో 64 ఏళ్ల వయసులో బాలగంగాధర్ తిలక్ స్వర్గస్తులయ్యారు.

# ఏఐ హబ్‌గా భారత్....

బెంగళూరు, జూలై 22,

ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉత్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షిణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని




రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ఫ్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టావ్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ ఆదుకుంటున్నారు.. అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జిడిపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# ఏటీసీల్లో కొత్త కోర్సులు

హైదరాబాద్, జూలై 22,

తెలంగాణలో యువతకు నైపుణ్య శిక్షణ కోసం అధునాతన సాంకేతిక కేంద్రాల ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు ఉండాలని, జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూడు దశల్లో ఏటీసీల అభివృద్ధి జరుగుతుందని, మొదటి రెండు దశల్లో 49 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు.తెలంగాణ యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ( ఏటీసీ ) ఏర్పాటు, పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా ఏటీసీలను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. మూడు ఫేజ్‌ల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీ ఏర్పాటు చేసి ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించే కోర్సులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలని, ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.రాష్ట్రంలో మూడు ఫేజ్‌లలో ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3గా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ఫేజ్ -1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేస్తున్నామని.. వాటి పురోగతిపై ఈ సమీక్షలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫేజ్ - 1, ఫేజ్ - 2లో ఇప్పటి వరకు 49 అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు.ఏటీసీల ఏర్పాటుకు అధికారులు యుద్ధ ప్రాతిపదకను పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏటీసీ ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలంటూ అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు.గిగ్ వర్కర్స్ పాలసీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిగ్ కార్మికులకు ప్రతిపాదిత పాలసీని అధికారులు రేవంత్ రెడ్డి వివరించారు. వీళ్ల కోసం అధికారులు ఒక చట్టబద్ధమైన గుర్తింపు అంశాలన్ని పాలసీలో ప్రతిపాదించారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ కార్మికుల పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు. గిగ్ వర్కర్స్ సమాచారం మొత్తం ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలంటూ సీఎం సూచించారు.

# తాండూరు లో భారీ వర్షం

తాండూరు జూలై 22,

తాండూరు నియోజకవర్గం ఓ లో నిన్నటి సాయంత్రం నుండి నేటి ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి తాండూరు నియోజకవర్గం లోని పలు లోతట్టు ప్రాంతాలాన్ని జలమమాయ్యాయి. మరో వైపు తాండూరు పట్టణంలో పర్వహించే చిలుకవాగు కబ్జా లకు గురి కావడంతో ప్రతి సారి వర్షం కురిసిన వెంబడే వరద నీరు రోడ్ల పై ప్రవహించి పలు కాలనీ లలో నీరు చేరుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా చిలుక వాగు కబ్జా కు గురికావడం తో తాండూరు హైదరాబాద్ రోడ్డు మార్గం బూరుద నీటితో నిండుకుంది. హైదరాబాద్ వైపు వేళ్ళు వాహనాలు బూరుద నీటిలో కొట్టుకుపోయాయి. అలాగే మిత్ర నగర్, గ్రీన్ సిటీ, మార్కండేయ కాలనీ లు తదితర కాలనీలు లలో వరద నీరు చేరుకొని కాలనీ వాసులు బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది.

దీనికి అంతటికి కారణం చిలుకవాగు కబ్జా కు గురికావడం ఒకవైపు అయితే పలు కాలనీ లలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం ఇందుకు కారణం. ప్రజలు దీని పై భారీగా విమర్శలు చేస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల కంటే ముందే తిరుపతిలో సక్సెస్ వేడుకలు

తిరుపతి జూలై 22,

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు జనసైనికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హరిహర వీరమల్లు సినిమా. ప్రపంచవ్యాప్తంగా రేపు విడుదల కానున్న హరిహర వీరమల్లు సినిమా సక్సెస్ కంటే ముందు తిరుపతిలో సక్సెస్ వేడుకలు నిర్వహించుకుంటున్నారు. అభిమానులు జనసైనికులు తిరుపతిలోని జ్యోతి పూలే విగ్రహం నుండి గ్రూప్ థియేటర్ వరకు 500 బైక్ తో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మీడియాతో తిరుపతి జనసేన టౌన్ ప్రెసిడెంట్ రాజారెడ్డి మాట్లాడుతూ హరిహర వీరమల్లు సినిమా ఆపాలని ఎన్ని కుట్రలు కుసంతాలు చేసిన రేపు ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్నాడు తో తిరుపతిలో సక్సెస్ వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఎవరైతే మొరిగారో పవన్ సినిమా ఆపాలని వాళ్ళందరికీ ఫ్రీ షో వేసి చూపిస్తామని తెలిపారు.

## మంచిర్యాల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు అస్వస్థత

మంచిర్యాల జూలై 21,

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల సిబ్బంది పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురికాగా తల్లిదండ్రులకు సమాచారం అందికపోవడంతో తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## హాస్టల్ బాలికలను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్

నారాయణఖేడ్ జూలై 21,

నారాయణఖేడ్ పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ శారద కుమారుడు రాజేష్ తమను వేధిస్తున్నాడని విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. రాజేష్ తమను అసభ్యకరంగా తాకుతున్నాడని హాస్టల్ సిబ్బందికి ఫిర్యాదు చేస్తే.. అన్న లాంటి వాడే ఏం అవ్వదు అంటూ తిరిగి బాలికలను హాస్టల్ సిబ్బంది తిట్టారని ఆరోపించాఉరు.

రాజేష్ ప్రవర్తన పట్ల తన తల్లి శారదకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాలికలు ఆందోళనకు దిగారు. తనను ఎవరూ ఏమి చేయలేరని ప్రభుత్వం మాదేనని రాజేష్ అసభ్య పదజాలంతో దూషిస్తాడని విద్యార్థినులు ఆరోపించారు. తమను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## వరంగల్ లో 24 ఫ్లోర్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

వరంగల్, జూలై 22,

వరంగల్‌లో సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోంది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ.1,150 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి 2026 డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. ఇందులో 2 వేల పడకలు ఉంటాయి. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఉచితంగా లభించనున్నాయి. ఒకప్పుడు గవర్నమెంట్ హస్పిటల్ అంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుండేవి పరిస్థితులు. అయతే ప్రభుత్వాల చొరవ వల్ల ఈ పరిస్థితి మారుతోంది. నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. కొన్ని చోట్ల అధికారులు, వైద్యుల కృషి వల్ల ప్రైవేటు ఆస్పత్రిలో కన్నా మంచి సేవలు, సదుపాయాలు కలిగి ఉంటున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల కోసం ఏకంగా 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడం కోసం.. 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న ఈ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని వచ్చే సంవత్సరం అనగా 2026, డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వచ్చే డిసెంబరు నెలాఖరులోపు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం వరంగల్ కలెక్టర్ ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనేక అంశాలపై చర్చించారుకొత్తగా నిర్మిస్తున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలోని 24 అంతస్తులను.. వైద్య విభాగాల వారీగా కేటాయించారు. వేర్వేరు అంతస్తుల్లో.. వేర్వేరు వైద్య విభాగాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఏమేం కావాలో నివేదిక తయారు చేసి.. జులై నెలాఖరులోగా అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అంతస్తుల వారిగా కేటాయింపులు ఇలా..

ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ కింద బేస్‌మెంట్ ప్రాంతంలో మెడికల్ ఆంకాలజీ అనగా క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యవసర విభాగం, వృద్ధుల ఓపీ సేవలు, ఐసీయూ, ఫార్మసీ, సీటీ స్కాన్, న్యూబర్న్, లేబర్, మెడికల్ ఐసీయూ, ఆర్ఐసీయూ, ట్రామా ఐసీయూ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, జనరల్ సర్జరీ, కలర్ డాప్లర్,ఆర్థోపెడిక్ విభాగాలు రానున్నాయి.1వ అంతస్తులో: ఈఎన్‌టీ, రుమటాలజీ, ఓపీ సేవలు, డెర్మటాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, ఎండోస్కోపి, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, డీఎస్ఏ, డెమో రూంలకు కేటాయించారు.2వ అంతస్తులో: పిల్లల ఈఎన్ఆర్ అత్యవసర విభాగం, ఐసీయూ వార్డులు, నియోనాటల్ కేర్ యూనిట్‌కు కేటాయించారు.3వ: ఐవీఎఫ్(సంతాన సాఫల్య కేంద్రం) వార్డు, ఆర్ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు (సుమారు 10 వరకు).4వ: ఈఎన్‌టీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు5వ: డెంటల్ వార్డులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్(బీఎంటీ) యూనిట్, జనరల్ సర్జికల్ డెమో, జనరల్ మెడిసిన్‌కు కేటాయించారు.6వ: ఆర్థోపెడిక్, ఎమర్జెన్సీ వార్డు7వ: ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలు8వ: ఒబెసిటీ, గైనాకలజీ, ఈఎన్‌టీ, పీడియాట్రిక్ వార్డు,9వ: మెడికల్ ఆంకాలజీ, శ్వాసకోశ వ్యాధులు, సర్జికల్ వార్డు10వ: ప్లాస్టిక్ సర్జరీ, డెర్మటాలజీ11వ: ఎండో క్రైనాలజీ, వృద్ధులు, రోగనిరోధక వ్యవస్థను కోల్పోయిన వారికి, మానసిక, డ్రగ్స్ అలవాటు బారినపడిన వారి చికిత్స వార్డులు.

# ఈ ఆగస్టు 5 ఏం చేస్తారో...

న్యూఢిల్లీ, జూలై 21,

మోదీ 3.0 ప్రభుత్వం 2025 సంవత్సరానికి సంబంధించిన వర్షాకాల పార్లమెంటు సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21, 2025 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాలు గతంలో ఎన్నడూ లేని విధంగా 21 రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సమావేశాలు రాజకీయ, భద్రతా, చట్టసభా దృష్ట్యా అత్యంత కీలకమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు ప్రధాన పరిణామాలు దేశ రాజకీయ వాతావరణంలో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి:.. ఒకటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సందర్శన, రెండోది ఆగస్టు 5న పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లు.ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హఠాత్తుగా ఢిల్లీకి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశాలు, ముఖ్యంగా అమిత్ షాతో గంటసేపు, మోదీతో రెండుసార్లు జరిగిన చర్చలు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్శన రాష్ట్రంలోని రాజకీయాల గురించా.. లేక భద్రతా అంశాలా.. లేక సమావేశాల్లో చర్చించబడే కీలక బిల్లులకు సంబంధించిన సన్నాహాలై ఉండవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్, భద్రతా ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది. ఈ డ్రిల్ దాడులు లేదా ముట్టడి వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సన్నద్ధతను పరీక్షించే లక్ష్యంతో నిర్వహించబడింది.ఆగస్టు 5 ఎన్డీఏ ప్రభుత్వానికి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన తేదీ. 2019లో ఆర్టికల్ 370 రద్దు, 2020లో రామమందిర భూమిపూజ వంటి కీలక సంఘటనలు ఈ రోజున జరిగాయి. ఈ సంవత్సరం ఆగస్టు 5న మరో కీలక బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఊహాగానాలు సాగుతున్నాయి. 'ఒకే దేశం ? ఒకే ఎన్నిక' లేదా ఇండియన్ సిటిజన్‌షిప్ యాక్ట్ వంటి బిల్లులు ప్రవేశపెట్టబడవచ్చని అంచనాలు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం తన నిర్ణయాలను రహస్యంగా ఉంచి, ఊహించని విధంగా ప్రకటించడంలో పరిచయస్తుడు కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.ఇదిలా ఉంటే ప్రతిపక్షాలు సమావేశాలను స్తంభింపజేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన, ఆపరేషన్ సిందూర్‌లో యుద్ధ విమానాల నష్టం, ఆపరేషన్ ఆపివేత కారణాలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధ నిలిపివేత సూచనలపై స్పష్టత కోరుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయాలపై వాడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. ఇది సమావేశాల సాఫీగా సాగే అవకాశాలను సవాలు చేస్తుంది.ప్రభుత్వం ఈ సమావేశాల్లో 15 బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. వీటిలో 8 కొత్త బిల్లులు, 7 పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్?2025 బిల్లు వంటి కొన్ని బిల్లులపై ఇప్పటికే చర్చ జరుగుతోంది. అయితే, ఆగస్టు 5న ప్రవేశపెట్టబడే బిల్లు దేశ రాజకీయాలను మర్చేదిగా ఉంటుందన్న ఊహాగానాలు సాగుతున్నాయిఈ సమావేశాలు కేవలం చట్టసభా కార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాకుండా, దేశ రాజకీయ, భద్రతా వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ పర్యటన, పార్లమెంట్ వద్ద మాక్ డ్రిల్ వంటి సంఘటనలు భద్రతా ఆందోళనలను సూచిస్తున్నాయి. అదే సమయంలో, ప్రతిపక్షాల ఆందోళనలు, కేంద్రం యొక్క రహస్య నిర్ణయాలు ఈ సమావేశాలను ఉత్కంఠభరితంగా మార్చాయి.

=============

# 24 లక్షల కోట్ల డిజిటల్ లావాదేవీలు

న్యూఢిల్లీ, జూలై 21,

ప్రపంచ ఆర్థిక శక్తిగా అమెరికాకు పేరు ఉంది. రెండవ స్థానంలో చైనా ఉంది. మూడో స్థానంలో జర్మనీ కొనసాగుతోంది.. నాలుగు స్థానంలో ఇండియా ఉంది. తొలి మూడు దేశాలకు సాధ్యం కానిది.. ఆ మూడు దేశాలు చేయలేనిది భారత్ చేసింది. చేయడం మాత్రమే కాదు సరి కొత్త చరిత్ర సృష్టించింది.. ఆ మూడు దేశాలు కలలో కూడా ఊహించని అద్భుతాన్ని చేసింది.డిజిటల్ లావాదేవీలలో దూసుకుపోతోంది. ఫైవ్ స్టార్ హోటల్ నుంచి మొదలు పెడితే కూరగాయల దుకాణం వరకు ప్రతి లావాదేవీ కూడా అంతర్జాలం లోనే జరిగిపోతుంది. అరుదుగా మాత్రమే నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. మనదేశంలో జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు యూపీఐ ద్వారా జరిగాయి అంటే.. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది. గత ఏడది జూన్ నెలతో పోల్చి చూస్తే ఇది 32 శాతం అధికమని తెలుస్తోంది. "వ్యక్తిగత.. చిన్నచిన్న వ్యాపారులకు డిజిటల్ చెల్లింపు అనేది ఆర్థిక సాధనంగా మారింది. వారి వ్యాపారాలు డిజిటల్ విధానంలోనే సాగుతున్నాయి. ఇవన్నీ కూడా వారి ఆర్థికముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. చెల్లింపుల విధానం మారడం వల్ల వ్యాపారాలు కూడా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని'' అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది.మనదేశంలో కోవిడ్ కంటే ముందు డిజిటల్ విధానంలో చెల్లింపులు ఒక స్థాయి వ్యక్తులకు మాత్రమే పరిమితమయ్యేవి. కానీ కోవిడ్ తర్వాత ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. డిజిటల్ చెల్లింపులు అనేవి అన్ని రంగాలకు విస్తరించాయి. కనీవినీ ఎరుగని రీతిలో చెల్లింపుల స్థాయి పెరిగిపోయింది. అందువల్లే ఈ స్థాయిలో లావాదేవీలు జరుగుతున్నాయి.. ప్రభుత్వం కూడా డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేస్తున్న నేపథ్యంలో.. ఆర్థిక లావాదేవీలు మరింత పెరిగిపోతున్నాయి. అందువల్లే ప్రజలు చెల్లింపుల కోసం మరో మాటకు తావు లేకుండా యూపీఐ విధానాన్ని ఎంచుకుంటున్నారు. అయితే ఏడాది వ్యవధిలోనే 32 శాతం డిజిటల్ లావాదేవీలు పెరిగాయంటే.. భవిష్యత్ కాలంలో ఈ శాతం మరింత పెరుగుతుందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు.ఆర్థికంగా శక్తివంతమైన తొలి మూడు దేశాలలో ఆన్లైన్ లావాదేవీలు అంతంత మాత్రమే సాగుతున్నాయి. ఇప్పటికీ ఆ దేశాలలో కొంతమంది ప్రజలకు ఆన్లైన్ లావాదేవీల మీద అవగాహన లేదు. అవగాహన కల్పించే ప్రయత్నాలను అక్కడ ప్రభుత్వాలు చేయడం లేదు. అక్షరాస్యతపరంగా ఆ మూడు దేశాలు మనకంటే మెరుగ్గానే ఉన్నప్పటికీ ఆర్థిక అక్షరాస్యత విషయంలో మాత్రం వెనుకబడే ఉన్నాయి. ఇప్పటికీ ఆదేశాలలో చెల్లింపులు నగదు ద్వారానే సాగుతున్నాయి.. డిజిటల్ విధానంలో చెల్లింపుల వల్ల ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన ఉంటుంది. మోసాలకు ఆస్కారం ఉండదు. పారదర్శకతకు పెద్దపీట వేయడం వల్ల అవకతవకలకు అవకాశం ఉండదు.

# ఈటెల వర్సెస్ బండి

## లైట్ తీసుకున్న అధిష్టానం

హైదరాబాద్, జూలై 22,

తెలంగాణ బీజేపీ లో ఇద్దరు నేతల మధ్య పోరు పార్టీలో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటికీ పార్టీలో పెద్దలు మాత్రం మౌనం వహిస్తున్నారు. అందుకు కారణాలు ఏమి ఉంటాయెానని రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు.భారతీయ జనతా పార్టీ కి ఒక స్పష్టమైన వ్యూహం ఉంటుంది. బలమైన అధిష్టానం, కోర్ కమిటీ ఆ పార్టీని ముందుకు నడిపిస్తుంది. అధిష్టానం ఏ విధమైన నిర్ణయం తీసుకున్న కట్టుబడి



ఉండే కట్టుప్పలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ అధిష్టానానికి తలొగ్గి నడిచే వారికి, వారి సూచనలు పాటిస్తూ, వారు అనుసరించే వ్యూహంలో భాగంగా తీసుకునే కఠినమైన నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అలాంటి వారికి ఏ సందర్భంలో ఏ అవకాశం, పదవి ఇవ్వాలని నిర్ణయాలు ఉంటాయి. అవి అర్థం చేసుకొని పార్టీలో నిలదొక్కుకుని నడిచే వారికి మాత్రం సమయం, సందర్భం బట్టి అవకాశం కల్పిస్తారు. వాటిని చక్కగా ఉపయోగించుకునే వారు ఆ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదుగుతారనేది నిర్వివాదాంశం.ఒక సామాన్య కార్యకర్త ఏబీవీపీలో పనిచేసి కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ను అధిష్టానం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వడం, పరాజయం పాలైన ఆయనకు వెంటనే ఎంపీ గా మరో అవకాశం కల్పించి గెలిపించుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించలేదు. కనీసం ఆ నిర్ణయంపై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదు. అదే ఆయన్ను ఆ ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడినా, రెండోసారి ఎంపీ గా పోటీ చేసి గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా నియమించింది. పార్టీ ఒక కార్యకర్తను నాయకునిగా ఎలా తీర్చిదిద్దుతుందో బండి రాజకీయ ప్రస్తానం చూస్తే అవగతమౌతుంది.ఏడుసార్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా హుజులారాబాద్ నుంచి ఎన్నికైన ఈటల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు కుడిభుజంగా నడిచి పార్టీని ఆడుకున్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. 2014 లో మొదటిసారి రాష్ట్ర కేబినెట్ లో నెంబర్ 2 స్థానంలో ఉన్న ఆయన్ను రెండోసారి ఎన్నికల అనంతరం పొమ్మనలేక పొగపెట్టారు. ముక్కుసూటిగా వ్యవహరించే ఈటల పార్టీలో జరిగే పరిణామాలపై స్పష్టంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒక వర్గానికి కంటగింపయ్యారు. కేటీఆర్ ను సీఎం చేయాలనే విషయంలో ఈటల ఒక టీవీ చానెల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టేశాడు. అదే ఆయనను పార్టీ నుంచి పంపించేందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కానీ పార్టీ నుంచి బయటికొచ్చిన ఆయన కాంగ్రెస్ లో చేరుతాడని ఊహించారు. కమ్యూనిస్టు భావజాలం గల ఈటల బీజేపీ లో చేరడం, ఆ పార్టీలో ఆశ్చర్యానికి గురిచేశాయి. తదుపరి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి తన సత్తా చాటుకున్నాడు. ఆ సమయంలో తన వెంట నడిచే అనుచరగణం పూర్తిగా బీజేపీలో చేరడంతో హుజురాబాద్ పరిధిలోని మండలాల్లో బీజేపీకి బలమైన నాయకత్వంతో ముందుకు నడిచింది. కానీ అక్కడ ఇదివరకే పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు, ఈటల తో చేరిన నాయకులకు మధ్య మాత్రం సయోధ్య కొరవడింది. దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యక్షంగా పడింది. రెండు ప్రాంతాల్లో పోటీ చేసి ఓడిన ఈటల తన ఓటమికి కారణాలను తెలుసుకునే సమయంలోనే మల్కాజ్ గిరి ఎన్నికలలో ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. కానీ తన రాజకీయ ప్రస్థానానికి వేదికగా నిలిచిన హుజురాబాద్ లో అనుచరులు ఎదుర్కొంటున్న సమస్యలు వారు నేరుగా వచ్చి తెలిపేవరకు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. పార్టీ వ్యవహారాల్లో తలమునకలై ఉన్న సమయంలో సొంత నియోజకవర్గంలో విపరీత పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ముందున్న ఈటల ను కాదని రాంచందర్ రావు ను ఎంపిక చేయడం వెనుక కథ ఏదైనా కుట్ర కోణం దాగుందని భావించారు. ఒకవైపు సొంత నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా ఒక ప్రచారం జరగడం, మరోవైపు తాను అనుకున్న స్థాయిలో పార్టీ గుర్తించినట్లు ఈటల భావించడంతోనే పరోక్షంగా ఒక నాయకుడిని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఆ మాటలు కేంద్ర మంత్రి బండిని ఉద్దేశించి అన్నారని జరిగిన ప్రచారంతో, ఈ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని బండి తన అనుచర గణానికి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో ఈటల ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడంపై కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహారాలను బహిరంగంగా ప్రస్తావించడం బీజేపీ సీరియస్ గా తీసుకుంటుంది. పార్టీలో ఎన్ని వర్గాలున్నా, బయటికి మాత్రం అందరూ సమష్టి గా ముందుకు వెళ్లాలని, ఏ మనస్పర్థలు ఉన్నా అంతర్గతంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలని పార్టీ సూచిస్తుంది. అయితే వీరిద్దరి ఎపిసోడ్ ను పార్టీ ఏవిధంగా చూస్తుందో, వారు నిర్ణయం తరువాతే తెలుస్తోంది.

## హరీష్ కు సోషల్ మీడియాలో కౌంటర్లు మాకో ఎకరం ఇప్పించాలంటూ రిక్వెస్టులు

హైదరాబాద్, జూలై 22,

రాజకీయాలన్నాక మాటలు మాట్లాడితే సరిపోదు. వాస్తవ పరిస్థితులు చెప్పాలి. కానీ తమ పార్టీ ప్రయోజనాలను, ప్రత్యర్థులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలంటే బురద చల్లడం ఒక్కటే మార్గం. తాము చెప్పిన మాటలు వంద మందిలో పది మంది అయినా నమ్ముతారని కావచ్చు. తాజాగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేసిన కామెంట్స్ కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఆంధ్రప్రదేశ్ లో పది ఎకరాల భూమి వచ్చేదని, కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి, అక్కడ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సీన్ రివర్స్ అయిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎకరా భూమి అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాల భూమి వస్తుందని హరీశ్ రావు అన్నారు. ఈ అకౌంట్ వెనుక ఉంది ఎవరో తెలుసా? నాడు చంద్రబాబు కూడా... అయితే 2019 నుంచి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లోనూ అక్కడ ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు ఇదే మాట మాట్లాడారు. ఏపీలో నాలుగు ఎకరాల



భూమి అమ్మితే తెలంగాణలో ఎకరం భూమి వస్తుందని పదే పదే ఆయన ఎన్నికల ప్రచారంలోనూ పదే పదే చెప్పారు. అయితే హరీశ్ రావు తెలంగాణలో ఎక్కడ భూముల ధరలు తగ్గాయో చెప్పాలని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో భూముల ధరలు ఎక్కడ పెరిగాయో చెప్పాలని, అలాగే తెలంగాణలోనూ తగ్గిన భూముల ధరలు ఎక్కడో చెప్పాలన్నారు. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం స్తబ్దుగా ఉన్న సమయంలోనూ హైదరాబాద్ లో భూముల ధరలు ఏమాత్రం తగ్గలేదని చెబుతున్నారు.అలాగే తెలంగాణలోనూ మారుమూల ప్రాంతాల్లో భూముల ధరలు ఏమాత్రం తగ్గలేదని, కేవలం ప్రచారం చేసినంత మాత్రాన జనం నమ్మరని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు. దమ్ముంటే తమ సవాల్ కు సిద్ధం కావాలని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో పది ఎకరాల భూమిని అమ్ముదామని, ఇక్కడ ఆ సొమ్ముతో కనీసం రెండు ఎకరాలు కొంటే తాము పదవులకు రాజీనామా చేస్తామని ఛాలెంజ్ చేస్తున్నారు. హరీశ్ రావు ఊదర గొట్టే మాటలు మానుకోవాలంటూ హెచ్చరిస్తున్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో కంటే ఇప్పుడు భూముల ధరలు రెట్టింపయిన విషయాన్ని మీకు అత్యంత సన్నిహితులైన రియల్ ఎస్టేట్ వ్యాపారులన కనుక్కోవాలంటూ సోషల్ మీడియాలో సవాల్ విసురుతున్నారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి రావూరి శ్రీనివాసులు నాయుడు పదివేల రూపాయలు విరాళం



నెల్లూరు, భారత శక్తి ప్రతినిధి, జూలై 22:నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చెమిడి దపాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి గుడ్లూరు వాస్తవ్యులు రావూరి శ్రీనివాసులు నాయుడు, రాధా రాణి దంపతులు 10 వేల రూపాయల విరాళం అందజేశారు. మంగళవారం ఆలయం నిర్మాణ ప్రాంగణంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు కు ఫోన్ పే ద్వారా ఆ మొత్తాన్ని పంపారు. ఈ సందర్భంగా శ్రీరామ కోటి వ్రాసే పుస్తకాలను, హనుమాన్ చాలీసా పారాయణ పుస్తకాలను ఆ దంపతులకు అందజేశారు. విరాళం అందించిన శ్రీనివాసులు నాయుడు, రాధారాణి దంపతులకు ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న సహిత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్టు తరపున హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యవర్తిత్వంతో న్యాయ వివాదాల పరిష్కారం:సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్.




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలీ, జూలై 22 (భారతశక్తి ): మధ్యవర్తిత్వం ద్వారా వివిధ పౌర కుటుంబ, సంబంధిత వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడమే లక్ష్యంగా మధ్యవర్తిత్వం కార్యక్రమం నిర్వహించ బడుతోందని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, రాజన్న సిరిసిల్ల అధ్యక్షురాలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి పి. నీరజ సూచనల మేరకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమం కోసం సిరిసిల్ల, వేములవాడ యొక్క ఆసక్తిగల న్యాయవాదుల జాబితాను తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ కు పంపడం జరిగిందని కార్యదర్శి రాధిక జైస్వాల్ తెలిపారు.ఈ సందర్భంగా కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కోర్టులో నడిచే ఖర్చు,సమయం, మానసిక ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు.ఇరు పక్షాల సమ్మతితో నిపుణుల ద్వారా సమస్య పరిష్కారం పొందే అవకాశమిది అని అన్నారు.ఈ మధ్యవర్తిత్వం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లాలోని కక్షిదారులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కోరారు.

## గ్రంథాలయ చైర్మన్ కు పాఠకులు సన్మానం



ములుగు జిల్లా ప్రతినిధి, జులై 22 (భారత శక్తి) : జిల్లా కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా గ్రంథాలయం అభివృద్ధికి నోచుకోక అవస్థలు పడుతున్న మహిళ పాఠకులకు టాయిలెట్స్ తో పాటు నూతనంగా గ్రంథాలయాన్ని నిర్మించి గొప్ప మనస్సు చాటుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ను ములుగు జిల్లా గ్రంథాలయ మహిళా పాఠకులు, సిబ్బంది శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వస్తున్న వారికి వివిధ కాంపిటీషన్ పరీక్షల కోసం జిల్లా గ్రంథాలయ కేంద్రంలో పురుషులకు,మహిళలకు ప్రత్యేకంగా ఆధునిక పద్ధతిలో మరుగుదొడ్లు నిర్మించినందుకు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ కు, సహకరించిన మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 22: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖ రాష్ట్రంలో వర్షాలు రేషన్ కార్డుల పంపిణీ సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి కలెక్టర్లకు వివిధ అంశాలపై చేపట్టవలసిన చర్యల గురించి తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. భారీ వర్షాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించడానికి డిజాస్టర్ మేనేజ్మెంట్ సేవలు వినియోగించుకోవాలి. జిల్లాలలో వర్షపాతం గురించి ముందే తెలుసుకొని మూడు గంటల ముందు వర్షపాతం అధికంగా గల ప్రాంతాల్లో తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. వర్షం గురించి కమాన్ కంట్రోల్ యూనిట్ ద్వారా పర్యవేక్షణ చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగుపాటు ప్రమాదాల జాగ్రత్తలు తీసుకోవాలి. సీజనల్ వ్యాధుల నివారణ నియంత్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు సూచించడం జరిగింది. దీనిలో భాగంగా దోమల నివారణ గురించి నీటి నిలువలు లేకుండా చూడడం గురించి వర్షాల వల్ల వ్యాప్తి చెందే వ్యాధుల గురించి యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏరియా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రిలో సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందరూ అందుబాటులో ఉండేలాగా తగిన చర్యలు చేపట్టాలి, అలాగే జిల్లా కలెక్టర్లు ఇట్టి ఆసుపత్రులను వైద్యుల యొక్క హాజరును పర్యవేక్షించడానికి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి, కలెక్టర్ల ద్వారా చేయు ఆకస్మిక తనిఖీలు పర్యటన వివరాలు పర్యవేక్షించడానికి రాష్ట్రస్థాయిలో అధికారులను ఏర్పాటు చేసి వారి ద్వారా రోజువారి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామీణ, మండల స్థాయిలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి, నీటిపారుదల శాఖను ఉద్దేశించి వాటర్ మేనేజ్మెంట్ సరిగ్గా చేయాలి, వర్షాలను దృష్టిలో ఉంచుకొని వాటర్ మేనేజ్మెంట్ పకడ్బందీగా చేయవలెను అని సూచించడం జరిగింది. వ్యవసాయ శాఖకు సంబంధించి ఎరువుల కొరత లేకుండా చూడాలి, కృత్రిమ ఎరువుల కొరత సృష్టించకుండా తగిన చర్యలు చేపట్టాలి అని సూచించారు. జిల్లా కలెక్టర్లు వారి వారి జిల్లాల్లో ఎరువుల దుకాణాల వద్ద ప్రతిరోజూ స్టాక్ పరిస్థితిని నోటీసుబోర్డుల ద్వారా ప్రదర్శించవలెను ఇట్టి స్టాక్ పరిస్థితిని కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించాలి. ప్రభుత్వం ద్వారా సరఫరా చేస్తున్న సబ్సిడీ యూరియాను వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర వ్యవసాయేతర అవసరాలకు వాడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది, కనుక ఇట్టి విషయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించేలా తగిన చర్యలు చేపట్టాలి, రేషన్ కార్డుల పంపిణీ విషయమై ఇప్పటివరకు 7 లక్షల పై చిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా పంపిణీ





వ్యవస్థ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఈనెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు పూర్తి చేయాలి. అన్ని మండల కేంద్రాల్లో నియోజకవర్గాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలి, ఇట్టి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా మంత్రులు నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొనేలా తగిన ఏర్పాట్లు చేయాలి అని సూచించారు. దీనికోసం ప్రతి మండలానికి ఒక అధికారిని కేటాయించి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేటట్లు చూడాలి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రుల పర్యవేక్షణలో ఇట్టి రేషన్ కార్డుల పంపిణీ జరగవలెను. లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందేలా తగిన చర్యలు చేపట్టవలెను.. భారీ వర్షాల వల్ల ఏమైనా ఆస్తి నష్టం ప్రాణ నష్టం రైతులకు ఏమాత్రం నష్టం కలిగిన సంబంధిత అధికారుల అధికారుల పైన చర్యలు చేపట్టబడును, అని ముఖ్యమంత్రి హెచ్చరించడం జరిగింది. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి జారీ చేసిన ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గల ఎరువుల డీలర్ల యొక్క పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీకి మండలాల వారీగా కార్యక్రమాలు ఏర్పాటు చేసి నియోజకవర్గ శాసనసభ్యుల ద్వారా ఇట్టి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సూచించడం జరిగింది. జిల్లాలో యూరియా వ్యవసాయ అవసరాలకు కాకుండా వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తున్న వారిని గుర్తించి వారిపై తగిన చర్యలు చేపట్టడానికి, యూరియా పంపిణీ పకడ్బందీగా జరగడానికి మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అడిషనల్ కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించేలా ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలి: శానంపూడి సైదిరెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై22:నల్గొండ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే మరియు బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గ్రామ గ్రామాన నిధులు కేటాయిస్తూ ఏ విధంగా అభివృద్ధి చేస్తుందో,కార్మికులకు కర్షకులకు ఉపాధి హామీ కూలీలకు కేంద్రం నిధులు ఇచ్చి మరీ అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించేలా ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలన్నారు.

## రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఎస్ఐ)రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు: జిల్లా ఉపాధ్యక్షుడు మీసాల వీరబాబు.

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 22:రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో నెలకొన్న సమస్యలను




పరిష్కరించాలని, ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఎస్ఐ) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

మంగళవారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి వై ఎఫ్ ఐ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు మాట్లాడుతూ డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని స్థానికంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు బంద్ కి సహకరించాలని అన్నారు.అదే విధంగా ప్రయివేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని అనేక ఏండ్లుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేశాయని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు.

రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిలేకపోవడం వల్లే విద్యారంగం కుంటుపడిందని తెలిపారు పెండింగ్ లో ఉన్న రూ. ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను కల్పించాలనీ, నిధులను కేటాయించాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని తెలిపారు.ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి.

ఎన్ ఈ పి -2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్,పట్టణ కమిటీ సభ్యులు పవన్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేకరి నరేంద్రకుమార్‌కి పశ్చిమ నియోజకవర్గ జర్నలిస్టుల పరామర్శ



విజయవాడ, జూల్కై 22(భారత శక్తి): గత 15 ఏళ్ళుగా పలు ఎలెక్ట్రానిక్ మీడియాల్లో పనిచేసి ఇటీవలే ప్రజాశక్తి దినపత్రికలో విలేకరిగా చేరి అనంతరం యాక్సిడెంట్‌కి గురైన సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నరేంద్ర కుమార్‌ని పశ్చిమ నియోజకవర్గంలో నివాసం ఉండే పలువురు సీనియర్ జర్నలిస్టులు మంగళవారం ఉదయం పరామర్శించారు. భవానీపురంలోని ప్రియదర్శిని కాలనీలో నివాసం ఉంటున్న నరేంద్ర కుమార్‌ని ఎడిటర్ వాయిస్ దినపత్రిక ఎడిటర్ సిహెచ్.రమణారెడ్డి, ప్రజాభీష్టం దినపత్రిక ఎడిటర్ ఎంవి సుబ్బారావు, పీపుల్ వాయిస్ పత్రిక ఎడిటర్ షేక్ నాగూర్, జనజ్వాల పత్రిక బ్యూరో డి.శ్రీనివాస్, డెల్టా న్యూస్ పత్రిక ఎడిటర్ ఎస్.గంగరాజులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా తనకి యాక్సిడెంట్ జరిగి రెండు చేతి ఎముకలు విరిగిన విషయాన్ని అతను జర్నలిస్టుల బృందానికి వివరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల బృందం తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అభిమానంతో తన ఇంటికొచ్చి పరామర్శించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## సంగారెడ్డి లో ఐటి 2.0 తపాలా సేవలను ప్రారంభించిన పోస్టల్ ఎస్పీ శ్రీహరి



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, జూలై 22: సంగారెడ్డి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రధాన తపాలా కార్యాలయం లో అధునాతనమైన నూతన తపాలా పరిజ్ఞానం ఐటి 2.0 సేవలను సంగారెడ్డి డివిజనల్ పోస్టల్ ఎస్పీ శ్రీహరి మంగళవారం నాడు ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో నూతన సేవలకు శ్రీకారం చుట్టారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మెరుగైన సేవలను తపాలా శాఖ ఖాతాదారులకు అందించడమే పోస్టల్ శాఖ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు . డిజిటల్ సేవలను అందిపుచ్చుకొని వాటిని ఖాతాదారుల ముంగిట్లోకి చేరవేయడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా శాఖ ఎప్పటికప్పుడు మారుతూ సులభతరమైన సేవలను ఖాతాదాలకు అందిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్కెట్లో అతి తక్కువ ధరకు సేవలను అందించే ఏకైక డిపార్ట్మెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ అని కొనియాడారు. అనంతరం స్వయంగా తానే ఒక మనీ ఆర్డర్ ను బుక్ చేసి క్యూఆర్ ద్వారా నగదును చెల్లించి కౌంటర్లో రసీదును తీసుకున్నారు. పోస్ట్ ఆఫీస్ ను అందంగా అలంకరించిన తపాల సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ సావిత్రి, హెడ్ క్వార్టర్ ఏఎస్పి రఘువీర్, పోస్ట్మాస్టర్ సాయిలు, తపాల సిబ్బంది నాగరాజు ,శ్రీనివాస్ గౌడ్,పరమేశ్వర్ ,రమేష్ ,మొయినుద్దీన్ ,నిషిత ,స్వీటీ ,కీర్తి ,ప్రవీణ్ కుమార్, ప్రణయ సిద్ధార్థ ,వనజ ,ప్రశాంత్, డి.శ్రీనివాస్ , శంకర్,నరేష్, విష్ణు, స్వాతి, ఉమాకాంత్, కుషలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నీ రంగాల్లో ప్రావిణ్యం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

వేములవాడ, జులై 22 (భారత శక్తి ) : మహిళలు అన్నీ రంగాల్లో ప్రావీణ్యం సాధించి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో మహిళా బ్యూటీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేకప్, హెయిర్ పే నిర్వహించిన ఒక్క రోజు సెమినార్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు.తము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అప్ గ్రేడ్ చేసుకుంటూ ముందుకు పోవలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు.

అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు చేయూత ఇస్తుందని పేర్కొన్నారు.

## విద్యార్థులు చదవడం, రాయడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

### విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్.




వేములవాడ,జూలై 22(భారత శక్తి) : పాఠశాలలోని ప్రతి విద్యార్థి చదవడం రాయడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు.ప్రతీ తరగతి గదిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎవరైనా దీర్ఘకాలికంగా పాఠశాలకు గైర్హాజరు అవుతున్నారా అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతు ప్రతీ విద్యార్థికి సక్రమంగా చదవడం, రాయడం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ పైన తయారు చేయాలని ఆదేశించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్యాస్ సిలిండర్ ఇంకా రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో, ప్రహరీ వెంట మొక్కలు నాటించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.విద్యార్థులకు సరిపడా కంటే ఎక్కువగా అందుబాటులో ఉన్న డెస్క్ లను అవసరం ఉన్న ఇతర పాఠశాలలకు పంపించాలని సూచించారు.

## గత పాలకుల నిర్లక్ష్యంలో కాజీపేట కుంటు పడింది.



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై22:గత పాలకుల నిర్లక్షంతో కాజీపేట అభివృద్ధి కుంటు పడింది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సోమిడి జంక్షన్ లో రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న కాజీపేట నుంచి సోమిడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాజీపేట కు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేసిన మేము నేడు అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు.రెండు డివిజన్ నడుమ ఉండే ప్రధాన రహదారి కావడంతో ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో కాజీపేట్ నుంచి సోమీడి వరకు రోడ్డు పనులను చేపట్టామని అన్నారు.గతంలో కొంత మేరకు జరిగిన పనులను ఇప్పుడు పూర్తి స్థాయిలో చేపట్టామని తెలిపారు.నగర అభివృద్ధిలో కార్పొరేషన్,కుడా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సోమిడి జంక్షన్ అభివృద్ధికి రానున్న రోజుల్లో నిధులు కేటాయించి సుందరికరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జీవితం పై విరక్తి తో గోదావరి నదిలో ఆత్మహత్యా చేసుకోవడానికి వచ్చిన మహిళను కాపాడిన బాసర పోలీసులు.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 22:నిర్మల్ జిల్లా బాసర లో ఆరోగ్యసమస్యల కారణంగా జీవితం పై విరక్తి తో నిజామాబాద్ జిల్లా సిరప్పూర్ మండలానికి చెందిన గంగమణి గోదావరి నదిలో ఆత్మహత్యా చేసుకోవడానికి ప్రయత్నించారు. అది గమనించిన కానిస్టేబుల్ మోహన్ సింగ్,హోంగార్డు గణేష్ లు గంగమణి ని కాపాడారు.అనంతరం బాసర పోలీసులు భర్తతో ఆమెను కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

# సింహగర్జన చేసిన ఉద్యమదీప్తి దాశరథి..

హైదరాబాద్, భారతశక్తి ప్రతినిధి, జూలై 22:'గాయం లలితకళా సృష్టికి సాయం. కవికి గాయకుడికి, చిత్రకారుడికి అదే ధ్యేయం. పరిస్థితులు గుండెను,శరీరాన్ని గాయపరుస్తాయి. అలా గాయపడిన గుండె కళావిర్భావానికి మూలం. కవిత్వం అమృతం వంటిది. దీనిని పుచ్చుకున్నవాళ్లు ఎవ్వరూ మరణించలేదు. మతాలు, రాజకీయాలు మనలను విడగొడతాయి. కవిత్వం మనసులను అతుకుతుంది' అని వ్యాఖ్యానించారు. 'మధ్య యుగాల రాచరిక జులువే నా కవితకు ప్రేరణ. నిజాం తాబేదార్ల హింసాకాండ పెచ్చు పెరిగింది. ఎటు చూచినా దోపిడీలు, గృహదహనాలు, మానభంగాలు. నా హృదయం స్పందించింది. చైతన్యం పెల్లుబికింది' అని ఒక ముఖాముఖీలో చెప్పారు దాశరథి. కవిత్వాన్ని కాలక్షేపం కోసం కాకుండా ఉద్యమానికి, సామాజిక వికాసానికి సాధనంగా ఉపయోగించుకున్న అరుదైన కవి. ఆయన ఉద్యమశీలి. పీడిత జనం కోసం అహరహం తపించారు. ఉద్యమాలను ముద్దాడారు. తనను ఆరాటపెట్టే సమస్య ఏదో ఒకటి ఇతివృత్తంగా ఉండేది. అయితే అది పది మందికీ పనికి వచ్చేదే తప్ప వ్యక్తిగతం కాకూడదని భావించేవారని ఆయన అంతేవాసులు, సహచరులు గుర్తు చేసుకుంటారు. ఆయనే దాశరథి కృష్ణమాచార్యులు. పోరాటం నుంచి కళ పుడుతుందని నమ్మిన వారు. జీవితమే పోరాటమని భావించారు. ఎన్నెన్నో ప్రతికూల శక్తులు, పరిస్థితులపై ఆశావాదంతో పోరాడారు. కాళోజీ నారాయణరావు 'పుట్టుకనీది/చావునీది/బతుకంతా దేశానిది' అని లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ గురించి అన్న మాటలు తన మిత్రుడు దాశరథి పట్ల అక్షర సత్యం అంటారు విశ్లేషకులు.'సమాజం నీకేం ఇచ్చిందనేకంటే సమాజానికి నీవేం ఇచ్చావు' అని ప్రశ్నించు కోవలసివస్తే దాశరథి రెండవ కోవలోకి వస్తారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ విలువైన జీవితాన్ని, జీవనాన్ని త్యాగం చేశారు. ఆయన దృష్టిలో సంసారం కంటే సమాజమే మిన్న. పదిహేనవ ఏటనే 1940లో నల్లగొండకు చెందిన రామానుజమ్మను వివాహ మాడిన ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిజాం పాలనపై ఉద్యమించి జైలుకు వెళ్లారు. ఒకవైపు ఉద్యమం, జైలు జీవితం, మరోవంక అనారోగ్యం. జైలులో కల్తీ, కలుషిత ఆహారం వల్ల ఆరోగ్యం బాగా దెబ్బతింది. శిక్ష ముగిసి ఇంటికి చేరేసరికి అనారోగ్యంతో భార్య కన్నుమూశారు. రాయచూరుకు చెందిన ముడుంబై గోవిందాచార్యులు కుమార్తె లక్ష్మీదేవమ్మ పునర్వివాహమాడారు.చిన్ననాటి నుంచి అన్యాయాన్ని సహించలేని ఆయన జాగీర్దార్లు, భూస్వాముల దురాగతాలకు రగిలిపోయారు. ఆ యువకవి హృదయం అగ్ని గోళమై మండింది. ఆగ్రహం కట్టలు తెంచుకుని 'అగ్నిధార' వర్షించింది. ఆనాటి సాంఘిక, రాజకీయ పరిస్థితుల కారణంగా దాశరథి తెలంగాణ విముక్తి ఉద్యమంలో చేరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతాన్ని ఉద్యమానికి నాందీ చేసుకొని పాలనా విధానంపై మరి కొందరితో కలసి తిరుగుబాటు ప్రకటించారు. కుగ్రామాలు, తండాలు తిరుగాడి నిజాం దమననీతికి వ్యతిరేకంగా కులమత లింగ వర్గ వర్ణ భేదాలకు అతీతంగా ప్రజలను ఏకం చేశారు. పదేళ్లలోపు వయసు (1935)లోనే కలం పట్టి అన్యాయాలపై గళమెత్తిన ఆయన, పదకొండేళ్ల నుంచే పద్యాలు అల్లడం ప్రారంభించారు. ఏడవ తరగతి విద్యార్థిగా ఒక సభలో ఆశువుగా ఇరవై పద్యాలు చెప్పగా, ఆయన ప్రజ్ఞకు మెచ్చిన సభాధ్యక్షులు సుబేదార్ నారాయణరావు 'ఏక్ దిన్ తెలుగుకా శాయర్ ఆజమ్ బనేగా' (ఒకనాడు తెలుగులో ప్రముఖ కవి కాగలడు) అని ఆశీర్వదించారు. 19వ ఏట (1944) వరంగల్‌లో జరిగిన 'ఆంధ్రసారస్వత పరిషత్'వార్షికోత్సవంలో 'ఓ పరాధీన మానవా, ఓపరాని/దాస్యము విదల్చలేని శాంతమ్ము మాని/ తలుపులను ముష్టి బంధాన కలచివైచి/చొచ్చుకొని పొమ్ము, స్వాతంత్ర్యం సురపురమ్ము' అని చెప్పిన పద్యానికి 'సింహగర్జన చేశావు నాయనా!' అని తెలంగాణ వైతాళిక ప్రముఖుడు సురవరం ప్రతాపరెడ్డి అభినందించారు.తెలంగాణ విముక్తి ఉద్యమంలో భాగంగా నిజాంకు వ్యతిరేకంగా రాసిన గేయాలు దాశరథిని మానసికంగా, శారీరకంగా 'గాయ'పరిచాయి. రక్తం ఓడేలా హింసించాయి. అయినా వెరవలేదు, బెదరలేదు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ నిజాం తనను తాను స్వతంత్రుడిగానే ప్రకటించుకున్నారు. తన రాష్ట్రంలో జాతీయ పతాకం ఎగరడానికి వీలులేదని 'ఫర్మానా' జారీ చేయడంతో, గుండె రగిలిన దాశరథి అజ్ఞాతం వీడి'ముసలి నక్కకు రాచరికంబు దక్కునే?అని నిజాంను నేరుగా నిలదీశారు. కవితా 'అగ్నిధార' కురిపిస్తున్న ఆయనను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు ఈడ్చుకు వెళ్లారు. అయినా మొండి ధైర్యంతో తప్పించుకు వెళ్లారు. ఆ తరువాత మరోసారి పట్టుబడగా 1947 సెప్టెంబర్‌లో 16 నెలల జైలుశిక్ష విధించి నిజామాబాద్ చెరసాలకు తరలించింది నాటి ప్రభుత్వం. అక్కడ అగ్రజ సమానులు, కవి వట్టికోట ఆళ్వార్ స్వామితో కలసి ఉద్యమ కవితా వ్యాసంగం సాగించారు.

'ఓ నిజాము పిశాచమా! కానరాడు%ొ
%నిను బోలిన రాజు మాకెన్నడేని
తీగెలను తెంపి అగ్నిలో దింపినావు

నా తెలంగాణ కోటి రతనాల వీణ' %ొ%.అని జైలు గోడమీద బొగ్గు రాసి నిర్భయంగా గానం చేశారు. వట్టికోటకు మహానందం కలిగించిన పద్యాన్ని జైలు గోడల సిబ్బంది తుడిచే కొద్దీ మళ్లీమళ్లీ రాసేవారట. అనంతర కాలంలో ఉద్యమ ఉధృతికి ఆ గీతమే స్ఫూర్తి 'గీతం'గా నిలిచింది.1948 జనవరి 11వ తేదీన జైలులో రజాకార్ల దాష్టీకం దాశరథి జీవితంలో మరపురాని భయానక సంఘటన. రజాకారులు అధికారుల సమక్షంలోనే ఖైదీలపై విరుచుకుపడినప్పుడు బలహీనుడు, లఘుకాయుడైన ఆయనకు బాగా దెబ్బలు తగిలాయి. 1948 సెప్టెంబర్ 13వ తేదీ వేకువజామున భారతసైన్యం అన్ని వైపుల నుంచి హైదరాబాద్ రాష్ట్రంలో ప్రవేశించడంతో నిజాం సైన్యం నీరుగారి పోయింది. తాను బేషరతుగా లొంగిపోతున్నట్లు నిజాం రాజు మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ అదే నెల 17వ తేదీన ప్రకటించారు. తన లక్ష్యాల్లో ప్రధానమైన తెలంగాణ విముక్తి సిద్ధించడంతో దాశరథి తన 'రుద్రవీణ' కవితా సంపుటిని తెలంగాణకు అంకితం చేసి 'మాతృభూమి' రుణం తీర్చుకున్నట్లు భావించారు.సంప్రదాయక శ్రీవైష్ణవ కుటుంబంలో దాశరథి వేంకటాచార్యులు, వేంకటమ్మ దంపతుల జ్యేష్ఠ పుత్రుడిగా 1925 జూలై 22వ తేదీన వరంగల్ జిల్లా చినగూడూరులో జన్మించారు దాశరథి చిన్నతనంలోనే వ్యాకరణం, ఛందశ్శాస్త్రం అధ్యయనం చేశారు. 'సంస్కృతాంధ్ర పండితులైన తండ్రి వద్ద కొంత నేర్చుకున్నారు. మహాకవి ఇక్బాల్ గీతాలను జక్కీ సాహెబ్ వినిపించిన తీరు, ఆ కవిత్వంలోని విప్లవాగ్ని దాశరథిని ప్రభావితం చేసింది. అనంతర కాలంలో దాశరథి చేపట్టిన 'గాలిబ్ గీతాలు' అనువాదానికి ఇక్కడే బీజాలు పడ్డాయి. వచన, పద్య, గేయ ప్రక్రియల్లో కవిత్వం రాశారు. గాలిబ్, ఇక్బాల్, జఫర్ వంటి కవులను అనువదించారు.

స్నేహశీలిజి

'చెంపపై నిశ్శబ్దంగా జారే కన్నీటి చుక్కను తుడవడానికి మరో హృదయం పడే తపనే ప్రేమ. అదే చుక్కను రానివ్వకుండా ఆరాటపడే హృదయమే స్నేహం' అన్నారు దాశరథి. స్నేహం గురించి విస్పష్టంగా నిర్వచించిన ఆయన వ్యక్తిగతంగానూ, వృత్తిగతంగానూ దానిని ఆచరించి చూపారు. అందరికీ ఆయన మిత్రులే. ఆయనకు అందరూ మిత్రులే. వారిలోనూ మరికొందరు అత్యంత ఆప్తులు. 'మా అన్నయ్య కల్లా కపటం ఎరుగనివాడు. స్నేహం అంటే ప్రాణం ఇచ్చేవాడు. ఆయనకి వేల సంఖ్యలో మిత్రులు న్నారు. ఆయనకు హెచ్చు తగ్గులు లేవు. ప్రధాన మంత్రితోను, పసిపాపతోనూ ఒకేలా మాట్లాడేవాడు. ఎవరు ఉత్తరం రాసినా వెంటనే జవాబు రాసేవాడు. అసలు%ొ% ఆయనకు మిత్రులు కాని వారెవరు? ఒక్క నిజాం ప్రభువు తప్ప' అన్నారు ఆయన సోదరులు డాక్టర్ రంగాచార్యులు.

'స్నేహాన్ని ఇచ్చిపుచ్చుకోవడంలో ముందుండే అరుదైన కవి దాశరథి' అన్నారు ప్రఖ్యాత గీత రచయిత వేటూరి సుందర రామమూర్తి.

'కవి దాశరథికి నవయువ
కవి దాశరథి నిత్య కళ్యాణమగున్
రవికుల దాశరథికి వలె మా
కవికుల దాశరథి పరిధి కడలు కొను నిలన్' అని వేటూరి



చెప్పిన పద్యానికి బదులుగా%ొ

%'ఎందరు లేరు మిత్రులు మరెందరు లేరట సాహితుల్ హితుల్ చందురు వంటి చల్లనయ సాహిత సౌహితి గుత్తకొన్నవారెందరు అందరన్ దిగిచి ఈ కవి డెందము హత్తుకొన్న మా సుందరరామమూర్తికి వసుంధరలో నుపమాన మున్నదే' అని ప్రత్యుత్తరమిచ్చిన సరసకవి.

ఇతరుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు తనలోని లోపాలను గుర్తించి చక్కదిద్దుకొనే వ్యక్తిత్వం ఆయన సొంతం. 'స్వీయలోపంబు నెరుగుట పెద్ద విద్య' అనే గాలిబ్ మాటలను తమకు తామే అన్వ యించుకున్న వ్యక్తిత్వం. వృత్తిపరంగా ఇతరుల సలహా, సహకారాలు తీసుకోవడంలో భేషజాలకు పోని వినయ శీలి.సాహిత్యకారులు సహా ఇతరులు కొన్ని అంశాలలో దాశరథిని ఎలా విమర్శించినా ఆయన ఒక రాజకీయ పక్షానికో, మతానికో, వర్గానికో కట్టుబడి కవితలు చెప్పలేదు. ఆయన మతం మానవత్వం. కువిమర్శకులను, కువిమర్శలను ఎన్నడూ పట్టించుకోలేదు. చెప్పదలచింది, రాయవలసింది నిర్భయంగా, విస్పష్టంగా చెప్పారు, రాశారు. 'శాంతి విప్లవవాది'గా నిరంకుశపాలనను వీరోచితంగా ఎదుర్కొన్న 'కవికేసరి' రాచరికపు అవశేషమైన రాష్ట్ర ఆస్థానకవి పదవిని అంగీకరించడం ఏమిటి?' అని ఘాటుగా, అభిమానపూర్వకంగా విమర్శించిన వారూ ఉన్నారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగళరావుతో గల సాన్నిహిత్యంతో ఆ పదవిని స్వీకరించి ఉండవచ్చని సమాధానపడిన వారూ ఉన్నారు. అయితే దాశరథి వల్ల ఆ పదవికి వన్నె పెరిగిందేమో కానీ, దానివల్ల ఆయనకు ఒరిగిందేమీలేదని చాలామంది అంటారు. కారణాంతరాల వల్ల రద్దయిన ఆ పదవి దాశరథికి మనస్తాపాన్నే మిగిల్చింది.పేదరికాన్ని, నిజాం నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న దాశరథి గుండె 'ఆస్థాన' పదవి రద్దు పరిణామాన్ని తట్టుకోలేక పోయింది. ఆయనకు పదవిపై మోజు కంటే భాష పట్ల మమకారమే అందుకు కారణం. 'నేనిక్కడ ఆస్థానకవిగా నియమింపబడిన కొద్ది రోజులకే నా మిత్రుడు కణ్ణదాసన్ అక్కడ (తమిళనాడు) ఆస్థానకవి అయ్యాడు. ఇప్పుడతను చనిపోయాడు. ఆస్థానపదవి అక్కడ ఉంది. నేను ఉన్నాను. ఆస్థానపదవి లేదు. వాట్ యాన్ ఐరనీ' అని నిర్లిప్తతతో వ్యాఖ్యానించారు.'ఆస్థానకవి పదవి ఆయన జీవితంలో మైలురాయి కాదు. అది ఒక రాజకీయ నిర్ణయం. ఆ పదవే ఆయన మృత్యువుకు దారితీసింది. ఆ పదవి రద్దుతో మనస్తాపం చెందారు' అని సోదరుడు రంగాచార్యులు గారు ఈ వ్యాసకర్త వద్ద కూడా ఒక సందర్భంలో (దాశరథి సినీగీతాల'పై పరిశోధన సందర్భంగా ముఖాముఖీగా మాట్లాడుతూ) వ్యాఖ్యానించారు. 'మహోన్నతమైన ఆయన వ్యక్తిత్వాన్ని, కవిత్వాన్ని మరచిపోయి చిన్నపాటి లోపాలను గుర్తుంచుకున్నారు' అని ప్రముఖ రచయిత డాక్టర్ దేవరాజు మహారాజు వ్యాఖ్యానించారు. పేదరికాన్ని, నిజాం నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న దాశరథి గుండె 'ఆస్థాన'పదవి రద్దు పరిణామాన్ని తట్టుకోలేక పోయింది. ఆయనకు పదవిపై మోజు కంటే భాష పట్ల మమకారమే అందుకు కారణం.అతి చిన్న వయస్సులోనే కవితలల్లి పాతికేళ్లు దాటకుండానే మహాకవిగా పేరొంది, అటు ఉద్యమ కవిగా, ఇటు ఉత్తమకవిగా అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల వారి మన్ననలు అందుకున్నారు. అసలు పేరు కంటే ఇంటి పేరుకే వన్నె తెచ్చి 'దాశరథీ! కవితా పయోనిధి'గా ప్రశంసలు అందుకున్నారు.

## ప్రతీ ఓటును గెలవాలంటే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలు,అభివృద్ధి కృషిని నిక్షిప్తంగా వివరించాలి: బొబ్బా భాగ్యరెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 22:సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో, బిజెపి మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి కార్యచరణ నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు మాజీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి బలోపేతం కలిగించే కీలక అవకాశంగా ఉపయోగించుకోవాలని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ ఓటును గెలవాలంటే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలు,అభివృద్ధి కృషిని నిక్షిప్తంగా వివరించాలన్నారు.ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేకూర్చడమేనని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, ఆయుష్మాన్ భారత్, ఉజ్జ్వలా యోజన, ఆవాస్ యోజన, హర ఘర్ జల్ వంటి పథకాలు దేశంలోని కోటి మందికి పైగా లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. కార్యకర్తలు సాధారణ ప్రజల జీవితాల్లో చోటుచేసుకున్న మార్పులను నిస్సంధేహంగా ప్రజలకు వివరించాలి అని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అన్ని అబద్ధపు ప్రచారాలు చేసింది అమలకు చేతకాని 420 హామీలతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసింది. ఈ వర్క్‌షాప్‌లో ఎన్నికల నిర్వహణ,ఓటర్ల విశ్లేషణ, ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయి సమన్వయం, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ప్రతి కార్యకర్త అభివృద్ధి ప్రజల మధ్య నమ్మకం నింపాలని భాగ్యరెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల మండల ప్రభారీ బాల వెంకటేశ్వర్లు, కాటిబోయిన లింగరాజు, బండారు నాగరాజు, కొమ్ము రమేష్, మామిడి వెంకటేశ్వర్లు,పొల్ల నరసింహా రావు కొంకాయల మస్తాన్ రెడ్డి,భీమన చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్ఫూర్తిని జ్వలింపజేసిన మహనీయుడు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 22:నా తెలంగాణ కోటి రత్నాలవీణ నినాదంతో ప్రజలలో తెలంగాణ స్ఫూర్తిని జ్వలింపజేసిన మహనీయుడు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు అని పూర్వ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది జె. శశిధర్ అన్నారు. మంగళ వారం దాశరథికృష్ణమాచార్యుల జయంతి సందర్భంగా వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పందన డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొనిప్రసంగించారు శ్రామికుల,అణగారిన వర్గాలకోసం నవ సమాజానికై పరితపించిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన నేటి సమాజానికి ఆదర్శనీయుడని కొనియాడారు.ఈకార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన వివేక ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి మాట్లాడుతూ 1947 లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి,తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల ఆరాచకాలతో ప్రజలను నానా ఇబ్బందులకు గురించేస్తున్నసమయంలో రజాకార్లకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజా చైతన్యం కలిగించి, జైలుజీవితం గడిపిన మహనీయుడు దాశరథి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ అచ్యుతరామశర్మ, తీగల వేణు, వివేక ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శేరి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, భాషపంగు సునీల్, ధనుంజయ చారి, అశోక్ తదితరులు పాల్గొని పుష్పాంజలి గడించారు.

## నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి





ములుగు జిల్లా ప్రతినిధి, జులై 22 (భారత శక్తి) :ములుగు జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో హాజరై మంత్రి సీతక్క మాట్లాడారు. అందరికీ కూడు గూడు గుడ్డతోపాటు విద్య చాలా అవసరమని అన్ని అంగులతో నూతన గ్రంథాలయాన్ని రూ.25 లక్షలతో నిర్మించామని అన్నారు. విద్యాలయాలు, లైబ్రరీలు అందరికీ ఉపయోగపడేలా ఆధునికరణ పనులు చేపట్టామని తెలిపారు. లైబ్రరీలతో ఉన్నత స్థాయికి ఎదిగిన తిరిగి లైబ్రరీకి పుస్తకాలను అందించాలని అన్నారు. అంతేకాకుండా జిల్లాకు వచ్చేవారికి పర్యాటక ప్రాంతాలు వాటి అభివృద్ధి అక్కడికి వెళ్ళేందుకు మార్గాలను సూచించే సమాచారాన్ని తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి పనులు జరుగుతున్నాయని వాటిని పూర్తి చేస్తామని అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలో పచ్చదనంతో కళకళలాడే విధంగా రోడ్ల అభివృద్ధి చేపడుతున్నామని మంత్రి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ములుగు కూరగాయల మార్కెట్ అభివృద్ధి కోసం విశాలమైన ప్రదేశంలో ఏర్పాటు చేస్తామని, బస్టాండ్ ఆధునికీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఐటీ అభివృద్ధి కోసం రెండు కంపెనీల ద్వారా 80 మందికి శిక్షణ ఇచ్చి వారిలో 79 మంది ఉద్యోగాలు పొందారని అన్నారు. ములుగు జిల్లాలు అన్ని రకాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.అనంతరం జిల్లా కేంద్రంలో ములుగు బ్రాంచి డిసిసి బ్యాంకు నూతన ప్రాంగణ ప్రవేశమును, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు (టెస్ క్యాబ్) చైర్మన్ మార్నేని రవీందర్రావు,, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ కళ్యాణి లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డిసిసి బ్యాంక్ మేనేజర్ పెళ్లి తిరుపతి, పాలకవర్గ సభ్యులు రమేష్, దొంగల ముతా కొండ నరేందర్ లోకల్ ఫాక్స్ చైర్మన్స్ ఒక్క సత్తిరెడ్డి, కాసర్ల కుమారస్వామి, ఎల్లారెడ్డి, డిసిసి బ్యాంక్ అధికారులు సీఈవో వజీర్ సుల్తాన్, డీజీఎం జంపాల అశోక్, నోడల్ ఆఫీసర్ గంప స్రవంతి, బ్యాంకు సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది ఎస్ నిఖిల్, సమ్మక్క ,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 22:నిర్మల్ జిల్లా సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ పై అవగాహన కల్పించారు. కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్ నేతృత్వంలోని బృందం అకాల వర్షాలు సంభవించినపుడు, ఇతర ప్రమాదాలు, విపత్కర సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ప్రాణ రక్షణ, తదితర అంశాలపై మాక్ డ్రిల్ రూపంలో అవగాహన కల్పించారు. అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సోన్ ఎంపిడివో, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ, గ్రామస్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి గూడ విద్యుత్ షాక్ తో 45 కు పైచిలుకు గొర్రెలు మృతి

మోయినాబాద్రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో రోజులాగే కోడి చర్ల కుమార్ యాదవ్ రైతు గొర్రెలను షెడ్డులోకి పంపుతున్న సమయంలో విద్యుత్ షాక్ తో 45 పైచిలుకు గొర్రెలు మృతి చెందడంతో కన్నీరు మున్నీరైన రైతు కొడి చర్ల కుమార్ యాదవ్ ఆయన మాట్లాడుతూ రోజులాగే గొర్రెలను మేపుకొని తిరిగి షెడ్డులోకి పంపే సమయంలో విద్యుత్ షాక్ తో గొర్రెలు మృతి చెందాయని రైతు తెలిపారు

# కమ్యూనిటీ కాంటాక్ట్ కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

### -44 టూ వీలర్స్, 4 ఆటోలు, రూ.25వేల విలువ గల మద్యం స్వాధీనం

### -సరైన ధ్రువ పత్రాలు చూపించి వాహనాలు తీసుకువెళ్లండి: డిఎస్పీ రవీందర్ రెడ్డి





మణుగూరు, జూలై 22 (భారతశక్తి): భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల భగత్ సింగ్ నగర్ లో డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కమ్యూనిటీ కాంటాక్ట్ అండ్ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్థానికులతో మాట్లాడుతూ అనుమానస్పదంగా ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన వారికి ఇండ్లు అద్దెకు ఇచ్చిన వారి గురించి పూర్తిగా వివరాలు తెలుసుకొని ఇండ్లు అద్దెకు ఇవ్వాలని సూచించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరు ప్రాంతానికి వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వ్యక్తులు వస్తారని తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన వారు ఉపాధి ముసుగులో నిషేధిత గంజాయిని ఒడిస్సా రాష్ట్రాల నుండి తీసుకువచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. మత్తుకు బానిసైన వారు అసాంఘిక కార్యకలాపాలకు తెగబడతారని తెలియజేశారు. వారి వలన సన్మార్గంలో నడవాల్సిన యువత నిషేధిత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమాన స్పదంగా ఎవరైనా కన్పించిన, నిషేధిత గంజాయి క్రయవిక్రయాలు చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా.. 100 డైల్ చేసిన పోలీసులు వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాని తెలిపారు. భగత్ సింగ్ నగర్ లో ఇంటింటికి తిరిగి వాహనాలు తనిఖీలు చేశారు. సరైన ధ్రువ పత్రాలు లేని 4 ఆటోలు, 44 ద్విచక్ర వాహనాలు, అధికార పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షుడు నివాసంలో, మరో బెల్ట్ షాపులో అక్రమంగా నిల్వఉంచిన సుమారు రూ.25 వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ మీడియాకు తెలిపారు. వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువ పత్రాలు పోలీస్ స్టేషన్లో సమర్పించి మీ మీ వాహనాలు తీసుకుపోవచ్చునని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం, మణుగూరు, ఈ బయ్యారం సిఐలు అశోక్ రెడ్డి, నాగబాబు, వెంకటేశ్వర్లు, ఎస్సైలు రంజిత్, సురేష్, మధుప్రసాద్, మనీషా, కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి చెరువులను,కుంటలను నింపాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 22:ఎస్సారెస్పీ ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి చెరువులను,కుంటలను నింపాలని, ఎస్సారెస్పీ కాలువలకు మరమ్మతులు చేపట్టాలని తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కాలేజీలోఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షతన సిపిఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసి తుంగతుర్తి సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మహాసభ అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, సిపిఐ జిల్లా నాయకులు ఎల్లంల యాదగిరి, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ లు మాట్లాడుతూ ఎస్సారెస్పీ ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి సూర్యాపేట జిల్లా కి 2 లక్షల ఎకరాలు కి పైగా నీళ్ల ఇవ్వాలని,రుద్రమ చెరువును రిజర్వాయర్ గా చేయాలని, ఎస్సారెస్పీ కాలువలకు మరమ్మతులు చేపట్టి, చెరువులను,కుంటలను నింపాలన్నారు. రైతులు నార్లు పోసుకొని నాటు పెట్టడం కోసం సిద్ధంగా ఉన్న సమయంలో వర్షాలు రాక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరును విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులు నార్లు పోసుకున్నప్పటికీ నాటు పెట్టడం కోసం నీరు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ప్రభుత్వం తుంగతుర్తి,సూర్యపేట,కోదాడ ప్రాంతాలకి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. వర్షాలు రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశతో ఉన్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, కే సోమేశ్,బచ్చు విజయ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర మహిళ మండలి సభ్యులపై మెండుగా ఫైర్ బ్రాండ్ అశీస్సులు..

### -తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ లో వరించిన పదవులు

### -కృతజ్ఞతలు తెలిపిన రేణుక అక్షర మహిళ మండలి మణుగూరు,





జూలై 22 (భారతశక్తి) : పట్టణంలో స్థానికంగా రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి పేరుతో అంబేద్కర్ సెంటర్లలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో కొంతమంది మహిళలు గ్రూప్ గా ఏర్పడి రేణుక అక్షర మహిళ మండలి సంస్థను స్థాపించారు. ఈ మహిళలు రేణుక క్యాంపు కార్యాలయం నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కష్టపడ్డ వారికే పదవులు వరిస్తాయని నానుడిచెప్పిన సూక్తి. అందుకే అక్షర మహిళ మండలి సభ్యులకు గురిజాల గోపి సారథ్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ లో పినపాక నియోజకవర్గ పదవులు వరించాయి. తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ మహిళ విభాగంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ గా అత్తర్నునిషా, కో- కన్వీనర్ గా కె వసంత, మణుగూరు మండలం కన్వీనర్ గా పూనెం సరోజ, కో- కన్వీనర్ గా బొడ్డు సుజాత గా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ చైర్మన్ ఎమ్.ఏ జలీల్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా నూతన భాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ మహిళ నాయకురాలు రేణుక క్యాంపు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. అనంతరం గురిజాల గోపి మహిళలకు నియామక పత్రం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ మాపై నమ్మకంతో బరువు బాధ్యతలు అప్పగించిన నేతలకు, పదవులు వచ్చే విధంగా కృషి చేసిన ఫైర్ బ్రాండ్ రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, చైర్మన్ జలీల్, జిల్లా కాంగ్రెస్ నేత గురిజాల గోపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి మహిళా సీనియర్ నాయకులు కోరి శ్యామల సెక్రటరీ రెడ్డి బోయిన రేణుక, నాంపల్లి రమణ, దేరంగుల సుజాత, భవాని, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై పట్టింపేది..!

### తుతూ మంత్రంగా ఫ్రైడే డ్రైడే ఫోటోలకే పరిమితం.

### కుంటాల మండల పరిధిలోని ఓలా గ్రామంలో రోడ్డు పక్కన చెత్తాచెదారం.

### మండల అధికారుల పనితీరు పై ప్రజల ఆవేదన.





భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 22:కుంటాల మండలంలోని ఓలా గ్రామంలో దోమలు విజృంభిస్తున్నాయి. పై స్థాయి ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం పేరుకుపోయాయి. డ్రైనేజీలు మినీ డంప్యార్డుల్లా మారాయి. ఫలితంగా దోమలు పుట్టుకొస్తున్నాయి. కాలనీల్లో దోమల బెడద ప్రజలను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. దీంతో వ్యాధులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. డెంగీ లాంటి ప్రమాదకర వ్యాధులు కూడా అక్కడక్కడా వెలుగు చూస్తున్నాయి. మండలంలో ఫాగింగ్ చేపట్టకపోవడంతో దోమలు వృద్ధి చెందుతూనే ఉన్నాయి. వ్యాధులు పెరుగుతూనే ఉన్నాయి.

**అధ్వానంగా పారిశుధ్యం**

మండలంలోని చాలా ప్రాంతాల్లో పారిశుధ్యం పరిస్థితి అధ్వానంగా మారింది. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో మరింత దిగజారిపోయింది. ఆయా గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు తిరుగుతున్నా, వారంతా కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్నారు. అందునా పైపైనే పనులు చేస్తున్నారు. చాలా చోట్ల చెత్తా చెదారం పూర్తిగా తొలగిపోవడం లేదు. డ్రైనేజీలు శుభ్రం చేయడానికి కనీసం పారిశుధ్య కార్మికులు రాని ప్రాంతాలు కూడా ఇప్పటివరకు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. దీంతో డ్రైనేజీల్లో మురుగునీరు నిలిచి, రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు పుట్టుకొస్తున్నాయి.కుంటాల మండలంతో పాటు ఆయా గ్రామాల కాలనీల్లో వ్యాధులు పెరుగుతుండడంతో ప్రజలు ఆసుపత్రులకు వరుస కడుతున్నారు.

**జాడ లేని ఫాగింగ్**

దోమల నియంత్రణకు విని యోగించాల్సిన ఫాగింగ్ల జాడ కనిపించడం లేదు. ఓ వైపు కాలనీల్లో దోమలు వి జృంభిస్తుంటే, ఎక్కువ ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాము ఫాగింగ్ చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నా, ఆచరణలో మాత్రం కనిపించడం లేదని కాలనీవాసులు పే ర్కొంటున్నారు. అంతకుముందు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్లో భాగంగా ఇంటింటికీ మూడు నాలు గు సార్లు స్ప్రే చేయనున్నట్లు కూడా గతంలో పేర్కొంది. కాని నాలుగైదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కసారి కూడా స్ప్రే చేయని ఇళ్లు ఎన్నో ఉన్నాయి. దోమల నియంత్రణ లేకపోవడంతో మండలంలో మెల్ల మెల్లగా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికై నా ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ చేపట్టి, తమను వ్యాధుల బారి నుంచి కాపాడాలని మండల వాసులు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం లేకుండా ఎంపీడీవో ఎంపీఓ పారిశుధ్య పనులపై శ్రద్ధతో పనిచేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## లాల్ దర్వాజా అమ్మ వారికి బోనం సమర్పించిన బండ్లగూడ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది.

ఆషాడమాసం బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని బండ్లగూడ తహసిల్దార్ కె. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలోడిప్యూటీ తహశీల్దార్ రాధికా , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివ కుమార్ , మధుసూదన్ రెడ్డి, లతీనీ కృష్ణ గౌడ్, మహేష్ కుమార్ , చార్మినార్ ఎతీనీ నిహారిక , అసిస్టెంట్ ఆఫీసర్ శ్రీదేవి , రికార్డు ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ , రాజేందర్ తదితరులు భాజా భజంత్రీలతో జోగిని భబిత నృత్యాలతో వెళ్లి లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం లాల్ దర్వాజా సింహవాయిని శ్రీ మహంకాళి అమ్మవారి చైర్మన్ బి .మారుతి యాదవ్, ప్రచార కార్యకర్త యశ్వంత్ కుమార్ గౌడ్ లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కె. ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారికి తహసిల్దార్ ఆధ్వర్యంలో బోనం సమర్పించడం సంతోషకరంగా ఉంది. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యావకాశాలలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### మెరుగైన విద్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

### రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం

### ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 22:విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని, లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట షెడ్, వండుతున్న మధ్యాహ్న బోజనం, కూరలు, అన్నం, సాంబారు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ముందుగా పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని వచ్చాయా, విద్యా బోధన ఎలా ఉంది, రోజు మంచిగా మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీసారు. విద్యార్థులతో ఇంగ్లీషు అక్షరాలు, పదాలు చదివించారు. అపై తొమ్మిదవ తరగతి విద్యార్థులకు టీచర్ లాగా కలెక్టర్ బోర్డు పై లెక్కలు వ్రాసి గణితం పాఠాలు బోధించారు. పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా బట్టిపట్టకుండా అర్థం చేసుకొని చదువాలని సూచించారు. సైకిల్ నేర్చుకోవడం కోసం పడుతూ లేస్తూ ఎలాగైతే ప్రయత్నిస్తామో, అదే విధంగా విద్య పట్ల అనుమానాలు నివృత్తి చేసుకుంటూ మంచిగా చదువుకోవాలన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళుందని అన్నారు.అనంతరం పాఠశాల అంతా కలియ తిరిగి కావాల్సిన సదుపాయాలు ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న రెండు టాయిలెట్స్, విశాలంగా ఉన్న గ్రౌండ్, నూతనంగా మంజూరు అయిన బీసీ హాస్టల్ నిర్మాణ పనులను పరిశీలించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయు శ్రీమన్నారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

మేడ్చల్మేడ్చల్ జిల్లా అల్వాల్ మండలం యప్రాల్ గ్రాంలోని 171వ సర్వే నెంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆ గ్రామంలోని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఆ స్థలం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నేతలు మాట్లాడుతూ 8ఎకరాల 20గుంటల ప్రభుత్వ స్థలాన్ని బుకబ్జాదారులు ఆక్రమించడానికి యత్నం చేస్తున్నారని, అందులో భాగంగా రాత్రికి రాత్రి స్థలంలో ఉన్న నిర్మాణాలను తొలగించడంతో పాటు, ప్రభుత్వ స్థలం అని సూచించే బోర్డలను, ప్రహరీ కంచెను కూడా తొలగించారని ఆరోపించారు. ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా అనేక పర్యాయాలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడడంతో పాటు బూకబ్జాకు యత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రభుత్వ స్థలాన్ని కాపాడడం కోసం పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# రవాణా, రెవెన్యూ , ఎస్సీ ఎస్టీ మంత్రుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 22: మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించడం జరిగింది. వాటి వివరాలు గురుకులాలు ఇతర సంక్షేమ హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిసరాల పరిశుభ్రత, శుభ్రమైన నీటి సరఫరా శుద్ధి తాగునీటి వసతి కల్పించడం ఆహార పరిశుభ్రత స్వచ్ఛమైన ఆహారం అందించడానికి కావలసినటువంటి ఏర్పాట్లను పర్యవేక్షించవలెను, అలాగే గురుకులాలు సంక్షేమ హాస్టల్లో పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు గడ్డి వంటివి పెరగకుండా చూసి పాముకాటు వంటి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టవలెను. గురుకులాలు సంక్షేమ హాస్టల్లో ఎస్సీ ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలలో స్వచ్ఛమైన ఆహారం అందించడానికి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడానికి పరిసరాల పరిశుభ్రత పాటించడానికి చర్యలు చేపట్టాలి,గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలి, ఇట్టి విషయాలను పర్యవేక్షించడానికి జిల్లా స్థాయి కమిటీ మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయవలెనని మంత్రి ఆదేశించినారు.అలాగే శుభ్రమైన ఆహార పదార్థాలను అందించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడానికి కలుషిత ఆహారం ద్వారా వ్యాధులు సోకకుండా ఫుడ్ పాయిజన్ సమస్యను నివారించడానికి శానిటేషన్ సిబ్బందికి, వంటగదిలో పని చేసే సిబ్బందికి తగిన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ ఇట్టి కమిటీల ఏర్పాటు పట్ల ప్రత్యేక వహించి తరచుగా ఆకస్మిక తనిఖీలు చేయవలెనని సూచించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మండల స్థాయి కమిటీలకు ఒక అధికారిని నామినేట్ చేయవలెనని తెలిపినారు. రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి, మండల స్థాయిలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి అధికారులకు సిబ్బందికి పరిశుభ్రత స్వచ్ఛమైన ఆహారం పరిశుద్ధమైన మంచినీటి సరఫరా గురించి అవగాహన కల్పించవలెనని తెలియజేయడం జరిగింది.ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ స్కూల్స్ సంక్షేమ హాస్టల్లో మైనార్టీ హాస్టల్లో డైట్ పట్ల, కోడిగుడ్ల కొనుగోలు వంటి విషయాల పట్ల జిల్లా అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. వంట పాత్రలు స్టెయిన్లెస్ స్టీల్ వి వాడాలని సూచించారు. ప్రతి హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూల్ లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది ద్వారా తరచుగా ఆరోగ్య శిబిరాలు ఆరోగ్యపరీక్షలు ఏర్పాటు చేయవలెను అని సూచించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి, ధరణి పోర్టల్ సమస్యల, భూ సమస్యల గురించి సమీక్ష నిర్వహించారు. భూ సమస్యల పట్ల 8 లక్షల పైచిలుకు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఇట్టి విషయంలో కోర్టు కేసు పరిధిలో ఉన్న వదిలిపెట్టి మిగతావి త్వరగా పూర్తిచేయాలి. అసైన్మెంట్ ల్యాండ్స్ పంపిణీలో ప్రత్యేక శ్రద్ధ వహించి కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే అసైన్మెంట్ భూముల పంపిణీ ప్రక్రియ చేయాలని సూచించారు.ఇతర వ్యాపార అవసరాల కోసం అసైన్మెంట్ ల్యాండ్ పంపిణీ చేయకూడదని తెలిపినారు. ఈ నెలాఖరులోపు అన్ని జిల్లాల్లో గల అసైన్మెంట్ ల్యాండ్ యొక్క వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతుల, సాధారణ ప్రజల యొక్క భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యల విషయంలో ఎవరైనా మండలాధికారులు గాని ఇతర అధికారులు రైతులను గాని ప్రజలను గాని ఇబ్బంది పెట్టినట్లు తమ దృష్టికి వస్తే వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి గురించి సమీక్ష లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గాను కావలసినటువంటి ఇసుక సేకరణ విషయంలో వివిధ జిల్లాల్లో కొన్ని సమస్యలు తలెత్తిన విషయం తమ దృష్టికి వచ్చిందని తెలుపుతూ ఇలాంటి సమస్యలు అధిగమించడానికి సమీప జిల్లా కలెక్టర్లతో సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు దగ్గర ప్రదేశంలో ఉన్నటువంటి ప్రాంతాల నుండి ఇసుక సేకరణ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఇసుక సేకరణ గురించి సమస్యలు రాకుండా కలెక్టర్లు ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 57 వేల ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టణ ప్రాంతాల్లో 60000 గ్రామీణ ప్రాంతాల్లో 40, 000 ఉన్నాయి. వీటిని పరిశీలించి లబ్ధిదారులకు మంజూరు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబ్బులు మంజూరు బదిలీచేసే విషయంలో బ్యాంక్ సమస్యలు ఇతర ట్రాన్సాక్షన్ సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించినారు. వన మహోత్సవం గురించి అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. మొక్కలు నాటడం, వనమహోత్సవంలో పాల్గొనడం అందరి సామాజిక బాధ్యత అని తెలియజేసినారు. వనమహోత్సవం కార్యక్రమంలో విద్యాశాఖ పాఠశాలలు కళాశాలలు ఇతర అన్ని డిపార్ట్మెంట్లకు సంబంధించినటువంటి అధికారులు ఉద్యోగులు వివిధ సిబ్బంది పాల్గొనాలని సూచించారు. గౌడ సంఘాలతో చర్చించి ఈత చెట్లు నాటడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వన మహోత్సవంలో గత సంవత్సరంలో 85% ప్రగతి సాధించినాము, అట్టి ప్రగతి ఈ సంవత్సరం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఐ.టి.ఐ. లను ఏ.టి.సి లను అప్ గ్రేడ్ చేయడం గురించి, ఐ.టి.ఐ.లలో ఏటిసి సంస్థల్లో ప్రవేశాలు పెంచడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. దివ్యాంగుల కోసం 50 కోట్ల రూపాయల పరికరాలు సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రివర్యులు తెలిపినారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ పూర్తయిన తర్వాత జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనలో మండల స్థాయిలో సంక్షేమ హాస్టల్ రెసిడెన్షియల్ స్కూల్స్ పాఠశాలలో తప్పకుండా సందర్శించి వాటిలో ఆహార భద్రత పరిసరాల పరిశుభ్రత నాణ్యమైన ఆహారం పరిశు వసతి గురించి పర్యవేక్షణ చేయాలని తెలిపినారు.అలాగే విద్యార్థులు పాముకాటు ప్రమాదాలకు గురికాకుండా హాస్టల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ గురుకులాల సమీపంలో ఉన్నటువంటి గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రగతి సాధించినప్పటికీ ఇట్టి నివేదికలు ఆన్లైన్లో ఎంట్రీ కావడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కారం వంటి అంశాల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే తమ కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ కలెక్టర్ చందర్, డి ఎఫ్ ఓ నికిత, ఆర్డీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికీ భూసమస్యలు పరిష్కరించాలి.

## -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో , జూలై 22:రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల భూసమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాదులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూసదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు.రెవెన్యూ సదస్సులను వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, ఆగస్టు 15 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని స్పష్టం చేశారు. ధరల నియంత్రణ కమిటీలు చురుగ్గా పనిచేసేలా చూడాలని, ఇసుక, స్టీల్, సిమెంట్ సరఫరాలో ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులెవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా ఇతర ఎరువుల కొరత రాకుండా చూడాలని తెలిపారు. లబ్ధిదారుల జాబితాతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలని మంత్రి ఆదేశించారు. అనంతరం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని త్వరితగతిన ముగించాలని అన్నారు. నిర్దేశించిన మొక్కల ను ఖచ్చితంగా నాటాలని అన్నారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మాహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ విజయవంతంగా కొనసాగుతుందని, ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్భంగా 97 డిపోలు, 321 బస్ స్టేషన్లలో వేడుకలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టానున్నామని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన ఆహార పంపిణీ, వారంలో ఒకరోజు అధికారులు బస చేయాలని సూచించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి గ్రౌండింగ్ చేపట్టిన వారు, ఇంటి నిర్మాణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో వేగం పెంచాలని అన్నారు. ఆగస్టు 15 వ తేదీ లోపు భూ సమస్యలను అన్నింటిని భూ భారతి చట్టాన్ని అనుసరించి పరిష్కరించాలని అన్నారు. నోటీసులు జారీ చేసిన దరఖాస్తుదారుల భూ సమస్యలపై విచారణ జరపాలని పేర్కొన్నారు. ఈ నెల 25 వ తేదీ నుంచి ఆగస్టు 10 వరకు అన్ని గ్రామాలలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని అన్నారు. దీనికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన ప్రజలందరికీ అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సరిపడినంత యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎరువులు పక్కదారి పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈవో గోవింద్, డీఈఓ పి. రామారావు, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలి.

### ఏఐసిసి సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ఇంచార్జి సంపత్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై22:అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలని ఏఐసిసి సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ఇంచార్జి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్ నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసి మాట్లాడుతూ పార్టీ కోసం 365 రోజులు పని చేసిన వారికి పదవులు దక్కుతాయన్నారు.సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు.10సంవత్సరాల అరాచక పాలనకు వ్యతిరేకంగా



మనం పని చేసి కేసులు,మానసిక వేదనను భరించామన్నారు.8లక్షలకోట్లరూపాయల అప్పు కేసీఆర్ ప్రభుత్వం,తెలంగాణ ను కల్వకుంట్ల కుటుంబం నాశనం చేసింది. సూర్యాపేట నియోజకవర్గం పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారురేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని రైతులు భరోసా తొమ్మిది వేల కోట్లు ఇచ్చిందని 21 వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని ప్రజలు సానుకూల వైఖరితో ఉన్నారని ప్రతి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభిస్తుందని కాబట్టి ఈ విషయాన్ని పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యొక్క గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టంగా బలపడి ఉందని తెలిపారు.పార్టీ జెండా పట్టుకొని పదేళ్ల నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ పదవులు లభిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,చకిలం రాజేశ్వరరావు,కోతి గోపాల్ రెడ్డి,సురేష్ రావు,వీరన్న నాయక్, కక్కిరేణి శ్రీనివాస్,వేముల కొండ పద్మ,చింతమల్ల రమేష్,తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య,ఎలిమినేటి అభినయ్,తండు శ్రీనివాస్ యాదవ్,జావెద్ బేగ్,శ్రీనివాస్, నాగుల వాసు తదితరులు పాల్గొన్నారు.

## వి.యస్ అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు.: సిపిఎం

బద్వేలు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్ట్ ఉద్యమంలో ప్రముఖ నేత, అనుభవజ్ఞుడు వి.ఎస్.అచ్యుతానందన్ (102) మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీతో ఎనిమిదన్నర దశాబ్దాల అనుబంధం కలిగిన వి.ఎస్.అచ్యుతానందన్ గారు కేరళలో కమ్యూనిస్ట్ ఉద్యమ స్థిరత్వానికి ఎంతగానో కృషి చేశారని, ప్రజావక్తగా ప్రజలతో నేరుగా సంభాషించే కళలో ప్రావిణ్యం సంపాదించారని,కఠినమైన జీవనశైలి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని, కేరళ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని,ఆయన మృతి పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.ఆయన భార్య, కుమారుడు, కుమార్తెలకు సానుభూతి తెలియజేస్తున్నామని,వి.ఎస్ అని ముద్దుగా పిలుచుకునే అచ్యుతానందన్ కేరళలో వివిధ పోరాటాలకు నేతృత్వం వహించడమే కాకుండా సమర్ధవంతంగా పార్టీని నడిపించారని,కార్మికుడిగా ఆస్పిన్వాల్ కంపెనీలో పనిచేసిన సమయంలో కొబ్బరిపీచు కార్మికులను సంఘటిత పరిచారని,ఆ సమయంలోనే మొదటిసారి ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోకి అడుగుపెట్టారని,17 ఏళ్ల వయస్సులో వి.యస్ 1940లో కమ్యూనిస్ట్ పార్టీలో చేరారని,కృష్ణ పిళ్లై ఆయనను కుట్టనాడ్‌లో భూస్వాములతో భయంకరమైన దోపిడీకి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య పని అప్పగించారని, ట్రావెన్ కోర్ దివాన్‌కు వ్యతిరేకగా జరిగిన పున్నప్ర వాయిలార్ తిరుగుబాటు సమయంలో వి.ఎస్. అజ్ఞాతంలోకి వెళ్లారని,అరెస్టు తర్వాత పోలీసులు ఆయనను తీవ్రమైన హింసకు గురిచేశారని,1956లో ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీకి,1958లో జాతీయ మండలికి ఎన్నికయ్యారని, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్)ను స్థాపించిన జాతీయమండలిలో మిగిలి ఉన్న 32 మంది సభ్యుల్లో ఆయన చివరి వ్యక్తని,ఆయన 1980-1991 వరకు సిపిఐ(ఎం) కేరళ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పనిచేశారని, 1964లో పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారని,1985లో పొలిట్‌బ్యూరో సభ్యుడయ్యారని, వయస్సు రీత్యా 2022లో ఆయనను కేంద్ర కమిటీ నుండి రిలీవ్ చేయగా, ఆ తర్వాత ప్రత్యేక ఆహ్వానితునిగా వున్నారని, కేరళ అసెంబ్లీకి ఆయన ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారని,రెండు పర్యాయాలు ప్రతిపక్ష నేతగా పనిచేశారని,2006 -2011 మధ్య కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని,ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టిన విషయాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పటాన్ చాంద్ బాషా, పట్టణ కమిటీ సభ్యులు కె.యన్.బాబు, సగిలి రాయప్ప, అట్లూరు మండల కార్యదర్శి ఇరగ దిండ్ల రమణయ్య, శాఖ కార్యదర్శి పి.సి కొండయ్య, పార్టీ కార్యకర్తలు గంప సుబ్బరాయుడు, పాతకోట వెంకటేశ్వర్లు,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

పెద్దపల్లి రాష్ట్రంలో నిర్వహించిన రెవెన్యూ సంస్థలు ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయం నుంచి భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ కే. రామకృష్ణా రావులతో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంత వరకు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి భూ సమస్యల పై 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని 4 క్యాటగిరిలలో విభజించి వాటిని నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించా లని అన్నారు. ×మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లక్షల మంది పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపుతారని , అక్కడ జరిగే చిన్న చిన్న సంఘటనల కారణంగా ప్రభుత్వంపై విశ్వాసం తగ్గే ప్రమాదం ఉన్నదని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు భోజనం అందించే అంశంలో ప్రభుత్వం జారీ చేసిన కామన్ డైట్ మెన్యూ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో ఉపాధి హామీ ద్వారా తొలగించాలని మంత్రి ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడ పాములు వచ్చే అవకాశం లేకుండా చూడాలని అన్నారు. పాఠశాలలో త్రాగునీటి సరఫరా సరిగా ఉండేలా చూడాలని, నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ×మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా అధికారులు రెగ్యులర్ గా రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేస్తూ విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే డైట్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ×సీ.ఎస్. కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### విజయ డైరీకు నీటిసరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### విజయ డైరీ ఆధునీకరణ ప్రణాళికలు రూపొందించాలి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 22:పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం 1975 లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సంస్థలోకి వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షెన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విజయా డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. నీటి సరఫరా, సానిటేషన్ పై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవనం పాతది కావున, ప్రత్యామ్నాయంగా ఎక్కడికైనా షిఫ్ట్ చేయొచ్చా చూస్తామన్నారు. టైం బాండ్ కార్యాచరణ ప్రణాళిక చేసి విజయా డెయిరీ కి పూర్వ వైభవం తెస్తామన్నారు.తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాడి, పంట ఉన్న



గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. పంటతో పాటు పాడి ఉంటేనే మనం గ్రామాలు కళకళలాడుతున్నాయని, ప్రైవేట్ అమూల్, హెరిటేజ్ కంటే మెరుగైన ధరలను విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందిస్తున్నామని, ప్రతి రోజూ 5 లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామని అన్నారు. 10 ఎస్.ఎన్.ఎఫ్ వస్తే 85 రూపాయలు దేశంలో అధిక రేటు అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 50 వేల లీటర్ల పాలు సంక్షేమ శాఖ ద్వారా తల్లులకు, 50 వేల లీటర్ల పాలు పిల్లలకు అందిస్తున్నామని అన్నారు. 20 వేల లీటర్ల పాలు ప్రాసెస్ చేసుకునేలా నూతన ప్లాంట్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. పాత ప్లాంట్ కు నీటి సరఫరా చేయగలిగితే మెరుగ్గా పని చేస్తామని అన్నారు.అనంతరం మంత్రివర్యులు కొత్తగూడెం ఎస్సీ కాలనీ నందు 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరం 15వ డివిజన్ లోనీ కొత్తగూడెం వెటర్నరీ హాస్పిటల్ రోడ్డు నందు 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, విజయా డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన

పెద్దపల్లి

మన ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వీటిని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి మొదటిసారిగా ప్రభుత్వం తరుపున ఉచితంగా కళ్ళద్దాలను ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ సిబ్బందితో కలిసి శాసనసభ్యులుచింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తునందుకు సూపరిండెంట్ శ్రీధర్ తోపాటు వైద్యులను ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా పనిచేస్తుందని అన్నారు. మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతనమైన వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు సహాయసహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు తగ్గకుండా ప్రభుత్వ ఆసుపత్రి అన్ని విధాలుగా సేవలను అందిస్తూ పేదవారికి వైద్య ఖర్చులు లేకుండా చేస్తున్నామని గుర్తుచేశారు. మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు, నియోజవర్గ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి శస్త్ర చికిత్స, డయాలసిస్, చర్మ వైద్యం, ముక్కు, నోరు, గొంతు, చిన్న పిల్లల వైద్యం అలాగే నవజాతి శిశువుల కోసం మెరుగైన వైద్య సేవలు, మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం, గర్భిణీ స్త్రీలకు అధిక ఖర్చుతో కూడిన టిఫ్ఫా స్కానింగ్ ను సైతం ఉచితంగా చేయడం లాంటి మరెన్నో వైద్య సేవలు ప్రభుత్వం తరువున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ, ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల లో గులాబీ జెండా ఎగరాలి

### స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగే పరిస్థితి లేదు

### బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఒంటెద్దు నరసింహారెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) జూలై22:హుజూర్ నగర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం,హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన హుజూర్ నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సర్పంచ్,ఎంపీటీసీల పదవీకాలం ముగిసి ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ పార్టీ అసమర్థ పరిపాలనకు నిదర్శనమన్నారు గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీలు లేక అభివృద్ధి కుంటుపడిందని పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ లాంటి చిన్న చిన్న సమస్యలు కూడా నెరవేర్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారుసకాలంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం వలన తెలంగాణ పల్లెల్లోకి కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు 1170 కోట్లు రాకుండా పోయి తెలంగాణ పల్లెలు నష్ట పోయాయన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటేలు 420 హామీలు అని చెప్పి ఒకటీ అమలు చేయకుండా దొంగ హామీలతో గద్దెనెక్కి ఇప్పుడు వాటిని విస్మరించారని సోనియా రాహుల్,ప్రియాంక లాంటి జాతీయ నాయకుల్ని తీసుకొచ్చి డిక్లరేషన్లు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు.రైతుబంధు, రైతు బీమా కల్యాణ లక్ష్మి, మొదలుకొని పింఛన్లు, స్కూటీలు, మహిళలకు 2500, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ లాంటి పథకాలు ఇస్తామని చెప్పి ఆయొక్క వర్గాలను పూర్తిగా నిరాశపరిచారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగే పరిస్థితి లేదు, ప్రజల్లో పూర్తి వ్యతిరేకత నెలకొన్న నేపథ్యంలో వారి అభ్యర్థులు ధైర్యాన్ని కోల్పోయారు అన్నారు మన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సమాయత్తమై, సమిష్టిగా పనిచేసి గ్రామాల్లో బిఆర్ఎస్



అభ్యర్థులను గెలిపించి మన సత్తాను చాటాలి అన్నారు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి నాటి కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి గుర్తు చేయాలన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ ప్రతిపాదన తెచ్చి బీసీలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అది కార్యరూపం దాల్చే ప్రసక్తే లేదు అన్నారు రైతులని రైతు బీమా, రైతు భరోసా పేరిట మోసం చేసి రైతు రాజ్యం తెస్తామంటూ కాంగ్రెస్ నాయకులు చెప్పిన నిలువన మోసం చేశారన్నారు రైతులకు రైతు భరోసా పేరిట బకాయి పడ్డాయి 27 వేల కోట్ల ధనం ఏమైనట్టు,ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు జేబులు నింపుకుంటున్నారు.ప్రతి కాంట్రాక్టులో, ప్రతి పనిలో 20 శాతం కమిషన్ తీసుకుంటున్నారంటూ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తీవ్రస్థాయిలో ఉంది, ముఖ్యమంత్రి సీటు నుండి ఎప్పుడు గద్దె దించుతారోనని రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందిరేవంత్ తన గురువు చంద్రబాబు కాలచంతన చేరి తెలంగానాని బాబుకి పణంగా పెట్టాడు. 18 నెలల్లో ఢిల్లీకి 48 సార్లు వెళ్లి ఒక్కసారి కూడా రాహుల్ అపాయింట్మెంట్ దొరక్క దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు.కాంగ్రెస్ పార్టీకి బాసులు ఢిల్లీలో ఉంటారని కానీ మన పార్టీకి ప్రతి కార్యకర్త బాసే అని అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ తిరిగి వస్తారు కాబట్టి కార్యకర్త ధైర్యం కోల్పోకుండా ఉండాలి.కష్ట కాలంలో పార్టీని వదిలేసి వేరే పార్టీలో చేరిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని



ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి, హుజూర్నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్,మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, షేక్ అలీ కీత జయమ్మ ధన మూర్తి, పత్తిపాటి రమ్య నాగరాజు, గల్లా సైదులు,అద్దంకి సైదేశ్వర రావు, పల్లె నాగిరెడ్డి,మాజీ ఎంపీటీసీ చికూరి రాజారావు, మాజీ వైస్ ఎంపీపీ మల్లెపల్లి వీరబాబు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి, సామల మట్టారెడ్డి కట్ట సతీష్, లింగారెడ్డి ముక్కెర్ల మట్టయ్య, నరసింహారావు, గోలి శ్రీను, చికూరు నారాయణ,తోట బిక్షం, మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, గొర్రె సూర్యనారాయణ మాడుగుల పరుశురాం కడియం అశోక్ పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు , దుగ్గి నరసింహారావు, ఎండి ముజీబ్, గండు సైదులు, వెంగళరావు ఆవులదొడ్డి నరసింహయ్య యాదవ్, మేడి రాము, సామల బ్రహ్మారెడ్డి, జింకల శ్రీనివాస్, చెడపంగు వెంకటేశ్వర్లు, జోజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులుసతీష్ వార్డు సభ్యులు పిచ్చి బాబు,రమేష్ బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, నకిరేకంటి కోటయ్య, కిరణ్, నాగేశ్వరరావు, సీతారామయ్య, లక్ష్మణ్, దావీద్,సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ లు బిక్ష కాదు విద్యార్థుల హక్కు

షాద్ నగర్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు విద్యార్థులు డిమాండ్ చేశారు. మంగళవారం షాద్నగర్ చౌరస్తాలో పలు కళాశాలల విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన నుండి ప్రస్తుతకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 18 నెలలు పూర్తయినప్పటికీ ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేవలం రంగారెడ్డి జిల్లా సంబంధించిన విద్యార్థులకు చెల్లించాల్సిన 750 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లో పెండింగ్ లో ఉన్నాయని అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8,150 కోట్ల రూపాయలు ఇప్పటివరకు పిల్లలకు విడుదల చేయకపోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత రాహిత్యంగా బావించవలసి వస్తుందని నిరుపేదలైన విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన స్కాలర్షిప్ లను పెండింగ్ లో పెట్టడం ద్వారా విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ధర్నాలు నిర్వహించిన అక్రమ అరెస్టులు చేస్తున్నారే తప్ప ఇప్పటివరకు ఎలాంటి స్కాలర్షిప్లు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు విద్యార్థులు షాద్నగర్ చౌరస్తాలో వాహనాలను అడ్డుకొని ధర్నా నిర్వహించడం ద్వారా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నాయి. తద్వారా పోలీసులు విద్యార్థులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్కాలర్షిప్లు బిక్ష కాదు విద్యార్థుల హక్కు అని అన్నారు.రాష్ట్రంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్‌షిప్ అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజుల కట్టలేని స్థితిలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు సుమయిర్, శివ శంకర్ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు యూసుఫ్, మజర్, ఆరీఫ్, హర్ష, రెహమాన్, అబ్బు, సుభాన్, ఆరీఫ్, అయాన్, మహేష్, శమి, ఫాయ్యుమ్, వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి మురికిలో కూరుకుపోయిన "గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్"







మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, 21 జులై ( భారత శక్తి ) :

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో వేళ్ళూనుకుపోయిన అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు, త్వరితగతిన సేవలందించేందుకు ప్రభుత్వం ఎన్నిసంస్కరణలు తీసుకుని వచ్చినా ఎలాంటి ఫలితం లేకుండా పోతోంది.. కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపులు మొదలుకొని భవన నిర్మాణ అనుమతుల జారీ.. మరీ నీచంగా బర్త్, డెత్ సర్టిఫికెట్లు జారీ చేయాలన్నా, చేతులు తడపాల్సిందే.. కనీసం కొత్త కమిషనర్ వచ్చారన్న భయం కూడా లేకుండా, బహిరంగంగా లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

ఒక సంఘటన చూద్దాం.. భవన నిర్మాణ అనుమతి జారీ చేసేందుకు సికిందరాబాద్ జోన్ ఆఫీసులోని టౌన్ ప్లానింగ్ కు చెందిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఏకంగా రూ. 8 లక్షల లంచం డిమాండ్ చేసి, అందులో రూ.4 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిన సంఘటన తీవ్ర అలజడి సృష్టించింది.. ఈ విధంగా నగరంలోని ప్రతి జోన్, ప్రతి సర్కిల్ లోనూ ప్రతి సర్వీసుకు ఓ పత్యేకమైన ప్రైవేట్ టారీఫ్ ను అమలు చేస్తూ.. బహిరంగంగా లంచాలు, బేరసారాలు కొనసాగుతున్నాయి.. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవటం లేదు అన్నది జగమెరిగిన సత్యం..

మరో సంఘటనలో రెండు నెలల క్రితం అర్బన్ బయోడైవర్సిటీకి చెందిన ఓ అసిస్టెంట్ డైరెక్టర్ రూ.80 వేలు లంచం



తీసుకుంటూ చిక్కగా, అంతకు ముందు శేరిలింగంపల్లి జోన్ లో మరో ఇంజనీర్ కూడా లంచాలు తీసుకుంటూ దొరికిపోయాడు.. ఇలా వరుసగా మూడు నెలల్లో ముగ్గురు అవినీతి అధికారులు అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో చిక్కారు. ఇక ఇంజనీరింగ్ విభాగంలో పర్సెంటేజీలు చెల్లించినదే బిల్లులు చెల్లింపులు జరగటం లేదని ఎన్నోసార్లు ఎంతోమంది కాంట్రాక్టర్లు బహిరంగంగానే ఆరోపించడం కూడా చూశాం..

బిల్లింగ్ సెక్షన్ లోని కొందరు అధికారులైతే ముందుగానే తమ పర్సెంటేజీని వసూలు చేసుకుని, ఆ తర్వాత బిల్లుల చెల్లింపులు జరుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రధాన కార్యాలయం కన్నా జోనల్ ఆఫీసుల్లో.. ఎక్కువగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ సెక్షన్లలో అవినీతి జరుగుతుందన్న విషయాన్ని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం.. జోనల్ ఆఫీసులపైనే ఎక్కువగా నిఘా



పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం.

ఇక ఈ క్రమంలో జీహెచ్ఎంసీ అధికారులపై ఫిర్యాదు రావటమే ఆలస్యం, ఆగమేఘాలపై ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి కొరడా ఝుళిపిస్తున్నారు.. ప్రధాన కార్యాలయంపై కూడా ఏసీబీ అధికారులు నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో పలువురు అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడిన నేపథ్యంలో ప్రధాన కార్యాలయంలోని అవినీతి అధికారుల వివరాలను ఏసీబీ పూర్తిగా సేకరించినట్లు తెలుస్తోంది.. కాగా ఇటీవలీ కాలంలో శేరిలింగంపల్లిలో యూబీడీ అసిస్టెంట్, కొద్దిరోజుల క్రితం సికిందరాబాద్ జోన్ లో టౌన్ ప్లానింగ్ ఏసీపీ లంచం తీసుకుంటూ పట్టుబడటంతో సికిందరాబాద్, శేరిలింగంపల్లి జోన్ లలో ఎక్కువగా అవినీతి జరుగుతున్నట్లు ఏసీబీ నిర్ధారించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ రెండు జోన్లలోని టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో ఏసీబీ ఎపుడైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.. కనీసం ఇప్పటికైనా ప్రక్షాళన జరుగుతుందా..? గ్రేటర్ అన్న పదానికి నిజమైన అర్థం లభిస్తుందా..? అన్నది వేచి చూడాలి.. అదే విధంగా ఎల్.బీ. నగర్ మున్సిపల్ పరిధిలోకూడా లెక్కలేనంత అవినీతి రాజ్యమేలుస్తోంది.. దీనిపై పూర్తి ఆధారాలు వెలుగులోకి తీసుకుని రానుంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




మొదటి పేజీ తరువాయి

ఉండబోతోందని, పెద్ద నదీ తీరాలకు దూరంగా ఉండి, ఇప్పటివరకు వరద ముప్పు ఎదుర్కొనని హైదరాబాద్ వంటి నగరాలు కూడా మున్ముందు వరదల బారినపడే ప్రమాదం ఉందని స్పష్టంచేసింది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ సహకారంతో ఈ సంస్థ పట్టణాల్లో జనాభా పెరుగుదల, తదనుగుణంగా తలెత్తనున్న సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి... "సుసంపన్న, సుస్థిర నగరాల దిశగా" పేరిట ఇటీవల నివేదిక విడుదల చేసింది. పట్టణీకరణతో తలెత్తనున్న విపత్తుల గురించి అందులో సవివరంగా పేర్కొంది.

ఆరు అతి పెద్ద సమస్యలు

పట్టణీకరణతో భారత నగరాలకు ఎదురయ్యే ఆరు అతి పెద్ద సమస్యలను ప్రపంచ బ్యాంకు తన నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించింది. "ఉష్ణోగ్రత పెరుగుదల, వాతావరణంలో అనూహ్య మార్పులు, తద్వారా ముంచుకొచ్చే వరదలు, తాగునీటి కొరత, అపారిశుద్ధ్యం, ప్రజా రవాణాలో సంక్లిష్టత... అనే సమస్యలు పట్టణాలను అధికంగా ప్రభావితం చేయనున్నాయి. దేశ మొత్తం జనాభాలో మూడోవంతు మంది వీటి బారినపడే ప్రమాదముంది. గతంలో వరద ముంపు ప్రమాదం ఎదుర్కొనని హైదరాబాద్, బెంగళూరు, ఇండోర్ వంటి నగరాలకూ ప్రమాదం పొంచి ఉంది. ఇలాంటి వాటిని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధం కావాలి. ప్రజా రవాణా, తాగునీరు, మురుగునీటి పథకాలను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలి. వరదలను తట్టుకునేందుకు డ్రెయిన్ల సామర్థ్యం పెంచాలి. వర్షపు నీటిని పీల్చుకునేలా బహిరంగ ప్రదేశాలను సిద్ధం చేయాల్సి అవసరం ఉంటుంది" అని నివేదికలో సూచించింది. అందులోని మరిన్ని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి...

ప్రస్తుతం భారత్‌లో 4,041 మధ్యస్థాయి, పెద్ద నగరాలు ఉన్నాయి. గత అరవై ఏళ్లలో పట్టణ జనాభా ఆరు రెట్లు పెరిగింది. ప్రస్తుతం దేశ జనాభాలో మూడోవంతు పట్టణాల్లోనే ఉంటోంది.

పెరుగుతున్న జనాభా కోసం 2070 నాటికి 14.4 కోట్ల ఇళ్ల అవసరం ఉంటుంది. ప్రస్తుతం భారత్‌లోని పట్టణ జనాభాలో సగం మంది ఇనుప రేకులు వంటి ప్రమాదకరమైన, వేడిని త్వరగా గ్రహించే సామగ్రితో నిర్మించిన ఇళ్లలో ఉంటున్నారు.

2035 నాటికి దేశంలోని పట్టణ ప్రాంతాలు 28.5 కోట్ల టన్నుల ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేయనున్నాయి. అవి 2050 సంవత్సరం నాటికి 41.5 కోట్ల టన్నులకు చేరుకుంటాయి.

పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ఇతర వసతుల కోసం 2050 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లు, 2070 నాటికి 10.9 ట్రిలియన్ డాలర్ల అవసరం ఉంటుంది.

పట్టణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగనుంది. భరించరానంత వేడి గాలులు తరచూ రావడంతోపాటు వీటి నిడివి కూడా ఎక్కువ రోజులు ఉండబోతోంది. 2050 సంవత్సరంలో ఇంచుమించు సగం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.

వడదెబ్బతో ప్రస్తుతం ఏడాదికి 1.44 లక్షలుగా ఉన్న మరణాలు 2050 నాటికి 3.28 లక్షలకు చేరుకుంటాయి.

పట్టణాలు, నగరాల్లో పెరిగిపోతున్న కాంక్రీట్ కట్టడాలు, రోడ్లు, ఇతర నిర్మాణాలు పగలంతా వేడిని గ్రహించి రాత్రిపూట విడుదల చేస్తుండటంతో సమీప గ్రామాల్లో ఉష్ణోగ్రతలు సగటు కంటే 3-4 డిగ్రీల వరకు పెరగనున్నాయి.

పట్టణాల్లోని నాలుగోవంతు అంటే దాదాపు 3.18 లక్షల కిలోమీటర్ల రహదారులకు వరద ప్రమాదం పొంచి ఉంది. ఈ రోడ్లు 10-20% దెబ్బతిన్నా 50% జనాభాపై ప్రభావం పడుతుంది.

2020లో 48 కోట్లుగా ఉన్న పట్టణ జనాభా 2050 నాటికి 95.1 కోట్లకు, 2070 నాటికి ఏకంగా 110 కోట్లకు చేరుకుంటుంది.

ఆకస్మిక వరదల కారణంగా జరిగే నష్టం 2030లో రూ.43 వేల కోట్ల నుంచి 2070 నాటికి రూ.2.59 లక్షల కోట్ల వరకు పెరిగే అవకాశముంది.

## కాంగ్రెస్‌కు షాక్.. రూ.199 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపునకు ట్రిబ్యునల్ నిరాకరణ

ఆలస్యంగా పన్ను రిటర్న్ దాఖలు చేయడం వల్ల రాజకీయ పార్టీలకు పన్ను మినహాయింపు ఇచ్చే సెక్షన్ 13ఏకు అర్హత కోల్పోయిందని ద్విసభ్య ఐటీఏటీ బెంచ్ తమ ఆదేశాల్లో పేర్కొంది. సెక్షన్ 139(1)కింద ఆర్థిక సంవత్సరంలో రిటర్న్‌ల దాఖలు 2018 డిసెంబర్ 31వ తేదీ వరకూ గడువు పొడిగించినా 2019 ఫిబ్రవరి 2న పార్టీ రిటర్న్‌లు దాఖలు చేసినట్టు బెంచ్ పేర్కొంది. రూ.199 కోట్లు విరాళంగా వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరినట్టు తెలిపింది.

ఛారిటబుల్ ట్రస్టులకు రిటర్న్‌ల సమర్పణలో జాప్యం అయినా అనుమతించాలనే సెక్షన్ 12ఏను రాజకీయ పార్టీలకు కూడా వర్తింపజేయాలని కాంగ్రెస్ చేసిన వాదనను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. సెక్షన్ 13ఏ ప్రకారం టైమ్‌లైన్‌ను కఠినంగా అమలు చేయాల్సి ఉంటుందని తెలిపింది.

కాగా, కాంగ్రెస్ ఆలస్యంగా రిటర్న్‌లు దాఖలు చేయడంతోపాటు దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్టు ఐటీ అధికారులు కనుగొన్నారు. నిబంధనల ప్రకారం ఒక్కొక్కరి నుంచి గరిష్ఠంగా రూ.2,000 వరకూ మాత్రమే విరాళాలు స్వీకరించాల్సి ఉండగా, రూ.14.49 లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్టు గుర్తించారు. కాంగ్రెస్ పన్ను మినహాయింపు విజ్ఞప్తిని ఐటీ శాఖ అధికారుల తోసిపుచ్చడమే కాకుండా మొత్తానికి పన్ను చెల్లించాలని నోటీసులు పంపారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ సమర్థించగా, దీన్ని సవాలు చేస్తూ ఇన్‌కమ్ టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు కాంగ్రెస్ వెళ్లింది. అయితే తాజాగా అక్కడ కూడా కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి తాత్కాలిక ఉపశమనం కల్పించేందుకు ఐటీఏటీ నిరాకరించింది. దీంతో మొత్తం రూ.199 కోట్ల విరాళాలకు కాంగ్రెస్ పార్టీ ఆదాయం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.




మొదటి పేజీ తరువాయి

వరకు నాటి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో విభేదించి తరచూ వార్తల్లో నిలిచారు. ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఎల్జీతో వివాదం కూడా ఓ కారణమైంది. దీంతో ఆయన కేంద్రం దృష్టిలో పడ్డారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి సక్సేనా వైపు మొగ్గు చూపే అవకాశాలు కన్పిస్తున్నాయి.

జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పదవీకాలం ఈ ఏడాది ఆగస్టు 6వ తేదీతో ముగియనుంది. భాజపా సీనియర్ నేత అయిన సిన్హా గతంలో ఆ పార్టీ జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా వ్యవహరించారు. మోదీ తొలి కేబినెట్‌లో కేంద్ర సహాయమంత్రిగా కూడా సేవలందించారు. ఆర్టికల్ 370 రద్దు అయిన ఏడాది తర్వాత జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సిన్హా.. ఈ కేంద్రపాలిత ప్రాంతం పాలనలో తనదైన ముద్ర వేశారు. విమర్శలు, వివాదాలతో అనేక సార్లు వార్తల్లో నిలిచారు.

## బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

"కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం.

రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం.

## బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయి.. కవిత ఫైర్

హైదరాబాద్: కాంగ్రెస్ , బీజేపీరెండు జాతీయ పార్టీలు బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత (ఆరోపించారు. ఇవాళ( మంగళవారం) తెలుగు యూనివర్సిటీ వద్ద కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని చెప్పుకొచ్చారు ఎమ్మెల్సీ కవిత.

తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy